TGTEL/25/A3750

... నిజమే ...

# నిజాయితీ

https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక

“నిజాయితీ” ఒక ముఖ్యమైన నైతిక లక్షణం ఇది విశ్వసనీయత, విధేయత మరియు సమగ్రతను పెంచుతుంది.

ఎడిటర్ : బొడ్డుపల్లి మల్లయ్య సంపుటి 1 సంచిక 37 ప్రింటర్ : గుండూర్ శ్యామ్ . బుధవారం 24 డిసెంబర్ 2025 వెల 4:00

## అలంపూర్ ఆలయాన్ని సందర్శించిన తెలంగాణ గవర్నర్



**అలంపూర్, డిసెంబర్ 23 (నిజాయితీ) :** అలంపూర్ శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి దేవాలయాన్ని మంగళ వారం తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ సందర్శించారు. ఈ సందర్భంగా శ్రీ బాల బ్రహ్మేశ్వర స్వామి మరియు శ్రీ జోగులాంబ అమ్మవారి దేవాలయాలలో భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ముందుగా దేవాలయ వేద పండితులు రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు సంప్రదాయాల వాయిద్యాల నడుమ పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు.అనంతరం శ్రీ బాల బ్రహ్మేశ్వర స్వామిని దర్శించుకుని అభిషేకాలు, ప్రత్యేక అర్చనలు నిర్వహించారు. విఘ్నేశ్వర పూజ కూడా చేశారు. తదనంతరం శ్రీ జోగులాంబ అమ్మవారి ఆలయాన్ని దర్శించుకొని, అమ్మవారికి విశిష్ట పూజలు అర్పించారు.వేద పండితులు ఆలయ మండపంలో గవర్నర్ కు పట్టు వస్త్రాలతో సత్కరించి ఆశీర్వచనం, తీర్థ ప్రసాదాలను అందించారు. ఈ కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి, దేవాదాయ శాఖ కమిషనర్ డా.ఎస్.హరీష్, ఐ.ఏ.ఎస్. జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్, ఎస్పీ శ్రీనివాస రావు, అలంపూర్ శాసన సభ్యులు విజయుడు, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి, గవర్నర్ సంయుక్త కార్యదర్శి జె.భవానీ శంకర్, గవర్నర్ ఏడీసీ మేజర్ అమన్ కుందూ, గవర్నర్ ఏడీసీ కాంతిలాల్ పటేల్,ఐ.పి.ఎస్, గవర్నర్ సీఎస్ఓ ఎల్.శ్రీనివాస రావు, గవర్నర్ వ్యక్తిగత కార్యదర్శి పవన్ సింగ్, డిఎస్పీ మొగలయ్య, పురావస్తు శాఖ ఇంజనీర్ కిశోర్ కుమార్ రెడ్డి,ఆర్డీవో అలివేలు, ఈ.ఓ దీప్తి,తహసీల్దార్ మంజుల, హార్టికల్చర్ అసిస్టెంట్ వేణు, తదితరులు పాల్గొన్నారు.

## జాగృతి ‘జనం బాట’ సక్సెస్

- నడిగడ్డపై కవిత గర్జన..!
- జిల్లా సమస్యలపై క్షేత్రస్థాయి పోరాటం...
- రైతులు, చేనేత వారితో ముఖాముఖి
- పకడ్బందీగా ఏర్పాట్లు చేసిన ఎన్.హెచ్.పి.ఎస్ జిల్లా అధ్యక్షులు గొంగళ్ల రంజిత్ కుమార్.
- విజయవంతమైన పర్యటనతో “నడిగడ్డ హక్కుల పోరాట సమితి” కి కొత్త ఊపు.




**గద్వాల, డిసెంబర్ 23 (నిజాయితీ) :** జోగులాంబ గద్వాల జిల్లాలో తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో నిర్వహించిన ‘జనం బాట’ కార్యక్రమం అఖండ విజయవంతమైంది. రెండు రోజుల పాటు జిల్లాలో సుడిగాలి పర్యటన చేసిన జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత, నడిగడ్డ సాగునీటి కష్టాలను, రైతులు మరియు చేనేత కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో సఫలమయ్యారు.

**నడిగడ్డ హక్కుల పోరాట సమితి చైర్మెన్ గొంగళ్ల రంజిత్ కుమార్ సారథ్యంలో విజయవంతం...**

ఈ భారీ పర్యటనను విజయవంతం చేయడంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి (ఎన్‌హెచ్‌పిఎస్) జిల్లా అధ్యక్షులు గొంగళ్ల రంజిత్ కుమార్ కీలక భూమిక పోషించారు. పర్యటన ఆద్యంతం ప్రణాళికాబద్ధంగా ఏర్పాట్లు చేయడమే కాకుండా, ప్రజల సమస్యలను కవితకి వివరించడంలో రంజిత్ కుమార్ చురుకైన పాత్ర పోషించారు. పర్యటన ఆరంభం నుంచి ముగింపు వరకు కార్యకర్తలను సమన్వయం చేస్తూ, ప్రతి మండలంలో ప్రజలు తమ గళాన్ని వినిపించేలా ఆయన చేసిన కృషిపై సర్వత్రా ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.

**పెండింగ్ ప్రాజెక్టులపై పోరు..**

పర్యటనలో భాగంగా ఇథనాల్ ఫ్యాక్టరీ కి వ్యతిరేకంగా జరుగుతున్న నిరసనకు మద్దతు ఇచ్చారు.ప్రభుత్వం హాస్పిటల్లో మెరుగైన వైద్య సేవలు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా విద్యా వ్యవస్థలో లోపాలు ఉన్నాయని ఇక్కడ అక్షరాస్యతను పెంచాలని అన్నారు. తుమ్మిళ్ల,నెట్టెంపాడు,గట్టు లిఫ్ట్ ఇరిగేషన్ వంటి కీలక ప్రాజెక్టులను కవిత సందర్శించారు. సాగునీటి రాకతో అల్లాడుతున్న రైతుల ఆవేదనను ప్రత్యక్షంగా విన్న ఆమె, పాలకుల నిర్లక్ష్యంపై ధ్వజమెత్తారు. పత్తిపంట మద్దతు ధర, ఎరువుల కొరతపై రైతులు ఆమె ముందు మొరపెట్టుకున్నారు.

**చేనేత కార్మికుల ‘జనం బాట’**

అలంపూర్, ఐజ, గద్వాల ప్రాంతాల్లో పర్యటించిన కవిత, చేనేత మగ్గాల వద్దకు వెళ్లి కార్మికులతో ముచ్చటించారు. గద్వాల చేనేత ఖ్యాతిని ప్రపంచవ్యాప్తం చేసిన కార్మికులు నేడు అనుభవిస్తున్న సాధకబాధకాలను తెలుసుకున్నారు. రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ క్షేత్రస్థాయి సమావేశాలు బాధితుల్లో భరోసా నింపాయి.

**నడిగడ్డ హక్కుల పోరాట సమితికి కొత్త ఊపిరి..**

జిల్లా సమస్యలపై గొంగళ్ల రంజిత్ కుమార్ సాగిస్తున్న నిరంతర పోరాటానికి ‘జనం బాట’ కార్యక్రమం మరింత ఊపునిచ్చింది.

ఈ సందర్భంగా రంజిత్ కుమార్ మాట్లాడుతూ జిల్లా ప్రయోజనాల కోసం, రైతుల హక్కుల కోసం నడిగడ్డ హక్కుల పోరాట సమితి వెనకడుగు వేయదని స్పష్టం చేశారు. కవిత పర్యటన ద్వారా జిల్లా సమస్యలు రాష్ట్ర స్థాయిలో ప్రతిధ్వనిస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## పెండిగ్‌లో ఉన్న లెప్రసి, పల్స్ పోలియో, ఎలక్షిషన్ డ్యూటీ డబ్బులు వెంటనే చెల్లించాలి

### పెద్దముదునూరు పిహెచ్సి ముందు ఆశా కార్యకర్తల ధర్నా




**నాగర్‌కర్నూల్, డిసెంబర్ 23 (నిజాయితీ) :** నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా వైద్యరంగంలో పనిచేస్తున్న ఆశా వర్కర్లకు పెండింగ్లో ఉన్న లెప్రసీ పల్స్ పోలియో ఎలక్షన్ డ్యూటీ డబ్బులు వెంటనే చెల్లించాలని తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు పెద్ద ముద్దునూరు పిహెచ్సి ముందు ధర్నా నిర్వహించి అనంతరం మెడికల్ ఆఫీసర్ వాణికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పొదిల రామయ్య మాట్లాడుతూ నాగర్‌కర్నూలు జిల్లా వ్యాప్తంగా పనిచేస్తున్న ఆశా వర్కర్లకు గతంలో నిర్వహించిన లెప్రసీ డబ్బులు చెల్లించకుండా మళ్లీ సర్వే కొనసాగించాలని అధికారులు ఒత్తిడి చేయడం సరియైన చర్య కాదని ఆయన అన్నారు.. గత సంవత్సరం నిర్వహించిన లెప్రసీ సర్వేకు ఇప్పటివరకు డబ్బులు చెల్లించకుండా అధికారులు మళ్లీ సర్వే నిర్వహించాలని పీహెచ్‌సిల వారీగా ఆశాలపై ఒత్తిడి చేయడం సరైన నిర్ణయం కాదని చేసిన పనికి పారితోషకం చెల్లిస్తేనే అదనపు పని కొనసాగిస్తామని ఆయన అన్నారు. గతంలో అసెంబ్లీ ఎన్నికల డ్యూటీలు నిర్వహిస్తే ఇంతవరకు డబ్బులు చెల్లించకుండా అధికారులు కాలయాపన చేస్తున్నారని ఈ నెలలో మూడు దఫాలుగా జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో కూడా ఆశ వర్కర్లు విధులు నిర్వహిస్తే ఇప్పటివరకు ఒక రూపాయి చెల్లించలేదన్నారు.. అదేవిధంగా గతంలో నిర్వహించిన పల్స్ పోలియో డబ్బులు కూడా చెల్లించ లేదని ఆయన అన్నారు. అదేవిధంగా ఏఎన్సి టీబీ టార్గెట్ రద్దు చేయాలని సబ్ సెంటర్లో ఓపి డ్యూటీలను రద్దు చేప్రతినెల ఆశ బిల్ పేపర్స్ కు సర్వేకు సంబంధించిన సామాగ్రి అధికారులు ఇవ్వాలని ప్రతి నెల ఆశా బిల్ పేపర్స్ అధికారులు ఇవ్వకుండా ఆశలతో తెప్పిస్తున్నారని పూనం క్లాత్ క్వాలిటీతో కూడిన యూనిఫామ్స్ వెంటనే చెల్లించాలని ఆశా డే సందర్భంగా ఆశలకు ఇచ్చే వ్యాక్సిన్ను సబ్ సెంటర్లు వారిగా డోర్ డెలివరీ చేయాలని అనేక పిహెచ్సి లలో అధికారుల సిస్టర్లు మెడికల్ ఆఫీసర్లు ఆశాలను అనేక రకాల కారణాలతో ఇబ్బందులు పెడుతూ వారిని దూషిస్తున్నారని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షురాలు సువర్ణ మంజుల లక్ష్మి జ్యోతి నిర్మల చంద్రకళ నర్మదా మానస శ్రీదేవి నాగలక్ష్మి అలివేల భారతీ లక్ష్మి వెంకటమ్మ కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## కవులు, కళాకారులు జిల్లా అభివృద్ధిలో భాగస్వాములు కావాలి.



**గద్వాల, డిసెంబర్ 23 (నిజాయితీ) :** జోగులాంబ గద్వాల జిల్లా కవులు, కళాకారులు జిల్లా అభివృద్ధిలో భాగస్వాములు కావాలని తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. మంగళవారం ఐడీఓసీ సమావేశ హాల్ నందు జిల్లా అధికారులు, వివిధ రంగాల ప్రముఖులతో సమావేశమై మాట్లాడారు. అలంపూర్ శ్రీ జోగులాంబ, బాలబ్రహ్మేశ్వర ఆలయాలు చారిత్రకంగా, ఆధ్యాత్మికంగా ఎంతో ప్రాముఖ్యత కలిగిన క్షేత్రాలని పేర్కొన్నారు. ఆలయ అభివృద్ధికి తగిన సహకారం అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. వికసిత భారత్ జాతీయ స్లోగన్‌తో ప్రజలందరూ అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పాటుపడాలన్నారు. విద్య అత్యంత ముఖ్యమైన అంశమని పేర్కొంటూ, విద్యా రంగంలో గుణాత్మక అభివృద్ధి సాధించి, జిల్లాలో ఉత్తమ స్థాయికి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని గవర్నర్ పేర్కొన్నారు. టీబీ ముక్త భారత్ కార్యక్రమంను జిల్లాలో సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని ప్రశంసించారు. జిల్లాలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రక్తదాన శిబిరాలు పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నారని, భవిష్యత్తులో వాటిని ఇంకా మెరుగ్గా నిర్వహించి మరింత ఎక్కువగా రక్తదాన కార్యక్రమాలు చేపట్టాలని గవర్నర్ సూచించారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా భౌగోళిక వివరాలు, చరిత్ర, ప్రసిద్ధ ఆలయాలు, వివిధ రంగాల్లో సాధించిన ప్రగతి, వివిధ శాఖల సంక్షేమ పథకాల అమలు గురించి గవర్నర్‌కు క్షుణ్ణంగా వివరించారు.. అనంతరం కలెక్టరేట్ గార్డెన్‌లో గవర్నర్ మొక్కను నాటారు. చివరగా జిల్లా ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి గవర్నర్ గ్రూప్ ఫోటో దిగారు. ఈ కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి, జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్, ఎస్పీ శ్రీనివాసరావు, గవర్నర్ సంయుక్త కార్యదర్శి జె.భవానీ శంకర్, గద్వాల్ శాసన సభ్యులు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి, అలంపూర్ శాసన సభ్యులు విజయుడు, డీసీసీబీ మాజీ చైర్మన్ విష్ణు వర్ధన్ రెడ్డి, గవర్నర్‌కు ఏడీసీ మేజర్ అమన్ కుందూ, ఏడీసీ కాంతిలాల్ పటేల్, సీఎస్ఓ ఎల్.శ్రీనివాస రావు, గవర్నర్ వ్యక్తిగత కార్యదర్శి పవన్ సింగ్, అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగ రావు, ఆర్డీవో అలివేలు, జిల్లా అధికారులు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

## క్యామ బీరయ్య కుటుంబానికి బాసటగా బీఆర్ఎస్



**తెల్కపల్లి, డిసెంబర్ 23 (నిజాయితీ) :** రాకోండ గ్రామానికి చెందిన క్యాం బీరయ్య 22.12.2025 రోజు రాత్రి అకస్మాత్తుగా గుండెపోటుతో మరణించినాడు ఈ విషయం తెలుసుకొని ఈ రోజు. రాకొండ” బిఆర్ఎస్ “ పార్టీ నాయకులు వారి కుటుంబాన్ని పరామర్శించిన వారి కుటుంభానికి మనోధర్యాన్ని నింపి ఈ విషయాన్ని మాజీ శాసనసభ్యులు మర్రి జనార్దన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లాగా బీరయ్య కుటుంబానికి ఆయన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం మర్రి జనార్దన్ రెడ్డి ఆదేశాల మేరకు వారి పిల్లల భవిష్యత్ విద్యా కోసం బిఆర్ఎస్ నాయకులు 45000 రూపాయలు ఆర్థిక సాయం గా వారి కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల యువజన విభాగం మండల అధ్యక్షుడు గుంపలి పర్వతాలు,మాజీ ఉప సర్పంచ్ లింగా రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ గన్నోజు కృష్ణమాచారి, బిఆర్ఎస్ జిల్లా నాయకులు ఇడమోని మల్లయ్య, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు అశోక్, వార్డ్ మెంబెర్ జాని, వార్డ్ మెంబెర్ శివలీల, వార్డ్ మెంబెర్ పర్శా రామ్ బిఆర్ఎస్ యూత్ కార్యదశి చాపల శివ, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు కలమంద వెంకట్ రాకొండ బి.ఆర్.ఎస్ నాయకులు కార్యకర్తలు అందరూ పాల్గొన్నారు.

## అస్సాంలో మళ్లీ హింసాత్మకం ఇద్దరు వ్యక్తుల మృతి





**గువహతి, డిసెంబర్ 23 (నిజాయితీ) :** అస్సాంలోని కర్బీ అంగ్లాంగ్ జిల్లాలో మళ్లీ హింస చెలరేగింది. ఈ ఘటనలో ఇద్దరు మృత్యువాతపడ్డారు. కనీసం 45 మంది గాయపడ్డారు. క్షతగాత్రుల్లో 38 మంది పోలీసులు కూడా ఉన్నారు. గిరిజన ప్రాంతం నుంచి ఆక్రమణదారులను వెళ్లగొట్టాలన్న డిమాండ్‌తో అస్సాంలోని పశ్చిక కర్బీ ఆంగ్లాంగ్‌లో కర్బీ గిరిజనుల ఆధ్వర్యంలో మంగళవారం కూడా హింస కొనసాగింది. నిరసన వ్యక్తం చేస్తున్నారు. అల్లర్లలో దివ్యాంగుడైన 25ఏళ్ల సురేశ్ డేతో పాటు మరో యువకుడు మృత్యువాతపడ్డాడు. తాజా అల్లర్లపై సిఎం హిమంత బిశ్వ శర్మ ఆవేదన వ్యక్తం చేశారు. పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నట్లు తెలిపారు. ఆందోళనకారులు చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే ఊరుకునేది లేదని డిజిపి స్పష్టం చేశారు. అల్లరిమూక రాళ్ల దాడిలో ఐపిఎస్ అధికారితో పాటు 38మంది పోలీసులు గాయపడ్డారని ఆయన తెలిపారు.

అల్లరి మూకలు గువాహటికి 190 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఖెరోనీలో షాపులను, వాహనాలను దగ్ధం చేయడమే కాక, పోలీసులపై రాళ్లు, బాంబులు, బాణాలతో దాడులు చేశారు.

ఈ దాడుల్లో ఇద్దరు మృతి చెందగా, ఒక ఐపీఎస్ అధికారి సహా 34 మంది పోలీసులు గాయపడ్డారు.

అధికారులు ముందు జాగ్రత్త చర్యగా ఇంటర్నెట్ సర్వీసులను నిలిపివేశారు. ప్రభుత్వ భూముల నుంచి బయటి వ్యక్తులను ఖాళీ చేయించాలనే డిమాండ్‌పై కర్బీ గిరిజనులు చేపట్టిన ఆందోళన హింసాత్మకంగా మారింది.

# శోకసంద్రంలో రాకొండ

## బీరయ్య అంత్య క్రియలు ముగిసే వరకు గ్రామంలో పొయ్యి రాజేయని తీరు

**మంచితనానికి మారు పేరైన యువకుడు క్యామ బీరయ్య ఆకస్మిక మరణం**
**ఆయనకున్న రెండెకరాలతో పోరాడుతూనే అందరి పొలాల్లో స్వంత మనిషిలా పనిచేసే బీరయ్య**
**గడెం కూలికి పిలిచినా చేతికింది పనికి పిలిచినా కాదనకుండా వచ్చే అరుదైన మనిషి**
**ఒక పక్క ట్రాక్టర్ డ్రైవర్‌గా మరో పక్క తాపీ మేస్త్రిగా ఏ వేళప్పడైనా రడీగా ఉండే మనిషి**
**ముగ్గురు చిన్నారులతో ఏకాకిగా మిగిలిన బీరయ్య భార్య రజితకు ఊరంతా ఓదార్పుగా నిలిచింది.**
**చేతుల మీదుగానే అప్పటికప్పడు 1,35,000 పోగేసి రజిత చేతికిచ్చిన గ్రామ కాంగ్రేస్ నాయకులు**
**హుటాహుటిన పరుగెత్తుకుంటూ వచ్చిన నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే 10, 000/- అందించారు.**
**45 వేలు అందించిన మాజీ ఎమ్మెల్యే మర్రి అభిమానులు**

**తెల్కపల్లి, డిసెంబర్ 23 (నిజాయితి) :** గ్రామంలో జరుగుతున్న ఏ విదమైన పరిణామాల వద్ద ఒక్క రోజైనా నిలబడకుండా తనవంతు బాధ్యత ఉన్నంత వరకు ఉండి పనికి వెళ్లే మనస్థత్వం గల తెల్కపల్లి మండలం రాకొండ గ్రామానికి చెందిన క్యామ బీరయ్య మంగళవారం గ్రామంలో జరిగిన సర్పంచ్ ప్రమాణ స్వీకర కార్యక్రమం వరకూ ఉండి తన పనికి తాను వెళ్లిపోయాడు. పక్క ఊరిలో సాయంకాలం 6 గంటల వరకు చెలకల్లో మందు కొట్టే పని ముగించుకొని తిరిగి ఇంటికి చేరుకొని ఇంట్లోని చిన్నారి పిల్లను ముట్టుకోక ముందే స్నానం ముగించుకుని ఇంట్లోకి వెళ్లే క్రమంలోనే ఏదో అర్జంటు ఫోన్‌కాల్‌కు స్పందిస్తూ ఒక్కసారిగా కుప్పగూలి పోయాడు. ఇదివరకే గుండెకు శస్త్ర చికిత్స చేయించుకున్న బీరయ్య పని వత్తిడి వల్ల సరిగ్గా సమయానికి మందులు వేసోక పోవడంతో పరిస్థితి చేజారి పోయింది.




బతుదెరువు కరువై పదేళ్లనాడు పట్నం వెళ్లి అక్కడే తాపీ మేస్త్రిగా పని చేస్తున్న క్రమంలో గుండె సమస్యలు బీరయ్యను కింద పడేశాయి. ఓపన్ హార్ట్ సర్జరీ చేయించుకొని గ్రామానికి వచ్చిన బీరయ్య గ్రామం మొత్తానికి చేతుల కడియం లాగ మసులుతూ వచ్చాడు. గత రెండు సంవత్సరాలుగా మందులు వాడటం కూడా మానేశాడు.

తీరా సోమవారం నాడు సాయంకాలం బీరయ్య కింద పడగానే దగ్గరలో ఉన్న స్థానిక మిత్రులు నరేందర్ గౌడ్, మల్లేష్‌లు పరుగెత్తుకుంటూ వచ్చి తక్షణమే కారులో వేసుకొని కొల్లాపూర్ చౌరస్తా లోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి చేర్చారు. కాని అప్పటికే ప్రాణం పోయిందని డాక్టర్లు నిర్ధారించడంతో చేసేది లేక ఆంబులెన్స్‌లో ఇంటికి తీసుకొని వచ్చారు. మంగళవారం మద్యాహ్నం బీరయ్య అంత్య క్రియలు ముగిసే వరకు గ్రామంలో పొయ్యి వెలగలేదు.



# రోడ్డు ప్రమాదాల నివారణకు అవసరమైన నివేదికలివ్వండి

## 1033 నెంబరుకు సంబందించి ప్రచారం కల్పించండి



**వనపర్తి, డిసెంబర్ 23 (నిజాయితి) :** వనపర్తి జిల్లాలో విస్తరించి ఉన్న జాతీయ రహదారి, ఆర్ అండ్ బి రోడ్ల పై ప్రమాదాలు జరుగకుండా ఉండేందుకు అవసరమైన ముందస్తుగా ఎలాంటి చర్యలు తీసుకోవాలి, ఎలాంటి ఏర్పాట్లు కావాలి అనే విషయాలను పోలీస్, ఇంజనీరింగ్ అధికారులు సమన్వయంతో సర్వే చేసి నివేదిక ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటు చేసిన రోడ్డు భద్రత జిల్లాస్థాయి సమావేశంలో కలెక్టర్ పలు కీలక సూచనలు చేశారు. జాతీయ రహదారిపై ప్రమాదాలు జరిగితే ముందుగా 1033 నెంబరు క ఫోన్ చేయాలి అనే విషయాన్ని ప్రజలందరికీ తెలిసే విధంగా విస్తృత ప్రచారం చేయాలని సూచించారు. ప్రమాదాలు జరిగినప్పుడు ఆలస్యం కాకుండా ప్రాణాలు కాపాడటానికి అంబులెన్స్ సిబ్బంది క్షతగాత్రులను దగ్గరలోని ఏ ఆసుపత్రికి తీసుకువెళ్ళాలి అనే విషయాన్ని ముందుగానే ప్రణాళిక చేసుకొని ఉండాలని సూచించారు. అది ప్రైవేట్ అయిన ప్రభుత్వ ఆసుపత్రి అయిన పర్వాలేదు అన్నారు. జాతీయ రహదారిపై గుర్తించిన బ్లాక్ స్పాట్ లు వెల్టూరు, పాలెం, మదర్ థెరిసా కూడలి, అమడబాకుల, రంగాపూర్, ఆనందభవన్ వంటి చోట్ల ప్రమాద నివారణ చర్యలు తీసుకున్నప్పటికీ ఇంకా ప్రమాదాలు జరగటానికి కారణాలు ఏంటి అనే విషయాలు అన్వేషించాలన్నారు. జనవరి నెలలో జరిగే రోడ్డు భద్రత వారోత్సవాల్లో ప్రజలకు విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టడంతో పాటు ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రమాదాలు జరుగకుండా ఉండటానికి సూచిక బోర్డులు, రంబుల్ స్ట్రిప్స్, వేగం కొలిచే యంత్రాలు వంటివి ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

**వనపర్తి పట్టణంలోని ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ సిగ్నల్ ఏర్పాటు**

పట్టణంలో ఇప్పటికే ఏర్పాటు చేసిన ట్రాఫిక్ సిగ్నల్ పనిచేసే విధంగా మరమ్మతులు చేయించడంతో పాటు బస్టాండ్ కూడలి, అంబేద్కర్ కూడలి లో సైతం కొత్తగా ట్రాఫిక్ సిగ్నల్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జనవరి ఒకటి నుండి ద్విచక్ర వాహనం నడిపేవారు ఖచ్చితంగా హెల్మెంట్ ధరించాలని లేదంటే జరిమానాలు విధించాలని సుచించారు. ట్రిబుల్ రైడింగ్, లైసెన్స్ లేకుండా నడపటం వంటి వాటి పై కటినంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మదనపూర్ బ్రిడ్జి పనులు ఎట్టిపరిస్థితుల్లోనూ వర్షాకాలం లోపు పూర్తి చేయాలని రోడ్లు భవనాల ఇంజనీరును ఆదేశించారు. వనపర్తి రోడ్డు వద్ద అండర్ వే బ్రిడ్జి ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ బాలాజీ , అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య, ఆర్డీఓ సుబ్రమణ్యం, ఆర్ అండ్ బి కార్యనిర్వహక ఇంజనీరు దేశ్య నాయక్, ఆర్టీవో మానస, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. సాయినాథ్ రెడ్డి, డిప్యూటీ ఈ.ఈ ఆర్ అండ్ బి సీతారామ స్వామి, డి.యం. ఆర్టీసీ, జాతీయ రహదారి ఇంజనీర్లు, కాంట్రాక్టరు, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు .

# నాణ్యమైన విద్య, వైద్యంకై కృషి చేయాలి

## తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ



**క్షయ రహిత సమాజాన్ని నిర్మించడం కోసం జిల్లా యంత్రాంగం కృషి అభినందనీయం. చేనేత రంగానికి గుర్తింపు కల్పించి భావితరాలకు ప్రాధాన్యత తెలియజేయాలి. సమాజ అభ్యున్నతిలో వివిధ రంగాల కళాకారులది కీలక పాత్ర – గవర్నర్ జిష్ణుదేవ్**

**వనపర్తి, డిసెంబర్ 23 (నిజాయితి):** సమాజంలో అట్టడుగు వర్గాల వారికి నాణ్యమైన విద్య, వైద్యం అందాలని, బలమైన సమాజాన్ని నిర్మించినప్పుడే బలమైన దేశం తయారవుతుందని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. ప్రధాన మంత్రి కలలు కంటున్న వికసిత్ భారత్ లక్ష్యం సాధించాలంటే గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఒక్కరూ విద్య, వైద్యం, ఆర్థికంగా సాధికారత సాధించాలన్నారు. మంగళ వారం వనపర్తి జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా అధికారులు, వివిధ రంగాల ప్రముఖులతో నిర్వహించిన కార్యక్రమంలో గవర్నర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గవర్నర్ జిష్ణు దేవ్ వర్మకు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్య నాయక్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య సాదర స్వాగతం పలికారు. వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో అక్కడే ఏర్పాటు చేసిన స్టాల్స్, విద్యార్థుల యొక్క సాంస్కృతిక నృత్య ప్రదర్శనలను తిలకించారు. నాగర్‌కర్నూల్ పార్లమెంటు సభ్యులు మల్లు రవి, వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి, గవర్నర్ స్పెషల్ సెక్రటరీ భవాని శంకర్, ఎస్.పి.డి. సునీతలు కార్యక్రమంలో పాల్గొన్నారు. సమాజంలో అట్టడుగు వర్గాల వారికి నాణ్యమైన విద్య, వైద్యం అందేలా కృషి చేయాలని ఆయన సూచించారు. సమాజ అభివృద్ధిలో కవులు, కళాకారులు, రచయితలు, వివిధ రంగాల ప్రముఖులు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. జిల్లాలో క్షయ రహిత సమాజాన్ని నిర్మించడం కోసం జిల్లా యంత్రాంగం చేస్తున్న కృషి అభినందించారు. జిల్లాలో ప్రతి ఒక్కరికి హెల్త్ ప్రొఫైల్ లక్ష్యంతో హెల్త్ యాప్‌ని సృష్టించడం చాలా అద్భుతమని గవర్నర్ కొనియాడారు. గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు జిల్లాకలెక్టర్ శ్రీరంగాపురం చిత్రపటం, మెమెంటోతో సత్కరించారు. అనంతరం గవర్నర్ మొక్కను నాటారు. ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బాలికలు విద్యతో పాటు ఆరోగ్య సంరక్షణ జాగ్రత్తలు తీసుకోవాలి

## జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డా. కూచుకుళ్ల రాజేష్ రెడ్డి

వ ట్ల

**తాడూరు, డిసెంబర్ 23 (నిజాయితి) :** బాలికలు విద్యతోపాటు ఆరోగ్య సంరక్షణ జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి అన్నారు.

మంగళవారం తాడూర్ కేజీబీవీ విద్యార్థినులకు పర్యావరణ హిత సానిటరీ కప్స్ పంపిణీ కార్యక్రమానికి వారు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. విద్యార్థినిల ఆరోగ్యాన్ని మెరుగు పరిచేందుకు అమెరికన్ తెలుగు అసోసియేషన్ మరియు మానవతా ఫౌండేషన్ సంయుక్తంగా పర్యావరణ హిత సానిటరీ కప్స్ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు.





నాగర్‌కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ రాజేష్ రెడ్డి మాట్లాడుతూ... అమ్మాయిలు చదువుతోపాటు ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ ఉండాలని, ఎలాంటి ఇతర అలవాట్లకు ఆకర్షణలకు లోను కాకుండా విద్యపై ప్రత్యేక దృష్టి వహించాలని సూచించారు. బాలికలకు సరైన అవగాహన కల్పించేందు ముందుకు వచ్చిన ఆట ప్రతినిధులను ఎమ్మెల్యే అభినందించారు. అదేవిధంగా గ్రామీణ ప్రాంతాల్లోని పాఠశాలల విద్యార్థులకు ఇలాంటి కార్యక్రమాలు మరింతగా నిర్వహించి బాలికలకు ఆరోగ్యం సరైన అవగాహన ఆయన ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు సర్పంచ్ మల్లయ్య, జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ కుమార్, జిల్లా వైద్యాధికారి రవి నాయక్, కేజీబీవీ పర్యవేక్షణ అధికారిని శోభారాణి, తాడూరు మండల విద్యాధికారి త్యాగరాజు, కేజీబీవీ ప్రత్యేక అధికారిని విజయ, ఉపాధ్యాయులు విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.



# వైజ్ఞానిక ప్రదర్శన విజయవంతం చేయాలి



జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్

**నాగర్‌కర్నూల్, డిసెంబర్ 23 (నిజాయితి):** నాగర్‌కర్నూల్ పట్టణంలోని లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో 29, 30 తేదీల్లో జరిగే నాగర్ కర్నూల్ జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన (సైన్స్ ఫెయిర్) ను ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని నాగర్‌కర్నూల్ జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్ తెలిపారు. మంగళవారం సాయంత్రం నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో ఎంఈఓలు, ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు, ఉపాధ్యాయ సంఘ నాయకులతో ఏర్పాటు చేసిన ముందస్తు సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సంద ర్భంగా డీఈఓ రమేష్ కుమార్ మాట్లాడుతూ విజయవంతంగా కార్యక్రమం నిర్వహిం చేందుకు 23 కమిటీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎవరికి కేటాయించిన విధులు వారు సక్రమంగా నిర్వహించి సైన్స్ ఫెయిర్ విజయవంతానికి కృషి చేయాలి అన్నారు. ప్రతి ప్రభుత్వం, ప్రైవేటు పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రదర్శనలతో విధిగా హాజరయ్యేలా మండల విద్యాధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్రస్థాయిలో మంచి గుర్తింపు వచ్చేలా అందరు సమన్వయంతో పని చేయాలని కోరారు. సమావేశంలో జిల్లా సైన్స్ అధికారి రాజశేఖర్‌రావు, జిల్లా కోఆర్డినేటర్లు షర్ఫుద్దీన్, నూరుద్దీన్, శోభారాణి, కిరణ్, వెంకటేశ్వర్లు, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు వివిధ కమిటీల కన్వీనర్లు, కో కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ ఉపాధి పథకానికి మహాత్మా గాంధీ పేరును తొలగించడం సిగ్గు చేటు



**వీబీ జీ రామ్ జీ పథకాన్ని వెనక్కి తీసుకోవాలి సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ శ్రీనివాసులు, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు మారేడు శివశంకర్**

**నాగర్‌కర్నూల్, డిసెంబర్ 23 (నిజాయితి) :** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్,అంబేద్కర్ చౌరస్తా వద్ద భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) సిపిఐఎం, జిల్లా సమితిల ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా జాతీయ ఉపాధి హామీ పథకానికి మహాత్మా గాంధీ పేరును తొలగించడాన్ని నిరసిస్తూ నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్ శ్రీనివాసులు, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు మారేడు శివశంకర్, లు మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని కమ్యూనిస్టుల పోరాట ఫలితంగా 2005 వ సంవత్సరంలో యూపీఏ ప్రభుత్వంలో డాక్టర్ మన్మోహన్ సింగ్ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు పేద ప్రజల కోసం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని తీసుకురావడం జరిగిందని తెలిపారు. 25 సంవత్సరాల నుండి దేశవ్యాప్తంగా అన్ని గ్రామాలలో 100 రోజుల కరువు పనిని ఇప్పుడున్న బిజెపి కేంద్ర ప్రభుత్వం కుట్ర పొంది మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని పేరు మార్చి విబి జి రామ్ జీ పథకాన్ని పార్లమెంటులో చట్టాన్ని తీసుకువచ్చి బిల్లు ఆమోదించడం జరిగింది. గత 25 సంవత్సరాల నుండి కేంద్ర ప్రభుత్వం 90% నిధులతో గ్రామీణ వ్యవసాయ కూలీలకు ఎంతో గాను ఉపయోగపడే ఉపాధిని నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తుందని అన్నారు. ఇప్పుడు ఈ చట్టంలో 60% నిధుల కేంద్రం 40% నిధులు రాష్ట్ర ప్రభుత్వం భరించాలని కొత్త చట్టాన్ని తీసుకువచ్చి రాష్ట్ర ప్రభుత్వానికి భారం వేస్తుందని తెలిపారు. కొత్తగా తీసుకువచ్చిన ఈ జాతీయ ఉపాధి పథకాన్ని భూస్వాముల పెత్తందారులకు, బడా బాబులకు అనుకూలంగా పేద రైతు కూలీలకు వ్యతిరేకంగా ఈ పథకం ఉందని అన్నారు. వెంటనే పాత పథకాన్ని అమలులోకి తీసుకురావాలని కొత్తగా తీసుకువచ్చిన వీబి జి రామ్ జి పథకాన్ని వెనక్కి తీసుకోవాలని సిపిఐ పార్టీగా డిమాండ్ చేశారు. మహాత్మా గాంధీని చంపిన నాతురాం గాడ్సే ముద్దు పేరు రామ్ జీ అని జాతీయ ఉపాధి పథకానికి గాడ్సే పేరును పెట్టడం చాలా సిగ్గుచేటని, భారతదేశానికి చీకటి రోజు అని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం పేదల కోసం ఏ ఒక్క కొత్త పథకాన్ని ప్రారంభించకపోగా ఉన్న పథకాలకు పేర్లు మార్చి ఏదో సాధించామని గొప్పలు చెప్పుకోవడం సబబు కాదు అని అన్నారు. పాత చట్టాన్ని అమలు తీసుకొచ్చేంత వరకు భారత కమ్యూనిస్టు పార్టీ మరియు ఇండియా కూటమి పార్టీలు దేశవ్యాప్తంగా ఆందోళన పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు, సూర్య శంకర్ గౌడ్,వెనపల్లి రవీందర్, నాగర్ కర్నూల్ సిపిఐ టౌన్ సహాయ కార్యదర్శి కొత్త రామస్వామి, నాగర్ కర్నూల్ టౌన్ సిపిఐ నాయకులు వాడాల బాల పిరు, నాగర్ కర్నూల్ మండల సిపిఎం మండల కమిటీ సభ్యులు, నాగపూర్ మధు, వెంకటేష్, మల్లికార్జున్, పాల్గొన్నారు.

# తెలంగాణలో ఎస్ఐఆర్ సర్వే ముందస్తు ఏర్పాట్ల ప్రక్రియ వేగవంతం



హైదరాబాద్: తెలంగాణలో త్వరలోనే ఎస్ఐఆర్ సర్వే నిర్వహిస్తామని కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్‌కుమార్ తెలిపిన రెండు రోజుల్లోనే సర్వేకు కావాల్సిన ముందస్తు ఏర్పాట్ల ప్రక్రియ రాష్ట్రంలో వేగంగా కొనసాగుతోంది. మూడో దశలో తెలంగాణలోనూ ఎస్ఐఆర్ ఉంటుందని సీఈసీ స్పష్టం చేయడంతో రాష్ట్ర ఎన్నికల యంత్రాంగం క్షేత్రస్థాయిలో మ్యాపింగ్ సర్వే వేగవంతం చేసింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్?లో చివరిసారిగా 2002లో ఎస్ఐఆర్ సర్వే నిర్వహించారు. నాటి ఓటర్ల జాబితాతో పాటు 2025 జాబితాను కూడా అధికారులు బీఎల్‌వోలకు అందించారు.దీని ఆధారంగా బీఎల్‌వోలు ప్రతి ఓటరు ఇంటికి వెళ్లి వివరాలను సేకరిస్తారు. పాత జాబితాలోని పేరు, ప్రస్తుత జాబితాలోనూ ఉంటే మ్యాపింగ్? చేస్తూ వస్తున్నారు. వారి సంతానం వివరాలను సైతం సేకరిస్తున్నారు. సంతానం పేర్లు ఓటరు జాబితాలో ఉంటే వాటిని మ్యాపింగ్ చేస్తూ, పాత జాబితాలోని ఓటర్లు చనిపోయినా కొత్త జాబితాలో ఉంటే వారి పేర్లను తొలగిస్తున్నారు. రాష్ట్రంలో ఎస్ఐఆర్ చేపడుతున్నట్లు ప్రకటన వెలువడితే ఈ మ్యాపింగ్ ఎంతో కీలకంగా మారనుంది. ఇప్పటికే ఎస్ఐఆర్ బిహార్‌లో విజయవంతమైందని కేంద్ర ఎన్నికల సంఘం తెలిపింది.83.04 లక్షల కుటుంబాల వారీగా సర్వే : తాజాగా రాష్ట్రంలో చేపడుతున్న మ్యాపింగ్?లో పలుచోట్ల 2002 జాబితాలో ఉన్న ఓటర్లలో సగటున 50 శాతం కూడా స్థానికంగా ఉండటం లేదని బీఎల్?వోల సర్వేలో వెల్లడి అవుతున్నట్లు సమాచారం. కొన్నిచోట్ల 30 శాతానికి మించి కూడా లేనట్లు బీఎల్?వోలు చెబుతున్నారు. రాష్ట్రంలో మొత్తం 33 జిల్లాలు, 76 రెవెన్యూ డివిజన్లు, 620 మండలాలు, 13 పురపాలిక కార్పొరేషన్లు, 129 పురపాలికలు, 10,434 రెవెన్యూ గ్రామాలు, 12,769 గ్రామ పంచాయతీల వివరాలను విభాగాల వారీగా అధికారులు గుర్తించి సమాచారం అంతా ఒక దగ్గర పెట్టుకున్నారు. రాష్ట్రంలో మొత్తం 83.04 లక్షల కుటుంబాలు ఉన్నాయి. రాష్ట్రంలో ఎస్ఐఆర్ సర్వే నిర్వహిస్తే ఈ కుటుంబాల వారీగా ఇంటింటికి వెళ్లి బీఎల్‌వోలు ఓటర్ల జాబితాపై సర్వే నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా కేంద్రం గుర్తించిన మొత్తం 11 కార్డులను ప్రామాణికంగా తీసుకోనున్నారు. ప్రామాణికంగా తీసుకునే 11 కార్డులు ఇవే :కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ, పీఎస్‌యూ ఉద్యోగుల గుర్తింపు కార్డుపాస్‌పోర్టు సాధికార సంస్థ జారీ చేసిన జనన ధ్రువీకరణ పత్రంగుర్తింపు పొందిన బోర్డు/ విశ్వవిద్యాలయం జారీ చేసిన విద్యా ధ్రువీకరణ పత్రం01-07-1987 కంటే ముందు దేశంలో ప్రభుత్వ/ స్థానిక సంస్థలు/ బ్యాంకులు/ ఎల్ఐసీ జారీ చేసిన ఆధారాలుకుల ధ్రువీకరణ పత్రంఅటవీ హక్కుల పత్రంస్థానిక అధికారుల ద్వారా రూపొందించిన కుటుంబ గుర్తింపు పత్రంజాతీయ గుర్తింపు కార్డుప్రభుత్వం ద్వారా జారీ అయిన భూమి లేదా ఇంటి కేటాయింపు పత్రంఅధికారిక స్థిర నివాస ధ్రువీకరణ పత్రంహైదరాబాద్ వచ్చిన సీఈసీ జ్ఞానేశ్‌కుమార్ : త్వరలో తెలంగాణలోనూ ఓటరు ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)ను నిర్వహించనున్నట్లు కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ ?(సీఈసీ) జ్ఞానేశ్?కుమార్? ఇటీవల తెలిపిన విషయం తెలిసిందే. ఎస్?ఐఆర్? జరగని అన్ని రాష్ట్రాల్లోనూ మూడో దశలో సర్వే ఉంటుందని ఆయన వెల్లడించారు. బిహార్?లో ఎస్?ఐఆర్? విజయవంతం అయింది. అయితే అక్కడ 65 లక్షల ఓట్లను సీఈసీ తొలగించింది. దీనిపై ప్రతిపక్షాల నుంచి తీవ్ర వ్యతిరేకత వచ్చింది. ఓట్ల చోరీ జరిగిందని ఆరోపించాయి. అయితే దీనిపై విచారణ జరిపిన సర్వోన్నత న్యాయస్థానం మాత్రం తొలగించిన 65 లక్షల మంది ఓటర్ల జాబితాను ప్రచురించాలని ఈసీని ఆదేశించింది. ప్రస్తుతం 12 రాష్ట్రాల్లో ఎస్?ఐఆర్? కొనసాగుతోంది.

# గ్రేటర్ ఎన్నికలకు సర్కార్ సన్నద్ధం ఏ క్షణమైనా





హైదరాబాద్, డిసెంబర్ 23: గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌ను (జీహెచ్ఎంసీ) మూడు కార్పొరేషన్లుగా చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. 150 డివిజన్లతో ఒక కార్పొరేషన్ చేయడంతో పాటు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్లతో మరో రెండు కార్పొరేషన్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుత బల్దియా పాలక మండలి గడువు ఫిబ్రవరి 10తో ముగియ నుంది. ఈ నేపథ్యంలో ఫిబ్రవరిలో గ్రేటర్ ఎన్నికలకు వెళ్లే యోచనలో సర్కార్ ఉన్నట్లు సమాచారం. ఫిబ్రవరి 10 తర్వాత ఏ క్షణమైనా గ్రేటర్ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.ఇప్పటికే జీహెచ్ఎంసీ విస్తరణ, వార్డుల డీలిమిటేషన్‌కు అడ్డంకులు తొలగిపోయాయి. వార్డుల విభజనపై దాఖలైన 80కి పైగా పిటిషన్లను తెలంగాణ హైకోర్టు కొట్టివేసింది. వార్డుల డీలిమిటేషన్‌పై జోక్యం చేసుకోమంటూ న్యాయస్థానం వాఖ్యానించింది. దీంతో డీలిమిటేషన్ ప్రక్రియకు మార్గం సుగమమైందని చెప్పుకోవచ్చు. ఇక జీహెచ్ఎంసీ విస్తరణ, వార్డుల డీలిమిటేషన్‌పై అధికారులకు 10 వేలకు పైగా అభ్యంతరాలు అందినట్లు సమాచారం.అభ్యం తరాలను పరిశీలించిన అధికారులు దాదాపు 40 వార్డుల పేర్ల మార్పు, 10 వార్డుల సరిహద్దులను మార్చే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. వార్డుల డీలిమిటేషన్‌పై (బుధవారం) ఫైనల్ నోటిఫికే షన్‌ను సర్కార్ ఇవ్వనున్నట్లు సమాచారం. మరోవైపు వార్డుల డీలిమిటేషన్ నేపథ్యంలో కొన్ని ప్రాంతాల్లో స్థానికంగా ఆందోళనలు కొనసాగుతున్నాయి. ఇక గ్రేటర్ హైదరాబాద్‌ను మూడు కార్పొరేషన్లుగా విభజించడం, ఫిబ్రవరిలోనే ఎన్నికల నిర్వహణ అంశాలు నగర రాజకీయాల్లో హాట్‌టాపిక్‌గా మారాయి.

# హయత్‌నగర్‌లో ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ స్థానికుల ఆందోళనతో హామీ ఇచ్చిన కోమటిరెడ్డి




: హైదరాబాద్ - విజయవాడ జాతీయ రహదారి-65. ఆ రోడ్డు దాటడం అంటే అదో పెద్ద సాహసమే అని స్థానికులు వణికిపోతున్నారు. ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని రోడ్డు దాటాల్సి వస్తోందని తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మృత్యుగండాల నుంచి బయటపడేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ మేరకు హయత్‌నగర్‌లో జాతీయ రహదారిపై స్థానికులు ఆందోళన చేపట్టారు. ఈ ప్రాంతంలో తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నా యని, అకారణంగా పలువురు ప్రాణాలు కోల్పోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్ - విజయవాడ హైవేపై ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు నిర్మించాలని పెద్ద ఎత్తున డిమాండ్ చేశారు.జాతీయ రహదారా మృత్యు మార్గమా : మన్సూరాబాద్ కార్పొరేటర్ నరసింహా రెడ్డి, హయత్‌నగర్ కార్పొరేటర్ నవజీవన్‌రెడ్డితో పాటు జాతీయ రహదారికి ఇరువైపులా ఉన్న సమీప కాలనీ వాసులు ఈ ఆందోళనలో పాల్గొన్నారు. ఇది జాతీయ రహదారా మృత్యు మార్గమా అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. దీంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. భారీగా వాహనాలు నిలిచిపోయాయి. విషయం తెలుసుకున్న పోలీసులు వెంటనే అక్కడికి చేరుకుని ఆందోళనకారులతో మాట్లాడారు. ఇటీవల రోడ్డు దాటుతూ వైద్య విద్యార్థిని ఐశ్వర్య మృతి చెందిన నేపథ్యంలో స్థానికులు ఈ నిరసనకు దిగారు. విజయవాడ జాతీయ రహదారి ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మించాలని, జనాలు ప్రాణాలు కోల్పోతున్నారని? ఈటీవి, ఈనాడు కథనాలను ప్రచురించాయి.హయత్‌నగర్‌లో ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ - స్థానికుల ఆందోళనతో హామీ ఇచ్చిన కోమటిరెడ్డి %వెంటనే ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మించాలి : హయత్‌నగర్ వద్ద ఫుట్‌ఓవర్ బ్రిడ్జి లేకపోవడం, స్థానికులు ఆందోళనకు దిగడంతో రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్?రెడ్డి స్పందించారు. వెంటనే లెక్చరర్స్ కాలనీ వద్ద ఫుట్‌ఓవర్ బ్రిడ్జి ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. మూడు నెలల్లో ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కొన్ని అభ్యంతరాల వల్ల పనులు ఆలస్యమయ్యాయని చెప్పారు. మంత్రి ఆదేశాల నేపథ్యంలో అధికారులు లెక్చరర్స్ కాలనీ వద్ద పరిస్థితిని పరిశీలించారు. దీంతో త్వరలోనే కాలనీవాసుల కోరిక మేరకు ఫుట్ ఓవర్ బ్రిడ్జి అందుబాటులోకి రానుంది.హయత్‌నగర్‌లోని భాగ్యలత, లెక్చరర్స్ కాలనీ వాసులు రోడ్డు దాటేందుకు సరైన వసతి లేదు. దీంతో రోడ్డు ప్రమాదాలు పెరిగి, చాలామంది ప్రాణాలు కోల్పోతున్నారు. ఇటీవలే ఒక వైద్య విద్యార్థిని ఐశ్వర్య మరణించడం అందరి మనసును కలచివేసింది. రోడ్డు దాటుతుండగా వేగంగా వచ్చిన కారు ఢీ కొట్టడంతో ఆమె అక్కడికక్కడే ప్రాణాలు విడిచింది. ఇలా పలువురు మృత్యువాత పడటం స్థానిక కాలనీ వాసులను తీవ్ర భయాందోళనలకు గురిచేసింది.రోడ్డు దాటేందుకు అనేక ఇబ్బందులు : విద్యా సంస్థలు, కళాశాలలు, షాపింగ్ కేంద్రాల కోసం స్థానికులు నిత్యం హైదరాబాద్?-విజయవాడ జాతీయ రహదారిపై రాకపోకలు సాగిస్తుంటారు. ఈ క్రమంలో రోడ్డు దాటక తప్పని పరిస్థితి. అలాంటి సందర్భంలోనే ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. అలాగే రహదారి పొడవునా గ్రిల్స్ ఏర్పాటు చేయడంతో రోడ్డు దాటడం చాలా ఇబ్బందిగా మారింది.ఉదాహరణకు భాగ్యలత కాలనీ కమాన్ వద్ద బస్సు దిగితే రహదారి అవతలి వైపున కాలనీలకు వెళ్లాలంటే ఆటోనగర్ వరకు వెళ్లి వెనక్కి రావాలి. అంటే, సుమారు 5 కిలోమీటర్లు నడవాల్సిన పరిస్థితి ఏర్పడింది. హరిణ వనస్థలిపురం పార్కు వద్ద దిగి భాగ్యలత కాలనీలోకి వెళ్లాలన్నా అంతే దూరం వెళ్లాల్సిన తప్పని పరిస్థితి. దీంతో చాలామంది గిల్స్ మధ్యలో నుంచే రోడ్డు దాటుతూ ఇలా ప్రమాదాల బారిన పడుతున్నారు.విమర్శలూ ఉన్నాయి : వాహనాల వేగం పెరిగినా, సామాన్య ప్రజలు సజా వుగా రాకపోకలు సాగించేలా ఏర్పాట్లు ఏమాత్రం లేవని హయత్ నగర్ సమీప కాలనీవాసులు మండి పడుతున్నారు. పాదచా రులకు సరైన సౌకర్యాలు కల్పించకుండా ఎక్స్‌ప్రెస్ వేల నిర్మా ణాలు చేపడుతున్నారని పెద్ద ఎత్తున విమర్శలు ఉన్నాయి. ఈ కారణంగా రోడ్డు ప్రమాదాలు నిత్య కృత్యంగా మారిన పరిస్థితి.

# సీఐడీ ముందుకు మళ్లీ మంచు లక్ష్మీ



హైదరాబాద్, డిసెంబర్ 23: బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్స్ కేసులో సీఐడీ ముందు మంచు లక్ష్మీ మరోసారి హాజరయ్యారు. మంగళవారం సీఐడీ అధికారుల ఎదుట ఆమె హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమెకు అధికారులు పలు ప్రశ్నలు సంధించినట్లు సమాచారం. మరోవైపు ఇదే వ్యవహారంలో ఇప్పటికే ఈడీ అధికారుల ఎదుట ఆమె హాజరయ్యారు. ఈ కేసులో ఇప్పటికే ఈడీ ఎదుట ప్రముఖ నటులు ప్రకాశ్ రాజ్, రానా, విజయ్ దేవరకొండ సైతం సంగతి తెలిసిందే.ఇక ఇదే కేసులో హీరోయిన్ నిధి అగర్వాల్, యాంకర్ శ్రీముఖి, నటి అమృత చౌదరి కూడా సీబీఐ అధికారుల విచారణకు గతంలో హాజరై వివరణ ఇచ్చిన విషయం విదితమే. ఈ బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్స్ కోసం జరిగిన లావాదేవీలపై గతంలోనే అధికారులు ప్రశ్నించారు. ఈ విచారణలో బెట్టింగ్ యాప్స్‌కు ఎందుకు ప్రమోట్ చేశారు. అందుకు ఎంతెంత తీసుకున్నారు. యాప్ నిర్వాహకులతో చేసుకున్న ఒప్పందాలపై వీరి నుంచి అధికారులు ఆరా తీసినట్లు తెలుస్తోంది

# కేసీఆర్ చేసుకున్న ఒప్పందమే తెలంగాణకు మరణశాసనం



హైదరాబాద్, డిసెంబర్ 23: కృష్ణా నీటి పంపకాల విషయంలో నాడు కేసీఆర్ చేసుకున్న 299 టీఎంసీల అగ్రిమెంటే తెలంగాణకు మరణ శాసనంగా మారిందని కేంద్ర జలశక్తి మాజీ సలహాదారు, మహారాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వెదిరే శ్రీరామ్ అన్నారు. కృష్ణా జలాలపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కామెంట్స్ చేసిన నేపథ్యంలో శ్రీరామ్ స్పందించారు. కృష్ణా నదీ జలాల పంపకాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. గతంలో అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో 811 టీఎంసీలల కేసీఆర్ 299 టీఎంసీలకు మాత్రమే అగ్రిమెంట్ చేసుకున్నారని శ్రీరామ్ గుర్తు చేశారు. 299 టీఎంసీ లకు అగ్రిమెంట్ చేసుకోవడం వెనక ఉన్న ప్రయోజనాలు ఏంటో కేసీఆర్‌కే తెలియాలన్నారు. నాడు కేసీఆర్ చేసుకున్న 299 టీఎంసీల అగ్రిమెంట్.. నేడు తెలంగాణకు మరణ శాసనంగా మారిందన్నారు. కేసీఆర్ విధనాలే కృష్ణా వాటర్‌లో పాలమూరుకు అన్యాయం జరగడానికి కారణమయ్యాయని చెప్పారు.కృష్ణా నీటి పంపకాలపై కేసీఆర్ చేసుకున్న ఒప్పందం తెలంగాణకు పెను శాపంగా మారిందని శ్రీరామ్ ఆరోపించారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును దృష్టిలో పెట్టుకొని 299 టీఎంసీల నీటికి కేసీఆర్ అగ్రిమెంట్ చేసుకున్నారా? అని శ్రీరామ్ ప్రశ్నించారు. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్ట్ ప్లానింగ్ ఉన్నప్పుడు.. కేసీఆర్ నాడు ఏ విధంగా 299 టీఎంసీలకు అగ్రిమెంట్ చేసుకున్నారని నిలదీశారాయన. 299 టీఎంసీల నీటిని తెచ్చుకున్నప్పటికీ పూర్తి స్థాయిలో వాటర్‌ను ఉపయోగించుకోవడంలో కేసీఆర్ విఫలం అయ్యారని విమర్శించారు.ఎన్నికల సమయంలో కేసీఆర్ హడావుడి చేయడం తప్పితే.. ఏ ఒక్క ఎకరానికి కూడా నీరు చేరలేదని శ్రీరామ్ విమర్శించారు. 1050 టీఎంసీల నీటిని ఫ్రెష్‌గా రెండు తెలుగు రాష్ట్రాలకు నీటిని కేటాయింపు చేయాలని కేంద్రప్రభుత్వం నూతనంగా ట్రిబ్యునల్ వేసిందని.. రెండు రాష్ట్రాల నీటి కేటాయింపులపై కొత్తగా ట్రిబ్యునల్ వేయడం కేంద్ర ప్రభుత్వ గొప్పతనం అని పేర్కొన్నారు. ఆ ట్రిబ్యునల్‌లో ప్రణాళిక బద్ధంగా అడ్వకెట్లను పెట్టుకొని వాదించుకుంటే 650 టీఎంసీలకు పైగా తెలంగాణకు నీటి వాటా వచ్చే అవకాశం ఉందన్నారు శ్రీరామ్.

# దేశానికి గర్వకారణం మాజీ ప్రధాని పీవీ నరసింహారావు



హైదరాబాద్, డిసెంబర్ 23: నవభారత నిర్మాత, తెలంగాణ ముద్దుబిడ్డ మాజీ ప్రధాని పీవీ నరసింహా రావు భారతదేశానికి గర్వకారణమని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తెలిపారు. ఆధునిక భారత నిర్మాణానికి బాటలు వేస్తూ.. ఆయన ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణలు చరిత్రాత్మకమని అభివర్ణించారు. మంగళవారం మాజీ ప్రధాని పీవీ నరసింహారావు వర్ధంతి. ఈ సందర్భంగా ఆయనకు కేటీఆర్ ఘనంగా నివాళులర్పించారు. దేశానికి మాజీ ప్రధాని పీవీ నరసింహారావు చేసిన సేవలను మాజీ మంత్రి కేటీఆర్ ప్రశంసించారు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత.. పీవీ నరసింహారావును బీఆర్ఎస్ ప్రభుత్వం సముచితంగా గౌరవించిందని ఆయన గుర్తు చేసుకున్నారు. అలాగే పీవీ నరసింహా రావు శత జయంతి ఉత్సవాలను సైతం కేసీఆర్ ప్రభుత్వం ఘనంగా నిర్వహించిందని చెప్పారు. నెక్లెస్ రోడ్డుతోపాటు వెటర్నరీ యూనివర్సిటీకి పీవీ నరసింహారావు పేరు పెట్టిందని.. వారి విగ్రహాన్ని సైతం ఏర్పాటు చేసిందని కేటీఆర్ వివరించారు.అంతేకాదు పీవీ నరసింహారావుకి భారతరత్న ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వం తరఫున కేంద్ర ప్రభుత్వానికి తీర్మానాన్ని సైతం పంపిందన్నారు. పీవీ నరసింహరావు కుమార్తె వాణిదేవిని ఎమ్మెల్సీ పదవి ఇచ్చి గౌరవించిందని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు తన ఎక్స్ ఖాతా వేదికగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ స్పందించారు.

# వాజ్‌పేయి జీవితం స్ఫూర్తిదాయకం: వెంకయ్య నాయుడు



హైదరాబాద్, డిసెంబర్ 23: మాజీ ప్రధాని, దివంగత నాయకుడు, భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయ్ జీవితం తెరిచిన పుస్తకం అని.. ప్రతి పేజీ స్ఫూర్తి దాయకం అని పేర్కొన్నారు భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు. శ్యాం ప్రసాద్ ముఖర్జీ ఆశయ సాధన కోసం వాజ్‌పేయ్ నిరంతరం కృషి చేశారని చెప్పారు. కేంద్ర సాంస్కృతిక శాఖ, త్రినేత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో నారాయణగూడ కేశవ్ మెమోరియల్ కళాశాలలో భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయి శతజయంతోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్య నాయుడు, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, ఎంపీ లక్ష్మణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు, ఇతర నాయకులు హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో అటల్ బిహారీ వాజపేయి జీవితం గురించి, ఆయన పరిపాలనా దక్షత గురించి వెంకయ్య నాయుడు కీలక ప్రసంగం చేశారు. బీజేపీకి బలమైన పునాది వేసిన వ్యక్తుల్లో వాజ్‌పేయి ముందు వరుసలో ఉంటారని కీర్తించారు. వాజ్‌పేయిని శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ శిష్యుడిగా ఎంచుకున్నారని చెప్పారు. వాజ్‌పేయి పాలన అంటే సుపరిపాలన అని.. యువతకు వాజ్‌పేయ్ ఆదర్శనం అన్నారు వెంకయ్య. తాను పదవి విరమణ మాత్రమే చేశానని.. పెదవి విరమణ చేయలేదన్నారు. వాజ్‌పేయి చూపిన మార్గంలో నడుస్తున్నామా? లేదా? అనేది ప్రతీ కార్యకర్త ఆలోచించుకోవాలని సూచించారాయన. నైతిక పాలన, సామాజిక బాధ్యత, రాజ్యాంగం పట్ల అంకిత భావంతో పని చేయాలని దిశానిర్దేశం చేశారు. రాజ్యాంగం పుస్తకాన్ని పట్టుకుని తిరిగితే అంకిత భావంతో పని చేసినట్లు కాదన్నారు. రాజకీయ నాయకులకు తప్పుడు భాష మాట్లాడటం అలవాటు అయిపోయిందంటూ ప్రస్తుత నాయకుల తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు వెంకయ్య నాయుడు. రాజకీయ నాయకులు శత్రువులు కాదని.. కేవలం ప్రత్యర్థులు మాత్రమేనని చెప్పారు.భారత్‌ను శక్తివంతమైన దేశంగా ప్రపంచం ముందు నిలబెట్టిన వ్యక్తి వాజ్‌పేయ్ అని చెప్పారు. 'నా వల్లే చదువుకుంటున్నారు.. నా వల్లే యుద్ధాలు ఆగిపోతున్నాయని ట్రంప్ చెప్పుకోవడం ఏమాత్రం సరైనది కాదు.' అని వెంకయ్య నాయుడు అభిప్రాయపడ్డారు. 'ప్రస్తుత సమాజంలో వ్యక్తులు స్వార్థం కోసం పని చేస్తున్నారు.. వాజ్‌పేయి శాంతిని ప్రేమించేవారు.. దేశ రక్షణ విషయంలో కఠినంగా ఉండేవారు. పీవీ సంస్కరణలు తీసుకువస్తే.. ఆ సంస్కరణలను ఆచరణలోకి తెచ్చిన వ్యక్తి వాజ్‌పేయి. ఆయనను ప్రత్యర్థులు కూడా అజాత శత్రువు అని పిలిచే వారు. గ్రామీణ సడక్ యోజన ద్వారా గ్రామాల్లో వేయించింది వాజ్‌పేయి.' అని చెప్పారు వెంకయ్య.

# తెలంగాణలో భారీ అగ్ని ప్రమాదం



హైదరాబాద్, డిసెంబరు 23 : ఉప్పల్‌లో (మంగళవారం) భారీ అగ్నిప్రమాదం సంభవించింది. లిమ్రా ఫర్నిచర్ అండ్ సోఫా వర్క్‌షాప్‌లో అకస్మాత్తుగా మంటలు వ్యాపించాయి. వెల్డింగ్ పనులు జరుగుతున్న సమయంలో ఏర్పడిన స్పార్క్ ఫోమ్‌ను తాకడంతో ఒక్కసారిగా మంటలు వచ్చాయి.వర్క్‌షాప్‌లో ఫర్నిచర్ తయారీకి సంబంధించిన పనులు జరుగుతున్నాయి. ఈ క్రమంలో వెలువడిన స్పార్క్ ఫోమ్ కలపను తాకడంతో అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. ఫర్నిచర్ వర్క్‌షాప్‌లో అధికంగా ఉండే ఫోమ్, ప్లైవుడ్, కెమికల్ కోటింగ్ పదార్థాలతో మంటలు మరింత వేగంగా వ్యాపించాయి. ఈ అగ్ని ప్రమాద తీవ్రతతో పక్కనే ఉన్న అపార్ట్‌మెంట్లలో నివసించే ప్రజలు ప్రాణ భయంతో భయటకు పరుగులు తీశారు. పొగ ఎక్కువగా వ్యాపించడంతో శ్వాస తీసుకోవడంలో స్థానికులకు ఇబ్బందులు ఎదురయ్యాయి.కొందరు పిల్లలు, వృద్ధులు భయంతో అరుస్తూ బయటకు రావడంతో అక్కడ కొంతసేపు ఉద్రిక్త పరిస్థితి నెలకొంది.

# ఆ ఛార్జీలు రద్దు చేయాలి టీజీఈఆర్సీకి నీటిపారుదల శాఖ లేఖ





హైదరాబాద్, డిసెంబరు 23 : తెలంగాణ నీటిపారుదల శాఖ అధికారులు (మంగళవారం) టీజీఈఆర్సీ కి లేఖ రాశారు. ఈ లేఖలో పలు అంశాలను ప్రస్తావించారు. లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్స్‌కు డిమాండ్ ఛార్జీలు రద్దు చేయాలం టూ ప్రతిపాదన చేశారు. యూనిట్‌కు రూ.6.30 విద్యుత్ టారిఫ్ లకు అధికమని ప్రభుత్వ విభాగం అభిప్రాయం వ్యక్తం చేసిందని వివరించారు.లు మాన్సూన్‌లో కేవలం 45 నుంచి 60 రోజులు మాత్రమే పనిచేస్తాయని తెలిపారు. మిగిలిన 10 నెలలు పంపింగ్ స్టేషన్లు దాదాపు ఐడిల్‌లోనే ఉంటాయని చెప్పుకొచ్చారు. మాన్సూన్ సమయంలో గ్రిడ్‌పై విద్యుత్ డిమాండ్ తక్కువగా ఉంటుందని స్పష్టం చేశారు. హైడ్రో పవర్ అందుబాటులో ఉన్న సమయంలోనే లు నడపాలని సూచించారు.ల వల్ల రైతుల పంపుసెట్లు భారీగా ఆఫ్ అవుతాయనే అంచనా వేశామని అన్నారు. వ్యవసాయ విద్యుత్ వినియోగంలో 25 నుంచి 40 శాతం తగ్గుదల అవకాశం ఉందని తెలిపారు. రైతులకు ఇచ్చే టారిఫ్‌నే లకు వర్తింపజేయాలనే డిమాండ్ ఉందని అన్నారు. గ్రిడ్ స్థిరత్వానికి లు కీలకంగా మారతాయని నివేదికలో ఉందని తెలంగాణ నీటిపారుదల శాఖ అధికారులు పేర్కొన్నారు.

బుధవారం, డిసెంబర్ 24, 2025
TGTEL/25/A3750 ... నిజమే ... నిజాయితీ
https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక




# ఏపీలో ఏసీబీ సోదాలు ఆ శాఖపై అధికారుల ఫోకస్




**అమరావతి, డిసెంబరు 23 :** అవినీతిపై ఉక్కుపాదం మోపేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఈ క్రమంలోనే ఏసీబీ (యాంటీ కరప్షన్ బ్యూరో) అధికారులు (మంగళవారం) రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల ఏకకాలంలో సోదాలు నిర్వహించారు. ప్రధానంగా రిజిస్ట్రేషన్ శాఖకు సంబంధించిన అధికారులపై అక్రమ సంపాదన ఆరోపణలు రావడంతో ఏసీబీ రంగంలోకి దిగింది.ముఖ్యంగా విజయనగరం, విశాఖపట్నం, ఎన్టీఆర్, సత్యసాయి జిల్లాల్లో ఏసీబీ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేయడం చర్చనీయాంశంగా మారింది. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు సంబంధించిన అధికారులు, ఉద్యోగులు, ప్రైవేట్ వ్యక్తుల నివాసాల్లో ఈ సోదాలు కొనసాగాయి. సోదాల సమయంలో కీలక ఫైళ్లు, కంప్యూటర్ డేటా, లావాదేవీలకు సంబంధించిన రికార్డులను ఏసీబీ అధికారులు పరిశీలించినట్లు సమాచారం విజయనగరం జిల్లా భోగాపురం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి చెందిన రామకృష్ణతో పాటు సహ ఉద్యోగులు, మరో ప్రైవేట్ ఉద్యోగి నివాసాల్లో ఏసీబీ అధికారులు విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. విశాఖలోని నాలుగు ప్రాంతాల్లో సోదాలు కొనసాగాయి. పెందుర్తి సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్‌లో ఉద్యోగుల ఇళ్లలో.. ఎన్టీఆర్ జిల్లాలోని ఇబ్రహీంపట్నం సబ్‌రిజిస్ట్రార్ ఆఫీస్‌లో తనిఖీలు చేశారు ఏసీబీ అధికారులు.సత్యసాయి జిల్లాలోని చిలమత్తూరులో తనిఖీలు నిర్వహించారు. భూముల రిజిస్ట్రేషన్, స్టాంప్ డ్యూటీ, డాక్యుమెంట్ల నమోదు విషయంలో అక్రమ లావాదేవీలు జరిగినట్లు ప్రభుత్వానికి ఫిర్యాదులు వచ్చాయి. ఈ నేపథ్యంలోనే ఏసీబీ రైడ్స్ జరిగినట్లు తెలుస్తోంది. ఏసీబీ సోదాలతో రిజిస్ట్రేషన్ శాఖలో పనిచేసే అధికారుల్లో భయం నెలకొంది.

# టీడీపీ మాజీ ఎంపీకి కేంద్రంలో కీలక పదవి



**ఢిల్లీ, డిసెంబరు 23 :** తెలుగుదేశం పార్టీ మాజీ ఎంపీ కనకమేడల రవీంద్ర కుమార్‌కు కేంద్ర ప్రభుత్వం కీలక బాధ్యతలు అప్పగించింది. సుప్రీంకోర్టులో భారత ప్రభుత్వాన్ని ప్రాతినిధ్యం వహించే అదనపు సొలిసిటర్ జనరల్ గా ఆయనను మోదీ సర్కార్ నియమించింది. ఈ పదవిలో ఆయన మూడేళ్ల పాటు కొనసాగనున్నట్లు కేంద్ర ప్రభుత్వం అధికారిక ప్రకటన విడుదల చేసింది. ఈ పదవికి దేశంలో అత్యంత ప్రతిష్ఠాత్మకమైన న్యాయపదవుల్లో ఒక్కటిగా గుర్తింపు ఉంది.కనకమేడల రవీంద్ర కుమార్ నియామకం న్యాయరంగంలో ఆయనకు ఉన్న అనుభవానికి, సామర్థ్యానికి గుర్తింపుగా రాజకీయ, న్యాయ వర్గాలు భావిస్తున్నాయి. రాజకీయ జీవితంతో పాటు న్యాయరంగంలోనూ చురుకైన పాత్ర పోషించిన ఆయనకు ఇప్పుడు దేశస్థాయిలో కీలక బాధ్యతలు అప్పగించడం ప్రత్యేకంగా నిలుస్తోంది. కేంద్ర ప్రభుత్వ విధానాలకు సంబంధించిన న్యాయ అంశాలపై కనకమేడల రవీంద్ర కుమార్ కీలక పాత్ర పోషించనున్నారు. రాజ్యాంగపరమైన కీలక వివాదాల్లో ప్రభుత్వ వాదనను ఆయన బలంగా వినిపిస్తారని కేంద్రం భావిస్తోంది.కనకమేడల రవీంద్ర కుమార్‌కు ఈ పదవి వరించడంతో తెలుగుదేశం పార్టీ వర్గాల్లో ఆనందం వెల్లివిరిసింది. పార్టీ నేతలు, కార్యకర్తలు ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. అనుభవజ్ఞుడైన న్యాయవాదికి ఈ పదవి రావడం సుప్రీంకోర్టులో కేంద్ర ప్రభుత్వ వాదనకు బలం చేకూరుస్తోందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# తిరుమల వైకుంఠ ద్వార దర్శనాలు: అదంతా ఫేక్ నమ్మొద్దు




**తిరుమల:** వైకుంఠ ద్వార దర్శనాలపై తిరుమల తిరుపతి దేవస్థానం కీలక ప్రకటన చేసింది. డిసెంబర్ 30 నుంచి జనవరి 8 వరకూ పది రోజుల పాటు తిరుమల శ్రీవారి ఆలయంలో వైకుంఠ ద్వార దర్శనాలు కల్పించనున్న సంగతి తెలిసిందే. అయితే తిరుమల వైకుంఠ ద్వార దర్శనాలపై సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారాన్ని టీటీడీ తోసిపుచ్చింది. తిరుమల వైకుంఠ ద్వార దర్శనాలపై అసత్య ప్రచారాలు నమ్మవద్దని శ్రీవారి భక్తులకు టీటీడీ విజ్ఞప్తి చేసింది. వైకుంఠ ద్వార దర్శనాలపై సామాజిక మాధ్యమాల్లో జరుగుతున్న అసత్య ప్రచారం నమ్మవద్దని టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు భక్తులను కోరారు.మంగళవారం మీడియా సమావేశం నిర్వహించిన టీటీడీ ఛైర్మన్.. వైకుంఠ ద్వార దర్శనాలకు టోకెన్ లేని భక్తులకు తిరుమలలోకి అనుమతి లేదంటూ సామాజిక మాధ్యమాల్లో జరుగుతున్న ప్రచారాన్ని ఖండించారు. శ్రీవారి భక్తులను తిరుమలకు రావొద్దంటూ చెప్పే అధికారం ఎవరికీ లేదని టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు స్పష్టం చేశారు.వైకుంఠ ద్వార దర్శనాల ఏర్పాట్ల కోసం గడిచిన రెండు నెలలుగా పనిచేస్తున్నామని టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు. తిరుమల వైకుంఠ ద్వార దర్శనాల సందర్భంగా గతంలో జరిగిన అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మంత్రివర్గ ఉపసంఘం కూడా ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఈ సబ్ కమిటీ వైకుంఠ ద్వార దర్శనాల ఏర్పాట్లు చూస్తోందన్నారు.

# తెలుగు రాష్ట్రాల్లో గజగజ వణికిస్తున్న చలి

**అమరావతి** తెలుగు రాష్ట్రాల్లో చలి తీవ్రత రోజురోజుకు పెరుగుతోంది. ముఖ్యంగా ఉదయం, రాత్రి వేళల్లో చలి పులి పంజా విసురుతున్నట్లుగా వాతావరణం మారింది. చల్లని గాలులతో ప్రజలు గజగజ వణికిపోతున్నారు. కొన్ని ప్రాంతాల్లో కనిష్ఠ ఉష్ణోగ్రతలు గణనీయంగా పడిపోతున్నాయి. పల్లెల్లో చలి ప్రభావం మరింత ఎక్కువగా కనిపిస్తోంది. పొగమంచు కారణంగా ఉదయాన్నే బయటకు వెళ్లే వారు ఇబ్బందులు పడుతున్నారు.చిన్నపిల్లలు, వృద్ధులు చలితో ఎక్కువగా ఇబ్బంది పడుతున్నారు. నగరాల్లో కూడా చలి తీవ్రత కనిపిస్తోంది. రాత్రి వేళల్లో రోడ్లపై రద్దీ తగ్గిపోయింది. ప్రజలు స్వెట్టర్లు, దుప్పట్లు, షాల్స్ ఉపయోగిస్తూ చలి నుంచి రక్షణ పొందుతున్నారు. కొందరు చలి నుంచి ఉపశమనం కోసం వేడి పానీయాలను ఆశ్రయిస్తున్నారు. చలికాలంలో ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు చలికి గురికాకుండా జాగ్రత్తలు పాటించాలని చెబుతున్నారు..

# వైసీపీ ఉన్మాదం అర్ధరాత్రి వరకు రప్పా రప్పా




హిందూపురం(అనంతపురం): వైసీపీ హయాంలో ప్రజాస్వామ్య బద్ధంగా పగటిపూట అనుమతులతో కార్యక్రమం జరుపుకుంటామని వేడుకున్నా పోలీసులు అడ్డుచెప్పారు. 30 పోలీసు యాక్ట్ పేరుతో 2019నుంచి 2024వరకు టీడీపీ, జనసేన నాయకులకు చుక్కలు చూపించారు. ఆఖరుకు ఎన్టీఆర్ జయంతి, చంద్రబాబు, పవన్ కల్యాణ్ పుట్టినరోజు వేడుకలు నిర్వహించుకునేందుకూ జంకారు. దీంతో పార్టీ కార్యాలయం వద్దే కేక్ కట్ చేసుకునేవారు. అలాంటిది మాజీ ముఖ్యమంత్రి జగన్ జన్మదిన వేడుకలను ఆదివారం రాత్రి పొద్దుపోయే వరకు రోడ్లపైనే ఆ పార్టీ నాయకులు జరుపుకున్నారు. టపాసులు పేల్చుతూ. ద్విచక్రవాహనాల్లో ర్యాలీ నిర్వహించినా పట్టించుకున్న పోలీసులు లేరంటూ టీడీపీ నాయకులు వాపోతున్నారు. ఆదివారం సాయంత్రం నుంచి అర్ధరాత్రి వరకు హిందూపురం నియోజకవర్గంలోని పల్లెల్లో భారీఎత్తున టపాసులు పేల్చి, జగన్ జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఆ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త దీపిక భర్త వేణురెడ్డి హాజరయ్యారు. టీడీపీ నాయకులను రెచ్చగొట్టే విధంగా 2029లో రాష్ట్రంలో వైసీపీ మొదటగా గెలిచేది హిందూపురమేననీ, అప్పుడు కూటమి నాయకులకు 201 చూపిస్తామంటూ మాట్లాడారు. గతంలో కూడా ఈయన పలుసార్లు రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారు. దీనిపై టీడీపీ నాయకులు.. పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదు. ఈ కారణంగా జిల్లాలో ఎక్కడాలేనివిధంగా హిందూపురం నియోజకవర్గంలో వైసీపీ నాయకులు రెచ్చిపోయి వ్యవహరిస్తున్నారన్న వాదనలు వినిపిస్తున్నాయి. ఇందుకు వైసీపీ నాయ కులకు కొంతమంది టీడీపీ నాయకులు వత్తాసు పలుకు తున్నారని క్షేత్రస్థాయిలో కార్యకర్తలు వాపోతున్నారు. ఆ కారణం తోనే అర్ధరాత్రి దాటేవరకు అనుమతులు లేకున్నా టపాసులు పేల్చి, ర్యాలీ చేశారని విమర్శిస్తున్నారు.చోద్యం చూసిన ఖాకీలు వైసీపీ హయాంలో టీడీపీ నాయకులు ఏ కార్యక్రమం చేయాలన్నా పోలీసులు అడ్డుకునేవారు. ఇళ్లలోనే బందించేవారు. అలాంటిది హిందూపురం నియోజకవర్గంలో వైసీపీ నాయకులు అనుమతులు లేకపోయినా ధర్నాలు చేసినా, ర్యాలీలు చేసినా, అర్ధరాత్రి రప్పా.. రప్పా.. అంటూ కేకలు వేసినా పోలీసులు మిన్నకుండిపోతున్నారు. దీంతో పోలీసుల తీరుపై కూటమి నాయకులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. వైసీపీ నాయకుల పట్ల పోలీసులు వ్యవహరిస్తున్న తీరుపై ఎమ్మెల్యే బాలకృష్ణ, మంత్రి నారా లోకేశ్ దృష్టికి తీసుకెళ్లాలని భావిస్తున్నారు.

# పంచవ్యాప్తంగా ఉన్న ఐటీ నిపుణుల్లో భారతీయులే అధికం




**అమరావతి, డిసెంబర్ 23:** అమరావతిలో క్వాంటమ్ కంప్యూటర్ కేంద్రం ఏర్పాటుతో సాంకేతికంగా భారీ ముందడుగు వేస్తున్న ఏపీ ప్రభుత్వం.. ఆ రంగంలో నైపుణ్యాలను పెంచేందుకు కార్యక్రమాలు చేపట్టింది. ఇందులో భాగంగా విద్యార్థులతో 'క్వాంటమ్ టాక్ బై సీఎం సీబీఎన్' పేరిట నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్వాంటమ్ ప్రోగ్రామ్‌లో వివిధ అంశాలను ప్రజెంటేషన్ ద్వారా విద్యార్థులకు సీఎం వివరించారు. 25 ఏళ్ల క్రితం ఐటీ విజన్ రూపొందించి విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్నామని గుర్తుచేశారు. అమెరికాకు సిలికాన్ వ్యాలీ లాగే భారత్ క్వాంటమ్ వ్యాలీగా అమరావతిని తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. విజ్ఞానం భారతీయుల డీఎన్ఏలోనే ఉందని... క్రీస్తు పూర్వం 2500లోనే భారతీయులు అర్బన్ ప్లానింగ్ చేశారని వెల్లడించారు. ఆయుర్వేద, తక్షశిల, నలంద యూనివర్సిటీలు, సిల్క్ రూట్ లాంటి అంశాలను సాధించామన్నారు.ప్రపంచానికి చాటి చెప్పారు.గణితంలో జీరోను, అడ్వాన్స్ ఆస్ట్రానమీ లాంటి రంగాల్లో ఎప్పుడో నైపుణ్యాన్ని భారతీయులు సాధించారని సీఎం చంద్రబాబు తెలిపారు. ఆర్థికంగా బంగారు పిచ్చుక అనే పేరు భారత్‌కు ఉండేదని చెప్పుకొచ్చారు. 2 వేల ఏళ్ల క్రితమే ప్రపంచ జీడీపీలో 40 శాతం భారత్ నుంచే వచ్చేదని.. ఇప్పుడు 4వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ ఉందని విద్యార్థులకు వివరించారు. హరిత విప్లవం, పారిశ్రామిక విప్లవం కంటే టెక్నాలజీ అందిపుచ్చుకుని సేవల రంగంలో విప్లవం సాధించామన్నారు. వైద్యులు, ఇంజనీరింగ్, ఐటీ నిపుణులు ఇతర దేశాలకు వెళ్లి భారతీయుల నైపుణ్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పారని తెలిపారు. మేక్ ఇన్ ఇండియా, స్కిల్ ఇండియా, డిజిటల్ ఇండియా, జీఎస్టీ లాంటి సంస్కరణలతో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతున్నామన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రతీ నలుగురు ఐటీ నిపుణుల్లో ఒకరు భారతీయులే అని.. వారిలోనూ ఏపీ నుంచి వెళ్లిన వారే ఉన్నారని సీఎం పేర్కొన్నారు.అగ్రశ్రేణి ఆర్థిక వ్యవస్థగా.ఇప్పుడు మన యువత భవిష్యత్తు మరింత ప్రకాశవంతంగా కనిపిస్తోందన్నారు. ప్రధాని మోదీ రూపొందించిన వికసిత్ భారత్ లక్ష్యంతో మన దేశం అగ్రశ్రేణి ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతోందని అన్నారు. 30 ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా భారత్ తయారవుతోందని తెలిపారు. టెక్నాలజీ, ఇన్ఫ్రా డ్రివెన్ , సస్టెయినబుల్, ఫ్యూచర్ రెడీ ఎకనామీగా భారత్ ఎదుగుతోందన్నారు. ఐటీ విప్లవం అందిపుచ్చుకుని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఐటీ నిపుణులను తయారు చేసి ప్రపంచానికి అందించామని అన్నారు. సైబరాబాద్ నిర్మాణం ద్వారా హైదరాబాద్ ఐటీ గ్లోబల్ హబ్‌గా ఎదిగిందన్నారు. సుందర్ పిచాయ్, సత్య నాదెళ్ల, అరవింద్ కృష్ణ లాంటి భారతీయులే గూగుల్, మైక్రోసాఫ్ట్ లాంటి దిగ్గజ కంపెనీలకు నాయకత్వం వహిస్తున్నారని ముఖ్యమంత్రి తెలిపారు.గ్లోబల్ హబ్‌గా విశాఖ. విశాఖలోనూ ఇప్పుడు గూగుల్ అతిపెద్ద డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయబోతోందని సీఎం అన్నారు. గతంలో ఐటీఈఎస్ లాంటి సేవల్ని వివిధ దేశాలకు ఇక్కడి నుంచే అందించామని వివరించారు. విశాఖ ఇప్పుడు డేటా సెంటర్లకు గ్లోబల్ హబ్‌గా మారుతోందని.. ఇక్కడి నుంచే సీ కేబుల్ లాంటి వ్యవస్థ కూడా ఏర్పాటు అవుతోందని తెలిపారు. నాలెడ్జి ఎకానమీ, క్వాంటమ్ వ్యాలీగా అమరావతి ఉంటుందని... తిరుపతి స్పేస్ సిటీగా నిర్మితం అవుతోందని.. అలాగే అనంతపురం, కడప లాంటి ప్రాంతాలు కేంద్రాలుగా ఉంటాయని చెప్పుకొ చ్చారు. విశాఖ- చెన్నై, చెన్నై – బెంగుళూరు, బెంగుళూరు– హైదరాబాద్ కారిడార్‌లు అతిపెద్ద పారిశ్రామిక కారిడార్లుగా మారుతున్నాయని విద్యార్థులకు తెలియజేశారు. ఏపీని క్వాంటమ్ తోపాటు గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా మారుస్తున్నామని సీబీఎన్ స్పష్టం చేశారు.

# విశాఖలో ప్రారంభమైన పెసా మహోత్సవం




**విశాఖపట్నం, డిసెంబర్ 23:** విశాఖపట్నం ఆర్కే బీచ్‌లో పెసా మహోత్సవం ప్రారంభమైంది. ఈ సందర్భంగా పెసా మహోత్సవం రన్‌ను కేంద్ర పంచాయతీ రాజ్ శాఖ జాయింట్ సెక్రటరీ ముక్తా శేఖర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏపీ పంచాయతీ రాజ్ శాఖ కమిషనర్ మైలవరపు కృష్ణతేజ, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, ఇతర ఉన్నతాధికారుల తోపాటు భారీగా ఉద్యోగులు పాల్గొన్నారు. రెండు రోజుల పాటు.. డిసెంబర్ 23, 24 తేదీల్లో జరిగే ఈ పెసా మహోత్సవానికి దేశంలోని 10 రాష్ట్రాల నుంచి 1500 మంది గిరిజన క్రీడాకారులు పాల్గొంటున్నారు. పోర్ట్ స్టేడియంలో కబాడీ ఫైనల్ నిర్వహించనున్నారు. ఖేలో ఇండియా ఆధ్వర్యంలో పది మహిళా, పది పురుష జట్లు ఈ కబడ్డీ పోటీల్లో భాగస్వామ్యం కానున్నాయి. అలాగే ఇండోర్, ఔట్‌డోర్ స్టేడియాల్లో పలు క్రీడల పోటీలతోపాటు వివిధ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. అలాగే 200పైగా స్టాల్స్ ఏర్పాటు చేశారు.లక్ష్యం ఇదే.1996లో షెడ్యూల్డ్ ప్రాంతాలకు పంచాయతీల విస్తరణ (పెసా) చట్టం తీసుకొచ్చారు. గిరిజన షెడ్యూల్డ్ భూములకు పంచాయతీరాజ్ నిబంధనలు విస్తరించి.. ఆ భూములను సంరక్షించుకునే అధికారాన్ని ఈ చట్టం కల్పిస్తోంది. అందుకోసం ప్రతి ఏటా డిసెంబర్ 23, 24 తేదీల్లో.. పంచాయతీరాజ్, గిరిజన వ్యవహా రాల మంత్రిత్వ శాఖలు సంయుక్తంగా ఈ పెసా మహోత్సవాన్ని నిర్వహిస్తాయి.అవగాహన కోసం.చట్టంపై అవగాహన పెంచడం, భూమి, సహజ వనరులపై గిరిజనుల హక్కులను కాపాడటం తోపాటు వారి సంప్రదాయాలతోపాటు సంస్కృతిని పరిరక్షించడమే ఈ వేడుకల వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశ్యంగతేడాది. ఏడాది విశాఖ వేదికగా ఈ మహోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. గతేడాది మహారాష్ట్రలో నిర్వహించారు.ఈ మహోత్స వాల్లో.సంప్రదాయ క్రీడలు, సాంస్కృతిక వారసత్వం, గిరిజన వంటకాలను ప్రదర్శిస్తారు. అలాగే పెసా పోర్టల్, ఇండికేటర్స్, ట్రైనింగ్ మోడల్స్, ఈ బుక్ అతిథుల చేతుల మీదగా ఆవిష్కరిస్తారు.

# పీపీపీ విధానం లక్ష్యం అదే: మంత్రి సత్యకుమార్



**విజయవాడ, డిసెంబర్ 23:** ప్రభుత్వ సిద్ధార్థ వైద్య కళాశాల బాలికల నూతన వసతి గృహ నిర్మాణ భవనాన్ని మంత్రి సత్య కుమార్ యాదవ్ , ఎంపీ కేశినేని శివనాథ్ (మంగళవారం) ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. వైద్య కళాశాలలో బాలికల వసతిగృహం నిర్మాణానికి జగన్ రూ. 5 కోట్లు కూడా ఇవ్వలేదని.. నిధులు ఇవ్వని వ్యక్తికి పీపీపీ కళాశాలల గురించి మాట్లాడే అర్హత లేదని వ్యాఖ్యానించారు. ఈ కళాశాల వసతి గృహం భవనం నిర్మాణం పూర్తి చేయడంలో జగన్ చేతులెత్తేశారని విమర్శించారు.విద్యార్థులకు ఉన్నత వైద్య విద్య, ఉత్తమ చికిత్సే లక్ష్యంగా పీపీపీ విధానాన్ని ప్రభుత్వ అమలు చేస్తోందన్నారు. 80 శాతం పూర్తైన భవన నిర్మాణాన్ని వైసీపీ ప్రభుత్వం రద్దు చేయడం దారుణమని మండిపడ్డారు. త్వరలో మొత్తం 5 ఫ్లోర్లను విద్యార్థులకు అందుబాటులోకి తెస్తామని అన్నారు. సిద్ధార్థ నర్సింగ్ కళాశాల విద్యార్థుల వసతి సమస్యను పరిష్కరిస్తామని మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పష్టం చేశారు.అందుకే పీపీపీ మోడల్ తెచ్చాం: ఎంపీమెడికల్ కాలేజీ హాస్టల్‌కు 2017లోనే రూ.21 కోట్లు నిధులు మంజూరు చేశారని.. గత ప్రభుత్వం నిధులు నిలిపివేయటంతో నిర్మాణ పనులు నిలిచిపోయాయని ఎంపీ కేశినేని శివనాథ్ మండిపడ్డారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వం రాగానే మిగిలిన నిధులు మంజూరు చేసి నిర్మాణం పూర్తి చేశామని తెలిపారు. హాస్పిటల్‌కు కావలసిన నిధులను చంద్రబాబు, మంత్రి సత్య కుమార్ యాదవ్ దృష్టికి తీసుకెళ్లామన్నారు. నిర్మాణాలకు అవసరమైన నిధులను మంజూరు అయ్యేలా చూస్తామని చెప్పారు. క్యాన్సర్ చికిత్సకు పూర్తి సౌకర్యాలతో ప్రత్యేక ఆసుపత్రి అందుబాటులోకి తెస్తామని వెల్లడించారు. మారుమూల ప్రాంతాల్లోనూ కార్పొరేట్ వైద్యం అందేలా పీపీపీ మోడల్ తెచ్చామని ఎంపీ కేశినేని శివనాథ్ వివరించారు.కాగా.. ఎంబీబీఎస్ విద్యార్థినులు, సీనియర్ రెసిడెంట్ మహిళా డాక్టర్స్ కోసం నూతన వసతి గృహ నిర్మాణ భవనాన్ని నిర్మించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు యార్లగడ్డ వెంకట్రావు, గద్దె రామ్మోహన్, కలెక్టర్ లక్ష్మీ శా, అడిషనల్ డి. ఏమ్. ఈ వెంకటేష్, సూపరింటెండెంట్ వెంకటేశ్వర రావు పాల్గొన్నారు.


# గర్భిణిపై దాడి ఘటన వైసీపీ కార్యకర్తకు తగిన బుద్ధి చెప్పిన పోలీసులు



**శ్రీ సత్యసాయి జిల్లా , డిసెంబర్ 23:**
జిల్లాలోని కదిరిలో ఓ గర్భిణి పట్ల దారుణంగా ప్రవర్తించిన వైసీపీ కార్యకర్తలకు పోలీసులు తగిన బుద్ధి చెప్పారు. మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా కదిరిలో వైసీపీ శ్రేణులు వికృతచేష్టలకు పాల్పడ్డారు. తనకల్లు మండలం ముత్యాలవారి పల్లిలో వైసీపీ కార్యకర్త అజయ్ దేవా.. నిండు గర్భిణీ సంధ్యారాణి గొంతు నులిమి కాలితో తన్నాడు. ఈ వ్యవహారానికి సంబంధించి వైసీపీ కార్యకర్త అజయ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకోగా.. మరో కార్యకర్త అంజన్నప్ప పరారీలో ఉన్నాడు.ఇకపై భవిష్యత్తులో మరో మహిళపై ఇటువంటి దాడులకు మరెవరూ పాల్పడకుండా ఉండేలా నిందితుడు అజయ్ దేవాను కదిరి పట్టణం నడిబొడ్డున పోలీసులు ఊరేగించారు. కదిరి పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ నుండి రూరల్ పోలీస్ స్టేషన్ వరకు ఊరేగించారు. మహిళ గర్భంలోని శిశువును చంపాలని ఉద్దేశంతోనే వైసీపీ కార్యకర్తలు దాడులు చేశారని పోలీసులు తెలిపారు. టపాసులు పక్కకు వెళ్లి కాల్చుకోవాలని సూచించిన మహిళపై వైసీపీ కార్యకర్తలు అజయ్, అంజినప్పలు దాడి చేశారని చెప్పారు.జగన్ పుట్టినరోజు సందర్భంగా ఓ గర్భిణి పట్ల దారుణంగా ప్రవర్తించిన వైసీపీ కార్యకర్తకు పోలీసులు తగిన బుద్ధి చెప్పారు. వైసీపీ కార్యకర్త అజయ్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు.అజయ్ దేవాను అరెస్టు చేసిని పోలీసులు రిమాండ్‌కు తరలించారు. పరారీలో ఉన్న వైసీపీ కార్యకర్త అంజనప్ప కోసం కదిరి పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. గర్భిణీ స్త్రీపై దాడికి పాల్పడిన వైసీపీ కార్యకర్త అజయ్‌పై పోలీసుల వ్యవహరించిన తీరు పట్ల సర్వత్ర హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# దేశ అంతర్గత భద్రత సవాళ్లకు దీటైన జవాబులు

**ఢిల్లీ :** 2025 సంవత్సరంలో ఉగ్రవాద పిశాచాల నుంచి భారత్ పెనుసవాళ్లను ఎదుర్కొంది. దేశంలో అలజడిని, అస్థిరతను, అశాంతిని సృష్టించేందుకు, పర్యాటకాన్ని దెబ్బతీసేందుకు పాక్ ప్రేరేపిత ఉగ్రవాద శక్తులు యత్నించాయి. ఏప్రిల్ 22న కశ్మీరులోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిని, నవంబరు 10న దిల్లీలోని ఎర్రకోట సమీపంలో జరిగిన బ్లాస్ట్‌ను, నవంబరు 14న కశ్మీరులోని శ్రీనగర్‌లో జరిగిన ఎటాక్‌ను ఈ కోణంలోనే చూడాల్సి ఉంటుంది. దిల్లీలో బ్లాస్ట్‌కు పథక రచన చేసిన ఉగ్రవాదుల్లో ఉన్నత విద్యావంతులు, వైట్ కాలర్ పనులు చేసేవారు ఉండటం కలకలం రేపింది. ఈనేపథ్యంలో ఓ వైపు 'ఆపరేషన్ సిందూర్'తో పాక్ ఉగ్రవాద శక్తులపై ఉక్కుపాదాన్ని మోపుతూనే, మరోవైపు మావోయిజాన్ని నిర్మూలించే దిశగా భారత్ వడివడిగా అడుగులు వేసింది. ఈక్రమంలో పలువురు మావోయిస్టు దిగ్గజ నేతలు, పెద్దసంఖ్యలో మావోయిస్టు పార్టీ సభ్యులు సరెండర్ అయ్యారు. భారత ఆర్థిక వ్యవస్థ ప్రగతి ప్రయాణాన్ని ప్రభావితం చేసిన ఈ ఘటనల కీలక వివరాలతో ఈటీవీ భారత్ '2025 – ఇయర్ ఎండర్' మీకోసం2025 ఏప్రిల్ 22 : పహల్గాం ఉగ్రదాడిజమ్ముకశ్మీరులోని బైసరన్ లోయను 'మినీ స్విట్జర్లాండ్' అని పిలుస్తారు. ఈ లోయలోని పహల్గాం ప్రాంతం ప్రముఖ టూరిస్ట్ స్పాట్. నిత్యం అక్కడికి ఎంతోమంది పర్యటకులు వెళుతుంటారు. ఈ ఏడాది ఏప్రిల్ 22న దట్టమైన అటవీ మార్గం మీదుగా పహల్గాంలోకి దాదాపు నలుగురు నుంచి ఏడుగురు పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులు చొరబడ్డారు. వారంతా భారత ఆర్మీ యూనిఫామ్ ధరించి వచ్చారు. జమ్ముకశ్మీరులోని దాదాపు 15 మంది స్థానికుల నుంచి వీరికి వివిధ రకాల సహాయ సహకారాలు అందాయి. ఉగ్రవాదులు అటవీ మార్గంలో పహల్గాంకు వచ్చే క్రమంలో కశ్మీరుకు చెందిన పర్వేజ్ అహ్మద్ జోథర్, బషీర్ అహ్మద్ జోథర్ వసతి, ఆహార ఏర్పాట్లు చేశారు. కశ్మీర్ వాస్తవ్యుడైన మహ్మద్ యూసుఫ్ కటారియా ఉగ్రవాదులు భారత ఆర్మీకి దొరకకుండా బైసరన్ లోయలోని అడ్డదారుల




మీదుగా పహల్గాం దాకా తీసుకెళ్లాడు. ఈ ఉగ్రదాడి ప్లానింగ్ తయారీలో కశ్మీరుకు చెందిన ఆదిల్ హుస్సేన్ థోకర్, అహ్సన్ కీలక పాత్ర పోషించారు.మతం, కలిమా, సున్నతి అడిగి మరీ చివరకు ఏప్రిల్ 22న మధ్యాహ్నం 2:45 గంటలకు పహల్గాంలో ఉగ్రదాడి జరిగింది. ఆర్మీ దుస్తుల్లో వచ్చిన ఉగ్రవాదులు, పర్యటకులపై విచక్షణారహితంగా కాల్పులు జరిపారు. పర్యటకుల పేర్లు, మతం అడిగి మరీ ఫైరింగ్ చేశారు. ఇస్లామిక్ కలిమా చదవాలని టూరిస్టులను బలవంతపెట్టారు. సున్నతి చేయించుకున్నారో లేదో చూడటానికి పురుషులను ప్యాంట్లు విప్పమన్నారు. సున్నతి లేని పురుషులను పాయింట్ బ్లాంక్ రేంజులో కాల్చి చంపారు. ఈ రక్తపాతాన్ని ఉగ్రవాదులు తమ బాడీ కెమెరాలతో రికార్డ్ చేశారు. పర్యటకులు ఉన్న ప్రదేశానికి చుట్టూ ఏడు అడుగుల కంచె ఉంది. ఆ కంచెను మూసివేసి పర్యటకులు అక్కడి నుంచి పారిపోకుండా ఉగ్రవాదులు అడ్డుకున్నారు. అక్కడే ఉన్న స్థానికుడు(పహల్గాం వాసి) సయ్యద్ ఆదిల్ హుస్సేన్ షా ఉగ్రవాదులతో వీరోచితంగా పోరాడాడు. వాళ్లను అడ్డుకొని, పర్యాటకుల ప్రాణాలను కాపాడేందుకు యత్నించాడు. అయితే అతడిని ఉగ్రవాదులు దారుణంగా హత్య చేశారు. ఈ ఉగ్ర దాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయారు. వీరిలో 25 మంది భారతీయులు, ఒకరు నేపాల్ వాసి. మృతులలో ఇండియన్ నేవీ ఆఫీసర్, ఇంటెలిజెన్స్ బ్యూరో అధికారి, ఇండియన్ ఎయిర్ ఫోర్స్ ఆఫీసర్ కూడా ఉన్నారు. శాటిలైట్ ఫోన్ ఆన్ చేసి దొరికిపోయారు పహల్గాంలో ఉగ్రదాడికి పాల్పడిన అనంతరం ఉగ్రవాదులు పీర్ పంజాల్ పర్వతశ్రేణుల మీదుగా జమ్ముకశ్మీరులోని శ్రీనగర్ పరిధిలో ఉన్న దచిగాం అడవుల్లోకి పారిపోయారు. ఉగ్రవాదులను పట్టుకునేందుకు భారత సైన్యం 'ఆపరేషన్ మహాదేవ్'ను నిర్వహించింది. పహల్గాం చుట్టూ ఉన్న అడవుల్లో ముమ్మరంగా సెర్చ్ ఆపరేషన్‌ను నిర్వహించింది. ఈక్రమంలో శ్రీనగర్ శివారులోని హర్వాన్ – దచిగాం అడవుల నుంచి అనుమానాస్పద కమ్యూనికేషన్ సిగ్నల్స్ విడుదల కావడాన్ని మే 22న భారత భద్రతా సంస్థలు గుర్తించాయి. కానీ కచ్చితమైన లొకేషన్ ట్రాక్ కాలేదు. అయితే జులై 26న ఆ అడవుల్లోని ఉగ్రవాదులు హువావీ శాటిలైట్ ఫోన్, టీ82 అల్ట్రాసెట్ కమ్యూనికేషన్ డివైజ్‌లను ఆన్ చేశారు. ఆ వెంటనే భారత భద్రతా బలగాలకు చెందిన సెన్సర్లకు కచ్చితమైన లొకేషన్ దొరికిపోయింది. 2025 జులై 28న తొలుత ఒక డ్రోన్‌ను ఆ లొకేషన్‌పైకి పంపారు. అది అక్కడి ఫొటోలు, వీడియోలను తీసి పంపింది. తద్వారా ఆ లొకేషన్‌లోనే ఉగ్రవాదులు దాక్కున్నట్లు నిర్ధారణ అయింది. ఆ వెంటనే భద్రతా బలగాలు హర్వాన్ – దచిగాం అడవుల్లోని నిర్దిష్ట లొకేషన్‌కు చేరుకొని సులేమాన్, హంజా ఆఫ్ఘని, జిబ్రాన్‌లను ఎన్‌కౌంటర్ చేశాయి. వీరు పహల్గాం ఉగ్రదాడిలో పాల్గొన్నారని నిర్ధారించారు. ఆ అడవుల్లో నివసించే పలు గిరిజన తెగల ప్రజలు అందించిన సమాచారం కూడా ఈ ఆపరేషన్ సక్సెస్‌కు ప్రధాన కారణమైంది.

## అస్సాంలో నిరసన హింసాత్మకం
## వెస్ట్ కర్బి ఆంగ్లాంగ్ జిల్లాలో సెక్షన్ 163



**గౌహతి:** అస్సాం(రాష్ట్రంలోని పశ్చిమ కర్బి ఆంగ్లాంగ్ జిల్లాలో భారతీయ న్యాయ సంహిత చట్టంలోని సెక్షన్ 163 కింద ఆంక్షలు విధించారు. శాంతి, భద్రతల నేపథ్యంలో ఆ ఆంక్షలు అమలు చేస్తున్నారు. జిల్లా మెజిస్ట్రేట్ నిరోలా పాంగ్‌చోపీ ఆ నిషేధ ఆజ్ఞలు జారీ చేశారు. డిసెంబర్ 22వ తేదీ నుంచి జిల్లాలో సెక్షన్ 163 కింద ఆంక్షలు అమలు అవుతున్నట్లు చెప్పారు. మత, వర్గ విద్వేషాలకు తావుఇవ్వకుండా ఉండే రీతిలో, ప్రజా ప్రాపర్టీకి ధ్వంసం కలగకుండా చూసేందుకు ఆ బృందానికి నోటీసులు ఇచ్చినట్లు తెలుస్తోంది.కర్బి ఆంగ్లాంగ్ జిల్లాలో సోమవారం జరిగిన నిరసన ప్రదర్శనపై పోలీసులు ఫైరింగ్ చేపట్టారు. ఆ కాల్పుల్లో నలుగురు గాయపడ్డారు. గ్రేజింగ్ రిజర్వ్ ల్యాండ్‌లో ఆక్రమణలను అడ్డుకుంటూ నిరసనకారులు ఆందోళన చేపట్టారు. వారిని చెదరగొట్టే సమయంలో పోలీసులు కూడా గాయపడ్డారు. కర్బి ఆంగ్లాంగ్ ఆటానమస్ కౌన్సిల్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ తులీరామ్ రోహంగాంగ్ ఇంటికి నిరసనకారులు నిప్పుపెట్టడంతో డొంకమోకంలో పరిస్థితి అదుపు తప్పింది.అయితే ఇండ్లల్లో చెలరేగిన మంటల్ని అగ్నిమాపక సిబ్బంది ఆర్పేసింది. 12 రోజులు జరుగుతున్న ఆమరణ దీక్షను చెదరగొట్టే క్రమంలో తొలుత ఖేరోనిలో విధ్వంసం జరిగింది. ప్రొఫెషనల్ గ్రేజింగ్ రిజర్వ్(పీజీఆర్), విలేజ్ గ్రేజింగ్ రిజర్వ్(వీజీఆర్) భూముల ఆక్రమణను అడ్డుకోవాలని కోరుతూ నిరసనకారులు డిమాండ్ చేశారు.

# ఢిల్లీలో బంగ్లాదేశ్ హైకమిషన్ వద్ద ఉద్రిక్తత

**ఢిల్లీ :** నాలుగు రోజుల కిందట హిందూ వ్యక్తి దీపు చంద్ర దాస్ హత్యను ఖండిస్తూ దేశ రాజధాని ఢిల్లీలోని బంగ్లాదేశ్ హైకమిషన్ ఎదుట విశ్వ హిందూ పరిషత్ సహా హిందూ సంఘాలు మంగళవారం ఉదయం భారీ నిరసన చేపట్టాయి. ఈ సందర్భంగా బారికేడ్లను తోసుకుంటూ ఆందోళనకారులు లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించగా.. పోలీసులు వారిని అడ్డుకు న్నారు. దీంతో నిరసనకారులు, పోలీసుల మధ్య ఘర్షణకు దారితీసింది. వీహెచ్‌పీ ఆందోళనకు పిలుపునివ్వడంతో బంగ్లాదేశ్ హైకమిషన్ వద్ద ముందుస్తుగానే భారీ భద్రతను కల్పించారు. పోలీసులు, పారామిలటరీ బలగాలను అక్కడ మోహరించారు. బంగ్లాదేశ్‌లో మైనార్టీలపై జరుగుతోన్న దాడులు, హింసకు వ్యతిరేకంగా హిందూ జాగరణ్ మంచ్, విశ్వహిందూ పరిషత్‌లు ఆ దేశ వీసా అప్లికేషన్ సెంటర్ వద్ద సోమవారం నిరసనలు చేపట్టారు. రెండు అంచెల్లో బారికేడ్లను ధ్వంసం చేసి లోపలికి చొచ్చుకెళ్లే ప్రయత్నం చేశారు. ముందుగానే అప్రమత్తమైన భద్రతా బలగాలు ఎటువంటి అవాంఛనీయ ఘటన చోటుచేసుకుంటూ చర్యలు తీసుకున్నాయి.ఇదిలా ఉండగా, బంగ్లాదేశ్‌లోని ఇండియన్ హై కమిషనర్ ప్రణయ్ వర్మకు బంగ్లాదేశ్ విదేశీ వ్యవహారాల శాఖ సమన్లు జారీచేసినట్టు మీడియా నివేదించింది. గతేడాది రిజర్వేషన్ల వ్యతిరేక ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన విద్యార్థి



నాయకుడు షరీఫ్ ఉస్మాన్ హడీ గతవారం జరిగిన కాల్పుల్లో చనిపోయిన తర్వాత బంగ్లాదేశ్‌లో మళ్లీ హింస ప్రజ్వరిల్లింది. పెద్ద సంఖ్యలో రోడ్లపైకి వచ్చిన ఇస్లామిక్ వేర్పాటువాదులు విధ్వంసానికి పాల్పడ్డారు. భారత హైకమిషన్, కాన్సులేట్స్ సహా హిందూ మైనార్టీలను లక్ష్యంగా చేసుకున్నారు. ఉద్రిక్తతల నేపథ్యంలో ఇరు దేశాలూ తాత్కాలికంగా వీసా ప్రక్రియను నిలిపివేశాయి.బంగ్లాదేశ్‌లో మైనార్టీలపై జరుగుతోన్న దాడులు, మత ప్రదేశాలు, ఆలయాల విధ్వంసం ఆందోళనకు గురిచేస్తున్నాయి. ఈ క్రమంలోనే ఓ గార్మెంట్ ఫ్యాక్టరీలో పనిచేసే దీపు చంద్ర దాస్ మహమ్మద్ ప్రవక్తను అవమానించాడనే ఆరోపణలతో దాడిచేసి కొట్టి చంపారు. అనంతరం జాతీయ రహదారిపైకి ఈడ్చుకొచ్చి మధ్యలో ఉన్న చెట్టు వేలాడదీసి నిప్పంటించారు. ఈ అమానవీయ ఘటనను అడ్డుకోడానికి పోలీసులు సహా ఏ ఒక్కరూ ప్రయత్నించలేదు. అతడు దైవదూషణ చేశాడనడానికి ఎటువంటి ఆధారాలు లేవని తర్వాత పోలీసులు ప్రకటించారు. అక్కడ జరుగుతోన్న పరిణామాలు, మైనార్టీల భద్రత, దౌత్య ఆందోళన వ్యక్తం చేసిన భారత్.. అదే సమయంలో ఢాకా నుంచి వస్తోన్న తప్పుదోవ పట్టించే కథనాలను తిరస్కరిం చింది.ఢిల్లీ ఆందోళనలో సర్వ భారతీయ హిందీ బెంగాలీ సంగతన్, వీహెచ్‌పీ, బజరంగ్ దళ్ సభ్యులు పాల్గొన్నారు. దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ సౌత్ క్యాంపస్ మెట్రో స్టేషన్ వద్ద.. బంగ్లాదేశ్‌లో హిందువులు, వారి భద్రతపై నినాదాలు చేశారు. 'భారత్ మాతా కీ జై', 'యూనస్ సర్కారు హోష్ మే ఆవో', 'హిందూ హత్యలు బంద్ కరో' అంటూ నినదించారు.

## బంగ్లాదేశ్ లో సకాలంలోనే ఎన్నికలు



**బంగ్లాదేశ్ :** ఇంఖిలాబ్ మంచ్ అధికార ప్రతినిధి ఉస్మాన్ హాదీ పై హత్య దరిమిలా బంగ్లాదేశ్ లో మరోసారి హింస చెలరేగిన విషయం తెలిసిందే. వేల సంఖ్యలో ప్రజలు వీధుల్లోకి వచ్చి నిరసన వ్యక్తం చేస్తున్నారు. దీంతో బంగ్లాలో అశాంతి నెలకొంది. ఈ నిరసనల వేళ బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వాధినేత మహమ్మద్ యూనస్ కీలక ప్రకటన చేశారు. బంగ్లాదేశ్‌లో ఎన్నికలు సకాలంలో జరుగుతాయని తెలిపారు. ఈ విషయాన్ని భారత్‌లోని అమెరికా దౌత్యవేత్త సెర్గియో గోర్ కు తెలియజేశారు.సెర్గియో గోర్‌తో యూనస్ ఫోన్‌లో సంభాషించారు. వచ్చే ఏడాది ఫిబ్రవరి 12న సార్వత్రిక ఎన్నికలు నిర్వహించాలనే తన నిబద్ధతను యూనస్ ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు. మాజీ ప్రధాని షేక్ హసీనా పాలన గురించి ప్రస్తావిస్తూ.. నిరంకుశ పాలన సమయంలో దొంగలించిన తమ ఓటుహక్కును వినియోగించుకోవాలని దేశ ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నా రని యూనస్ వ్యాఖ్యానించారు.'హసీనా మద్దతుదారులు ఎన్నికల ప్రక్రియకు అంతరాయం కలిగించేందుకు మిలియన్ల డాలర్లు ఖర్చు చేస్తున్నారు. దేశం విడిచి పారిపోయిన వారు హింసను ప్రేరేపిస్తున్నారు. ఎలాంటి సవాళ్లనైనా ఎదుర్కొనేందుకు ప్రభుత్వం పూర్తిగా సిద్ధంగా ఉంది. ఎన్నికలకు 50 రోజుల సమయం ఉంది. స్వేచ్ఛగా, న్యాయంగా, శాంతియుతంగా ఎన్నికలు నిర్వహించాలనుకుంటున్నాము' అని సెర్గియోతో యూనస్ అన్నారు.

# రాహుల్ ది భారత్ బద్‌నామ్ యాత్ర

**న్యూ ఢిల్లీ :** కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ జర్మనీ రాజధాని బెర్లిన్‌లో కేంద్ర ప్రభుత్వంపై చేసిన వ్యాఖ్యలు దేశ రాజకీయాల్లో తీవ్ర దుమారాన్ని రేపాయి. హర్టీ స్కూల్‌లో జరిగిన కార్యక్రమంలో మాట్లాడిన రాహుల్ గాంధీ, భారత ప్రజాస్వా మ్యం, రాజ్యాంగం, స్వతంత్ర సంస్థలపై బీజేపీ ప్రభుత్వం దాడి చేస్తోందని ఆరోపించారు. ఈడీ, సీబీఐ, ఎన్నికల కమిషన్ వంటి సంస్థలను రాజకీయ ఆయుధాలుగా వాడుకుంటోందని విమర్శిం చారు.'సంస్థల స్వాధీనం–రాజ్యాంగానికి ముప్పు'భారత్‌లో సంస్థలన్నీ బీజేపీ ఆధీనంలోకి వెళ్తున్నాయని రాహుల్ గాంధీ ఆరోపించారు. రాజ్యాంగంలోని సమానత్వ సూత్రాలను నిర్వీర్యం చేసే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. ముఖ్యంగా ఈడీ, సీబీఐలు ప్రతిపక్ష నేతలపై మాత్రమే కేసులు పెడుతు న్నాయని, అధికార పార్టీ నేతలపై మాత్రం చర్యలు తీసుకోకవడం లేదని విమర్శించారు. వ్యాపారులు కాంగ్రెస్‌కు మద్దతిస్తే ెదిరింపులు ఎదుర్కోవాల్సి వస్తోందని తెలిపారు.'వోట్ థెఫ్ట్ జరిగింది' అంటూ సంచలన వ్యాఖ్యలు వివిధ రాష్ట్రాల ఎన్నికల్లో ఓటు చోరీ జరిగిందని రాహుల్ గాంధీ మరోసారి ఆరోపించారు. హరియాణా ఎన్నికల్లో తాము గెలిచామని, మహారాష్ట్ర ఎన్నికలు న్యాయంగా జరగలేదని పేర్కొన్నారు. ఓటర్ల జాబితాలో ఒకే వ్యక్తి పేరు పలుమార్లు





నమోదైనట్లు ఆధారాలు చూపించినా ఎన్నికల కమిషన్ స్పందించలేదన్నారు. హరియాణాలో ఒక బ్రెజిలియన్ మహిళ పేరు 22 సార్లు ఓటర్ల జాబితాలో ఉందని ఉదాహరణగా పేర్కొన్నారు.విదేశాల్లో భారత్ ప్రతిష్ఠను దిగజారుస్తున్నారని బీజేపీ విమర్శరాహుల్ వ్యాఖ్యలపై బీజేపీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. బీజేపీ జాతీయ ప్రతినిధి షెహజాద్ పూనావాలా మాట్లాడుతూ, విదేశీ పర్యటనలు అంటే భారత్‌ను విమర్శించడం రాహుల్ గాంధీకి అలవాటుగా మారిందన్నారు. భారత్‌ను అవమానించడం, చైనాకు పరోక్షంగా మద్దతివ్వడం కాంగ్రెస్ నేతల స్వభావమని ఆరోపించారు. భారత వ్యతిరేక శక్తులతో చేతులు కలిపి దేశానికి మండిపడ్డారు.మోడ్రన్ డే గెబ్బెల్స్ అంటూ సీఆర్ కేశవన్ ఘాటు వ్యాఖ్యలు బీజేపీ జాతీయ ప్రతినిధి సీఆర్ కేశవన్ మరింత తీవ్రంగా స్పందించారు. రాహుల్ గాంధీని 'మోడ్రన్ డే గెబ్బె ల్స్'గా అభివర్ణించిన ఆయన, భారత్‌ను అంతర్జాతీయంగా దూషించడం రాహుల్ లక్ష్యమన్నారు. జార్జ్ సోరోస్ మాటలను అనుకరిస్తూ దేశాన్ని అస్థిరపరిచే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. రాహుల్‌ను లీడర్ ఆఫ్ ప్రొపగాండ్ దాగా పేర్కొన్న ఆయన, విదేశీ పర్యటనలను 'భారత్ బద్‌నామ్ యాత్ర'గా ఎద్దేవా చేశారు. ప్రతిపక్ష నేత కాదు– దేశ వ్యతిరేక నేత: శోభా కరంద్లాజేకేంద్ర మంత్రి, బీజేపీ నేత శోభా కరంద్లాజే కూడా రాహుల్ గాంధీపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఆయన ప్రతిపక్ష నేత కాదని, దేశ వ్యతిరేక నేత అని విమర్శించారు. విదేశాలకు వెళ్లి భారత్‌పై విమర్శలు చేయడం ద్వారా ఏమి సాధించాలని చూస్తున్నారని ప్రశ్నించారు. ఓ పార్టీకి అగ్రనేతగా ఉన్నప్పటికీ ఇంకా చిన్నపిల్లాడిలా ప్రవర్తిస్తున్నారని మండిపడ్డారు.

## మదర్సా టీచర్లకు పోలీసు చర్యల నుంచి రక్షణ ఇచ్చే బిల్లు రద్దు




**ఆంధ్రజ్యోతి, డిసెంబర్ 23:** ఉత్తర్ ప్రదేశ్‌లో యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం ఒక కీలక నిర్ణయం తీసుకుంది. సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ హయాంలో (2016లో) తీసుకొచ్చిన మదర్సా టీచర్లకు పోలీసు చర్యల నుంచి రక్షణ ఇచ్చే బిల్లు రద్దు చేసింది.సదరు బిల్లు ప్రకారం, మదర్సా ఉపాధ్యాయులు లేదా సిబ్బందిపై ఎలాంటి అక్రమాలు (ఆర్థిక లోపాలు లేదా ఇతర నేరాలు) వెలుగు లోకి వచ్చినా, పోలీసులు నేరుగా చర్యలు తీసుకోలేకపోయేవారు. ప్రత్యేక అనుమతులు అవసరమయ్యేవి. అఖిలేష్ యాదవ్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తీసుకొచ్చిన సదరు చట్టం వారికి ఒక రకమైన రక్షణ కల్పించేది.ఇప్పుడు ఈ బిల్లు రద్దుతో, మదర్సా సిబ్బందిపై ఎలాంటి ఫిర్యాదు లేదా ఆధారాలు ఉంటే పోలీసు నేరుగా దర్యాప్తు చేసి చర్యలు తీసుకోవచ్చు. యోగి ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని 'కాన్ సే ఉపర్ కోఈ వర్గ్ నహీ' (చట్టానికి ఎవరూ అతీతం కాదు) అనే సూత్రంతో సమర్థించింది.ఈ మార్పు మదర్సాల్లో పారదర్శకత, జవాబుదారీతనాన్ని పెంచుతుందని ప్రభుత్వం అభిప్రాయపడుతోంది. ఇది మదర్సా విద్యావ్యవస్థలో జరిగే అక్రమాలను అరికట్టడానికి సహాయపడుతుందని యోగి ప్రభుత్వం భావిస్తోంది.

## బంగ్లా దౌత్య కార్యాలయాలపై దాడులు
## భారత హైకమిషనర్‌కు సమన్లు జారీ




**బంగ్లాదేశ్ :** బంగ్లాదేశ్ లో హిందువులపై దాడులను ఖండిస్తూ విశ్వహిందూ పరిషత్ దిల్లీలో భారీ నిరసన చేపట్టింది. బంగ్లాదేశ్ హైకమిషనర్ కార్యాలయం వద్దకు పెద్దఎత్తున తరలివచ్చిన కార్యకర్తలు, బంగ్లాదేశ్‌లో తాత్కాలిక ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్లకార్డులు చేతపట్టి బారికేడ్లు తోసుకుంటూ కార్యాలయం లోపలికి వెళ్లేందుకు శ్రేణులు యత్నించాయి. వారిని పోలీసులు నిలువరిస్తున్నారు. ఈ క్రమంలో తీవ్ర ఉద్రిక్తత తలెత్తింది.మరోవైపు భారత్?లోని దిల్లీ, సిలిగుడిలో ఉన్న తమ దౌత్య కార్యాలయాలపై దాడులను నిరసిస్తూ భారత హైకమిషనర్?కు బంగ్లాదేశ్ విదేశాంగ శాఖ సమన్లు జారీ చేసింది. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసింది. దౌత్య కార్యాలయాలపై దాడులు, బెదిరింపులను బంగ్లాదేశ్ తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొంది. దీన్ని దౌత్య సిబ్బంది భద్రతకు ముప్పుగానే కాకుండా, ఇరు దేశాల పరస్పర గౌరవం, శాంతి, సహనం, విలువలపై దాడిగా పరిగణిస్తామని పేర్కొంది.

# మావోయిస్టులకు రాష్ట్ర ప్రభుత్వం గుడ్ న్యూస్

**భువనేశ్వర్, డిసెంబర్ 23:** లొంగిపోయిన మావోయిస్టులకు పునరావాసం కల్పించడమే కాకుండా.. ప్రభుత్వం తరపున అందిస్తున్న ఆర్థిక సాయాన్ని మరింత పెంచుతామంటూ ఒడిశా ప్రభుత్వం చేసిన ప్రకటన సత్ఫలితాలను ఇస్తుంది. ఈ ప్రకటన చేసిన కొన్ని గంటలకే ప్రభుత్వం ఎదుట 22 మంది మావోయిస్టులు లొంగిపోయారు. మంగళవారం మల్కాన్‌గిరి జిల్లాలో ఈ ఘటన చోటు చేసుకుంది. వీరిందరిపై రూ1.89 కోట్ల రివార్డు ఉందని పోలీసులు తెలిపారు. లొంగిపోయిన మావోయిస్టుల వివరాలను డీజీపీ వై బి. ఖురానియా వెల్లడిస్తారని పేర్కొన్నారు. ఇంత మంది లొంగిపోవడం.. ఈ ఏడాదిలో ఇదే తొలిసారని వివరించారు. కలాహండి, కంధమాల్, బలంగీర్, మల్కాన్‌గిరి, కోరాపుట్, నబరంగ్‌పూర్, నౌపడా, రాయగడ, బౌధ్ జిల్లాల్లో మావోయిస్టుల ప్రభావం అత్యధికంగా ఉంది. అయితే ఒడిశాలోని కోరాపుట్, మల్కాన్‌గిరి, కలహండి, నబరంగ్‌పూర్, నౌపడా, బలంగీర్ జిల్లాలు.. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రానికి సరిహద్దుగా ఉన్నాయి. ఈ ఆరు జిల్లాల్లో మావోయిస్టుల



ప్రాభవం అధికంగా ఉంది.ఇకలొంగిపోయిన మావోయిస్టులంతా ఏసీఎం, డీసీఎంలే ఉన్నారని వివరించారు. వీరిపై రూ. 5.5 లక్షల నుంచి రూ. 27.5 లక్షల వరకు రివార్డు ఉందన్నారు. రాష్ట్రంలో మావోయిస్టులు లొంగిపోతే.. పొరుగునున్న ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం అందిస్తున్న రివార్డు కంటే 10 శాతం అధికంగా నగదు అందిస్తామని ఒడిశాలోని మోహన్ దాస్ మాంజీ ప్రభుత్వం సోమవారం ప్రకటించింది. ఈ ప్రకటన చేసిన మరునాడే 22 మంది మావోయిస్టులు లొంగిపోయారు. రానున్న రోజుల్లో మరింత మంది మావోయిస్టులు ప్రభుత్వం ఎదుట లొంగిపోయే అవకాశాలు ఉన్నాయని ప్రభుత్వం భావిస్తోంది. 2026, మార్చి నెలాఖరు నాటికి దేశంలో మావోయిస్టులను నిర్మూలిస్తామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. మావోయిస్టుల ప్రాబల్యం అధికంగా ఉన్న ఛత్తీస్‌గఢ్‌లో భద్రతా బలగాలతోపాటు పోలీసులు సంయుక్తంగా కూంబింగ్ నిర్వహించారు.. నిర్వహిస్తున్నారు. దాంతో వరుస ఎన్‌కౌంటర్లు చోటు చేసుకుని.. వందలాది మంది మావోయిస్టులు మరణించారు. భారీగా మావోయిస్టులను అరెస్ట్ చేశారు.ఇక వేలాది మంది మావోయిస్టులు.. మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, జార?ండ్ ప్రభుత్వాల ఎదుట లొంగిపోయారు. తాజాగా ఒడిశా రాష్ట్రంలో సైతం భారీగా మావోయిస్టులు ప్రభుత్వం ఎదుట లొంగిపోయారు. అదీకాక స్రవంతిలో కలవడం ద్వారా దేశాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని మావోయిస్టులు కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే.

TGTEL/25/A3750 ... నిజమే ...
నిజాయితీ
https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక



# పేదరిక నిర్మూలనపై దొంగ లెక్కలు !

భారతదేశంలో పేదరిక నిర్మూలన అన్నది కేవలం కాగితాలకే పరిమితం అవుతోంది. పేదలు ఉంటేనే రాజకీయ నాయకుల మనుగడ సాధ్యం అవుతుంది. పేల పేరుతో దుబారా చేయడం సులువవువతుంది. అనేక పథకాలను ప్రకటిచడం, డబ్బులను దుబారా చేయడం, ఓట్లను దండుకోవడం అన్న ప్రక్రియ నిరంతరంగా సాగాలి. అందుకే పేదల పేరుతో నిత్యం ఏదో ఓ కార్యక్రమం సాగుతూనే ఉంటుంది. ఇటీవల ఉపాధి హామీ పథకం పేరు మారింది. దీంతో అన్నిపార్టీలు గగ్గోలు పెడుతున్నాయి. మహాత్మాగాంధీ పేరు తొలగిండంపై ఆందోళనలకు దిగాయి. లెఫ్ట్ పార్టీలు కూడా ఇందులో పాలుపంచుకోవడం దారుణం. పేరులో ఏముందున్న జ్ఞానం లేకుండా గగ్గోలు పెడుతున్నారు. ఉపాధిహామీతో అసలు కూలీలకు కరువు వచ్చింది. ప్రభుత్వ ధనం వృథా అవుతోంది. వ్యవసాయ పనులు జరగడం లేదన్నది ప్రధాన ఆరోపణ. అయితే ఈ పథకం కింద గ్రామస్థాయిలో నిర్మాణాత్మక పనులేవీ ఇప్పటి వరకు జరగలేదు. కేవలం మట్టి ఎత్తిపోయడం తప్ప. దీనికోసం వేలకోట్లు తగలేశారు. ఇకపోతే కోట్లాదిమందిని పేదరికం నుంచి బయటపడేశామని, కోట్ల మందికి ఇళ్లు కట్టించామని కేంద్రం చెబుతోంది. ఇంత జరిగితే పేదరికం లేకుండా పోవాలి. అలాంటప్పుడు ఉచిత బియ్యం, ఉచిత ఇల్లు, ఉచిత కరెంట్, ఉచిత గ్యాస్ వంటి పథకాలు అసవరం లేదు. ఓ వపు పేదరిక నిర్మాలన జరిగిందని చెబుతూనే..మరోవైపు పేదల పేరుతో పథకాల దందా సాగుతోంది. ఇది పాలకుల ద్వంద్వ విధానాలకు నిదర్శనం. పేదలు ఉంటేనే ఓట్లు రాలుతాయని వారికి తెలుసు. భారత్‌లో పేదలు జనాభాలో 5.25 శాతం మాత్రమే ఉన్నారంటూ ప్రపంచబ్యాంక్ ప్రకటించింది. తలసరి రోజు ఖర్చు రూ.62గా నిర్దారించి అంతకన్నా తక్కువ ఆదాయం వస్తున్నవారు 5.25 శాతం మాత్రమే ఉన్నారని ప్రకటించింది. ఇక నీతి ఆయోగ్ 2022-23 నాటికి దేశంలో 5 శాతం మాత్రమే నిరుపేదలు



ఉన్నట్టు ప్రకటించింది. గ్రామాల్లో రూ.57, పట్టణాల్లో రూ.69 చొప్పున రోజుకు తలసరి ఆదాయం గనుక వస్తే వారంతా నిరుపేదలు కానట్టే లెక్కించింది. పేదరిక స్థాయి నిర్దారించేటప్పుడు ఆ సొమ్ముతో రోజువారీ ఆహారపు అవసరాలతోబాటు వైద్యానికి, దుస్తులు వగైరాలకు, రవాణాకు, అద్దెకు కూడా చెల్లించగలిగేలా ఉండాలి. ఇప్పుడు నిర్ణయించిన స్థాయిలో బతకాలంటే వాళ్ళు ఇల్లూ వాకిలీ లేని బిచ్చగాళ్ళుగా మాత్రమే మిగులుతారు. ఈ లెక్కన చూస్తే మరో ఏడాది నాటికి ఇండియాలో నిరుపేదలు అనేవారే లేరంటూ ప్రభుత్వం ప్రకటించవచ్చు. పెరుగుతున్న విద్య, వైద్యపు ఖర్చులతో కోట్లాదిమంది అదనంగా పేదరికంలోకి అనునిత్యమూ దిగజారిపోతూ వుంటే, కనీస పౌష్టికాహార లోపం వారిని జీవచ్ఛవాలుగా చేస్తూ వుంటే, మరోపక్క ప్రపంచబ్యాంక్ తన తప్పుడు లెక్కలతో నిరుపేదలు తగ్గిపోయారంటూ ప్రకటిస్తూ వారిని అవహేళన చేస్తూనే వుంది. ఎందుకంటే ఇంత తక్కువ స్థాయిలో బతకలేక ఆ నిరుపేదలంతా అప్పటికి చచ్చివూరుకుంటారు. కనీస పౌష్టికాహార స్థాయిని బట్టి పేదరికపు స్థాయిని గనుక నిర్ణయిస్తే అది ప్రభుత్వం నిర్ణయించినదానికి మూడు రెట్లయినా ఉంటుంది. ఆ స్థాయికి దిగువన ఇప్పుడు 65 శాతం ప్రజలు పడిపోయారు. నజానికి ఇప్పుడున్న పరిస్థితుల్లో ధరల దాడి వల్ల ఉన్నవారు కూడా పేదలుగా మారే ప్రరమాదం ఏర్పడింది. దీనిపై ప్రభుత్వాలు దృష్టి పెట్టడం లేదు. ప్రపంచ బ్యాంక్ లెక్కలు ఎందుకు పనికిరానివిగా గుర్తించాలి. పేదరిక నిర్మూలన అంటే కూడు,గూడు, గుడ్డ ఉంటేనే చాలదు. బతకడానికి పని ఉండాలి. పనిచేసుకుంటే కుటుంబాన్ని పోషించుకోగలగాలి. ఇవేవీ లెక్కల్లోకి తీసుకోవడం లేదు. ఇలాంటి పరిస్థితులను కల్పించేందుకు ప్రభుత్వాలు తీసుకుంటున్న చర్యలు కూడా లేవు. పేదరికం నుంచి బైట పడడానికి నిర్దిష్టమైన చర్యలను తీసుకోవడం మొదలుపెట్టాలి. దుర్భర దారిద్య్రంలో బతుకుతున్నవారిని గుర్తించి వారికి తగు విధంగా పునరావాసానికి సహాయం అందించడంలో ముందుకు సాగాలి. కుటుంబాలను గుర్తించేందుకు గ్రామాల వారీగా లెక్కలు తీయాలిచ ప్రపంచబ్యాంక్ మాత్రం ఇటువంటిదేమీ చేయడం లేదు. నిరుపేదరికపు స్థాయిని అమెరికన్ డాలర్లలో రోజుకు 3 డాలర్లుగా నిర్ధారించింది. ఆ ప్రకారం చూస్తే ఇప్పుడు డాలరు-రూపాయి మారకపు విలువ ప్రకారం పేదరికపు స్థాయి రూ.270గా ఉండాలి. కాని వాస్తవ మారకపు రేటు ప్రకారం కాకుండా అందులో 0.28 శాతం రేటు ప్రకారం మాత్రమే లెక్కిస్తోంది! ఇక్కడి అధికారిక పేదరిక స్థాయికి దగ్గరగా ఉండేట్టు వాస్తవ మారకపు రేటును సవరిస్తోంది! ఇలా వివిధ దేశాల్లో అధికారిక లెక్కల్లో పేదరికపు స్థాయిని హీనమైన స్థాయికి దిగజార్చు తున్నారు. ఆ స్థాయిలో ప్రాణాలను నిలబెట్టుకోవడమే అసాధ్యం అన్న వాస్తవాన్ని తెలిసి కూడా లెక్కల కోసం ఇలా చేస్తున్నారని అనుకోవాల్సిందే. చాలా దశాబ్దాలుగా ప్రభుత్వాలు పేదరికపు స్థాయిని లెక్కించే విధానాన్ని అసమగ్రంగా చేపడుతున్నాయి. ఇది ప్రపంచబ్యాంక్ ఆదేశాల మేరకే జరుగుతోందన్నది స్పష్టం. మొట్టమొదట లెక్కించిన కనీస పేదరిక స్థాయి మాత్రమే సరైన పద్ధతిలో సాగింది. తరవాత ధరల సూచీ ఆధారంగా సవరిస్తూ వచ్చారు. అలా సవరించిన తర్వాత ఆ సొమ్ముతో పౌరుడు లేదా ఓ కుటుంబం కనీస పౌష్టికాహారం పొందగలుగుతున్నారా లేదా అన్నది మాత్రం ఎక్కడా పరిశీలించిన పాపాన పోలేదు. పేరికాన్ని లెక్కించే విషయంలో దేశంలో చదువుకున్న వారికీ ఈ ప్రభుత్వం, ప్రపంబ్యాంక్ అనుసరిస్తున్న పద్ధతి ఎంత అర్థరహితమో తెలియదు గనుకనే ప్రభుత్వపు ఆటలు సాగుతున్నాయి. ఇలా ప్రతీసారీ అధికారిక లెక్కలు పేదరిక స్థాయిని అంతకంతకూ తగ్గిస్తూనే వస్తున్నాయి. అది కాస్తా ఇప్పుడు అసందర్భమైన, అర్థం లేని స్థాయికి చేరింది. ప్రభుత్వం నిర్ణయించిన పేదరిక స్థాయి కనీసం ప్రాణాలనైనా నిలబెట్టుకోడానికి కూడా పనికిరాదు. అందుచేత మా దేశంలో నిరుపేదలే లేరు అని చెప్పుకోవడం దౌర్భాగంయం తప్ప మరోటి కాదు. నిజానికి కాలానుగుణంగా కనీస అవసరాలు మారుతూ వుంటాయి. ఆ మార్పును పరిగణనలోకి తీసుకోవాలి. కాని అలా తీసుకోకపోయినప్పటికీ, పాత స్థాయిలోనే అవసరాలు కొనసాగుతున్నాయని అనుకున్నప్పటికీ, వాటిలో వచ్చిన మార్పులనైనా పరిగణనలోకి తీసుకోవాలి. 50 సంవత్సరాల క్రితం విద్య, వైద్యం ప్రభుత్వ వ్యవస్థ ద్వారా అందుతూవుండేవి. అప్పుడు వాటి కోసం చేయవలసిన ఖర్చు నామ మాత్రంగా ఉండేది. ఇప్పుడు ఆ సేవలు ప్రైవేటుపరం అయ్యాయి. వాటి ధరలు శరవేగంగా పెరిగిపోతూ వున్నాయి. ఇటు వైద్యానికి, చదువుకు, అటు ఆహారానికి ఖర్చు సర్దుబాటు చేయడం చాలా కుటుంబాలకు అసాధ్యం అయిపోతోంది. దీని వలన ఎక్కువమంది పేదల పౌష్టికాహార స్థాయి పడిపోతోంది. అంతేగాక, ఇంతవరకూ పేదలుగా పరిగణించబడనివారు కూడా ఇప్పుడు పేదరిక స్థాయికి దిగువకు జారిపోతున్నారు. జాతీయ శాంపిల్ సర్వే గణాంకాల ప్రకారం ఇండియాలో గ్రామాల్లోను, పట్టణాల్లోను తలసరి పౌష్టికాహార లభ్యత చాలా వేగంగా పడిపోయింది. ఇది గమనించకుండా పేదరికం నుంచి విముక్తి పొందారని, పేదరికం తగ్గిందని లెక్కలు వేసుకోవడం ఆత్మహత్యా సదృశ్యం కాగలదు.

# గ్రీన్‌ల్యాండ్‌పై కన్నేసిన ట్రంప్

- జాతీయ భద్రత కోసమేనని కుంటిసాకులు
- ప్రత్యేక దూతగా జెఫ్ లాండ్రీ నియామకంపై డెన్మార్క్ ఆగ్రహం

**వాషింగ్టన్,డిసెంబర్23:** డెన్మార్క్ అధీనంలోని గ్రీన్‌లాండ్ ను కొనుగోలు చేస్తానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇప్పటికే పలుమార్లు ప్రకటించారు. ఈ నేపథ్యంలో తాజాగా లూసియానా గవర్నర్ జెఫ్ లాండ్రీని గ్రీన్ ల్యాండ్‌కు ప్రత్యేక దూతగా నియమించడంపై విమర్శలు వెల్లువెత్తడంతో ట్రంప్ స్పందించారు. అమెరికాకు జాతీయ భద్రత నిమిత్తం గ్రీన్‌లాండ్ కావాలని.. ఖనిజాల కోసం కాదని అన్నారు. ఈ బాధ్యతను నిర్వర్తించడానికే ప్రత్యేక దూతగా జెఫ్ లాండ్రీని నియమించినట్లు తెలిపారు. యూఎస్‌తో పాటు మిత్ర దేశాల ప్రయోజనాల కోసం ఆయన పని చేస్తారన్నారు. గ్రీన్‌లాండ్‌కు జెఫ్ లాండ్రీని రాయబారిగా నియమించడంపై డెన్మార్క్, గ్రీన్‌ల్యాండ్ ఆగ్రహం వ్యక్తం చేశాయి. అమెరికా సహా అన్ని దేశాలతో కలిసి ముందుకు సాగుతామని.. కానీ మా భవితవ్యాన్ని మేమే నిర్ణయించుకుంటామని గ్రీన్‌లాండ్ ప్రధాని ప్రకటించారు. అమెరికాతో సహా ప్రతిఒక్కరూ డెన్మార్క్ రాజ్య ప్రాంతీయ సమగ్రతను గౌరవించాలని డెన్మార్క్ విదేశాంగ మంత్రి పేర్కొన్నారు. డెన్మార్క్‌లో భాగంగా గ్రీన్‌లాండ్ స్వయంప్రతిపత్తి కలిగిన దీవిగా కొనసాగుతోంది. గ్రీన్‌లాండ్‌లో రాగి, లిథియం వంటి ఖనిజాలు పుష్కలంగా ఉన్నాయి. బ్యాటరీలు, ఎలక్ట్రిక్ వాహనాల్లో వీటి వినియోగం ఎక్కువగా ఉండటంతో అమెరికా వాటిపై దృష్టిపెట్టింది. 2016లో అధ్యక్షుడిగా ఉన్న సమయంలోనూ ట్రంప్ గ్రీన్‌లాండ్ కొనుగోలు ప్రతిపాదనను తెరపైకి తెచ్చారు. హ్యారీ ట్రూమాన్ అమెరికా అధ్యక్షుడిగా ఉన్న సమయ ంలోనూ ఆయన ఈ ద్వీపం కొనుగోలుకు



ప్రతిపాదించారు. 100 మిలియన్ డాలర్ల విలువైన బంగా రాన్ని ఇచ్చేందుకు సిద్ధమైనప్పటికీ దానిని డెన్మార్క్ తిరస్కరించింది. గ్రీన్‌లాండ్ అమ్మకానికి లేదని, భవిష్యత్తులోనూ అమ్మే ప్రసక్తే లేదని ఆ దేశ ప్రధాని మ్యూట్ బౌరప్ ఎగిడే ఇటీవల మరోసారి స్పష్టం చేశారు. అయినప్పటికీ అమెరికా తన తీరు మార్చుకోవట్లేదు. తన ప్రయత్నాలు కొనసాగిస్తూనే ఉంది.

# రాష్ట్రంలో మౌలిక వసతుల కల్పనపై దృష్టి

### బీహార్ సిఎం నితీశ్‌కు థరూర్ ప్రశంసలు

**న్యూఢిల్లీ,డిసెంబర్23:** కేంద్రంలోని భాజపాపై ప్రశంసలు కురిపిస్తూ.. ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత శశిథరూర్ నిత్యం వార్తల్లో నిలుస్తుంటారు. ఓ సారి మోడీని ప్రశంసిస్తూనే మరోమారు, ఉపాధి చట్టానికి గాంధ్ర పేరు తొలగించడంపైనా విమర్శలు గుప్పించారు. తిరువనంతపురంలో బిజెపి గెలుపును స్వాగతించారు. తాజాగా బిహార్‌లోని ఎన్డీయే కూటమి పాలనను అభినందించారు. రాష్ట్రంలో మౌలిక వసతుల కల్పనపై ప్రభుత్వం ఎక్కువగా దృష్టి పెట్టిందన్నారు. ఓ కార్యక్రమంలో పాల్గొనేందుకు థరూర్ బిహార్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా ఓ వార్తా సంస్థతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఇంతకుముందు తాను విన్న దానికంటే బిహార్‌లో మౌలిక సదుపాయాలు మెరుగ్గా ఉన్నాయన్నారు. రోడ్లు బాగున్నాయన్నారు. గతంలో ఎప్పుడూ లేనివిధంగా అర్ధరాత్రి దాటిన తర్వాత కూడా ప్రజలు వీధుల్లోకి వస్తున్నారని.. శాంతి, భద్రతలు మెరుగుపడ్డాయన్నారు. విద్యుత్, నీటి సదుపాయాలు కూడా సరిగ్గా ఉన్నాయని థరూర్ అన్నారు. ఇటీవల సంవత్సరాల్లో చాలా మంచి పనులు జరిగాయన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్ గురించి ప్రశ్న అడగ్గా.. తనను ఇక్కడి రాజకీయాల్లోకి లాగొద్దని వ్యాఖ్యానించారు. ఇక్కడ జరిగిన అభివృద్ధి చూసి సంతోషంగా ఉందన్నారు. థరూర్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ నుంచి ఇప్పటివరకు ఎలాంటి స్పందన రాలేదు. ఇక, కాంగ్రెస్ సీనియర్ నేత అయిన థరూర్.. ఇటీవల ప్రధాని మోదీని, అధికార భాజపాపై ప్రశంసలు కురిపిస్తూ పలుమార్లు వ్యాఖ్యలు చేశారు. దీనిపై సొంత పార్టీ నేతల నుంచి తీవ్ర విమర్శలు వెలువడ్డాయి.



# నరేగా నడ్డి విరిగినట్టేనా..?




మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంను రద్దు చేసి, దాని స్థానంలో 'వికసిత్ భారత్-రోజ్‌గార్ ,అజీవిక మిషన్ (గ్రామీణ్)' ను తీసుకురావడంపై దేశవ్యాప్త చర్చ జరుగుతోంది. ఈ మార్పు వల్ల తెలుగు రాష్ట్రాలు ఏమి కోల్పోతాయన్న మూల ప్రశ్నను ఇంకా ఎవరూ తగినంతగా పట్టించుకున్నట్టు లేదు. అసలు విషయానికి వెళ్లే ముందు, నరేగాలోను, కొత్త చట్టంలోను ప్రాథమిక అంశాలను పరిశీలిద్దాం.నరేగా చట్టం 'పని హక్కు' అనే విప్లవాత్మక సూత్రంపై నిర్మితమైంది. దీన్ని అనుసరించి- ఏ గ్రామీణ కుటుంబమైనా పనిని డిమాండ్ చేయగలదుబీ నిర్ణీత గడువులోపు పని కల్పించాల్సిన చట్టబద్ధ బాధ్యత ప్రభుత్వంపై ఉంది. పని ఇవ్వకపోతే నిరుద్యోగ భృతి, సకాలంలో వేతన చెల్లింపులు, బాధ్యతలు ఉల్లంఘించినప్పుడు చట్టపరమైన పరిష్కారాలు... ఇవన్నీ నరేగా మూల ఆధారాలు.అయితే, 2005 నుంచి అమల్లో ఉన్న ఈ చట్టాన్ని రద్దు చేసి, కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు 'VB-G RAM G'ని తీసుకువచ్చింది. ఈ కొత్త చట్టంలోని కీలకాంశాలను పరిశీలిస్తే- 1) కేంద్రం ఉపాధిని 100 రోజుల నుంచి 125 రోజులకు పెంచుతామని చెబుతోంది. చట్టంలో 'హామీ' అనే పదం 92సార్లు ఉన్నా, నరేగా మాదిరి చట్టపరమైన హక్కుగా ఉపాధి లభించే హామీ మాత్రం లేదు. ఉపాధి ప్రాప్తి కార్మికుల డిమాండ్‌పై కాకుండా పరిపాలనా నిర్ణయాలపై ఆధారపడుతుంది. హామీ హక్కుగా లేకపోతే, పని కల్పించడమో నిలిపివేయడమో అధికార యంత్రాంగ విచక్షణపై ఆధారపడే ప్రమాదం పెరుగుతుంది. 2) నరేగా లాగా దేశమంతటా సార్వత్రిక అమలు అనే హామీ ఈ కొత్త చట్టంలో లేదు. కార్యక్రమం ఎక్కడ అమలవుతుందో కేంద్రం నోటిఫై చేస్తుంది. అంటే తెలుగు రాష్ట్రాల్లో ఇది కొన్ని జిల్లాలు/ మండలాలు/ ప్రాంతాలకు పరిమితం అయ్యే అవకాశం ఉంది. 3) ఈ కొత్త చట్టం ప్రకారం క్షేత్రస్థాయిలో డిమాండ్ ఎంత ఉన్నా, కేటాయించిన బడ్జెట్ అయిపోతే అదనపు డిమాండ్‌కు స్పందించాల్సిన బాధ్యత కేంద్రానికి ఉండదు. 4) సాంకేతికత పరిపాలనకు సహాయక సాధనంగా కాకుండా, పని-వేతనాలకు ముందస్తు షరతుగా చట్టంలోనే నిక్షిప్తమవుతుంది. 5) 'వ్యవసాయ పీక్ సీజన్' పేరుతో ఉపాధిని నిలిపివేయడం/తాత్కాలిక విరామం అనే భావనను చట్టం తెస్తోంది (అమలులో ఇది 60 రోజుల విరామంగా మారే అవకాశం ఉందన్న ఆందోళన ఉంది). 6) నిధుల భాగస్వామ్యంలో రాష్ట్రాలపై భారం పెరుగుతుంది. నరేగాలోని 90:10 నిష్పత్తి నుంచి 60:40కి మారడం రాష్ట్ర ప్రభుత్వాలపై ఆర్థిక భారాన్ని గణనీయంగా పెంచుతుంది.ఈ మార్పులన్నీ కలిపి చూస్తే, పనిని హక్కుగా డిమాండ్ చేసే ఉపాధి హామీ వ్యవస్థ ఇక మీదట ఒక పాలనాపరమైన కేటాయింపుల వ్యవస్థగా మారుతుంది. వ్యవసాయంపై ఎక్కువగా ఆధారపడే ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలపై దీని ప్రభావం మరింత తీవ్రంగా పడనున్నది.రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ సుమారు ప్రతి పదిమందిలో ఆరుగురు వ్యవసాయం, దాని అనుబంధ కార్యకలాపాలపై జీవనోపాధి కోసం ఆధారపడుతున్నారు. అందువల్ల గ్రామీణ ఉపాధి హామీ ఈ రాష్ట్రాల్లో ఆర్థికంగా చాలా ముఖ్యమైన వ్యవస్థ. వ్యవసాయ ఆఫ్-సీజన్‌లో వ్యవసాయ కార్మికులే ఉపాధి హామీ కార్మికులుగా మారడం ఇక్కడ సాధారణం.వాతావరణ వైవిధ్యం, యాంత్రీకరణ, అసమాన నీటిపారుదల వంటి కారణాలతో వ్యవసాయ ఉపాధి మరింత అనిశ్చితంగా మారుతోంది. మరోవైపు వ్యవసాయేతర ఉపాధి ఇంకా బలంగా నిలబడలేదు. ఈ పరిస్థితుల్లో నరేగా కేవలం సంక్షేమ పథకం కాదుబీ ఇది గ్రామీణ ఆర్థిక వ్యవస్థను స్థిరంగా నిలిపే మూలస్తంభం. 2024-25 లెక్కల ప్రకారం, నరేగా కింద ఒక్క ఆంధ్రప్రదేశ్‌లోనే సుమారు 1.1 కోట్ల మంది కార్మికులు నమోదు కాగా, తెలంగాణలో కోటి మందికి పైగా నమోదయ్యారు. ఈ రెండు రాష్ట్రాల్లో మొత్తం పని- దినాల్లో 60శాతం కంటే ఎక్కువ మహిళలవే. ఇంటి బాధ్యతలు చూసుకుంటూనే స్థానికంగా ఆదాయం పొందేందుకు మహిళలకు నరేగా కీలక అవకాశం ఇచ్చింది. అలాగే తెలుగు రాష్ట్రాలలో షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల జనాభా వాటాతో పోలిస్తే ఉపాధి హామీలో అధిక ప్రాతినిధ్యం కలిగి ఉంది. 2024-25లో రెండు తెలుగు రాష్ట్రాల్లో సుమారు 1.23 లక్షల మంది వికలాంగులు నరేగా ద్వారా ఉపాధి పొందారు. గత ఐదేళ్లలో తెలుగు రాష్ట్రాల్లో వేతనాల రూపంలో సుమారు రూ.41,000 కోట్లు కార్మికులకు చేరాయి. మెటీరియల్ పనులు సుమారు రూ.25,000 కోట్లు విలువైనవిగా కొనసాగాయి. రోడ్లు, సచివాలయ భవనాలు వంటి నిర్మాణాలకు దోహదపడ్డాయి.ఇప్పుడు ప్రభుత్వం వైపు నుంచి హామీ లేని, కేటాయింపు మీద ఆధారపడిన కొత్త చట్టం రావడం వల్ల స్పష్టమైన పరిణామాలు ఉంటాయి: 1) కార్మికుల ఆదాయ నిశ్చయత తగ్గుతుంది. మహిళలకు స్థానికంగా అనువైన ఉపాధి తగ్గుతుందిబీ ఆదివాసీలకు వేసవిలో ప్రధాన జీవనోపాధి బలహీనమవుతుందిబీ ఎస్సీ/ఎస్టీ కార్మికుల కొనుగోలు శక్తి తగ్గుతుందిబీ వృద్ధులు, వికలాంగులకు అందుబాటులో ఉన్న పని అవకాశాలు మరింత తగ్గే ప్రమాదం ఉంది. చట్టపరమైన హామీ లేకపోతే, ఉపాధి 'హక్కు' నుంచి ప్రభుత్వం యొక్క 'విచక్షణ'గా మారుతుంది. 2) గ్రామీణ ఆర్థిక వ్యవస్థ స్థిరత్వాన్ని కోల్పోతుంది. నరేగా వేతనాలు నేరుగా గ్రామీణ మార్కెట్లలోకి ప్రవహించి వినియోగాన్ని నిలబెట్టాయి. కోవిడ్ వంటి షాక్‌ల సమయంలో అవే పెద్ద మద్దతయ్యాయి. ఇదిలేకపోతే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ మరింత పెళుసుగా మారుతుంది. 3) రెండు రాష్ట్రాల్లో కలిపి దాదాపు 30,000 మంది సిబ్బంది (ఫీల్డ్ అసిస్టెంట్లు, మేట్స్, టెక్నికల్ సిబ్బంది, సిబ్బంది) నరేగాతో అనుసంధానమై ఉన్నారు. కార్మికులకు పనులు/వేతనాలు సక్రమంగా అందేందుకు వీరే సంస్థాగత వెన్నెముక. కొత్త చట్టం వీరి భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మార్చుతుంది.కొత్త చట్టం ఆంధ్రప్రదేశ్, తెలంగాణలలోని దిగజారుతున్న ఆర్థిక పరిస్థితిపై అదనపు ఒత్తిడి తెచ్చే ప్రమాదం ఉంది. రెండు రాష్ట్రాలు ఇప్పటికే రుణ ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయి. ఈ నేపథ్యంలో 60:40 వ్యయ- భాగస్వామ్య నియమం రాష్ట్రాలపై భారీ భారం పెడుతుంది.జాతీయ నరేగా బడ్జెట్‌లో దాదాపు 15 శాతం తెలుగు రాష్ట్రాల్లోనే ఖర్చవుతోంది. 2024-25లో తెలుగు రాష్ట్రాల్లో ఉపాధి హామీ కోసం సుమారు రూ.12,500 కోట్లు ఖర్చయ్యాయిబీ ఇందులో రాష్ట్రాల వాటా కేవలం రూ.1,200 కోట్లు మాత్రమే. కొత్త చట్టం ప్రకారం ఉపాధి 2024-25 స్థాయిలోనే కొనసాగితే, రాష్ట్రాల వాటా సుమారు రూ.3,750 కోట్లకు పెరుగుతుంది.

# అప్పుడు గ్రూప్‌లోనే అవుట్ ఇప్పుడు కప్పు కొట్టేందుకు వస్తున్న ఆ ఐదుగురు మొనగాళ్లు వీరే!





వరల్డ్ కప్ 2026 కోసం టీమిండియాను బీసీసీఐ తాజాగా ప్రకటించింది. ఫిబ్రవరి 7 నుంచి భారత్, శ్రీలంక వేదికలుగా జరగనున్న ఈ మెగా టోర్నీకి సూర్యకుమార్ యాదవ్ సారథ్యం వహించనున్నారు. అయితే ఈ జట్టులో ఎంపికైన ఐదుగురు ఆటగాళ్లు 2021 టీ20 వరల్డ్ కప్‌లో కూడా ఆడారు. ఆనాడు చేదు జ్ఞాపకాలను మిగిల్చిన ఆ టోర్నీ నుంచి ఈ ఐదుగురు ఇప్పుడు సీనియర్లుగా ఎలా ఎదిగారో ఈ వార్తలో చూద్దాం.సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్) : 2021 వరల్డ్ కప్ సమయంలో సూర్యకుమార్ యాదవ్ ఒక వర్ధమాన ఆటగాడు. ఆ టోర్నీలో నాలుగు మ్యాచ్‌లలో కేవలం 42 పరుగులు మాత్రమే చేయగలిగారు. కానీ, ఐదేళ్ల తర్వాత ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారిపోయింది. ప్రస్తుతం సూర్య ప్రపంచ నంబర్ వన్ టీ20 బ్యాటర్ మాత్రమే కాదు, భారత జట్టుకు కెప్టెన్ కూడా. 2026లో సొంత గడ్డపై జరుగుతున్న ఈ టోర్నీలో జట్టును విజేతగా నిలపాల్సిన గురుతర బాధ్యత ఆయనపై ఉంది.హార్దిక్ పాండ్యా : 2021 వరల్డ్ కప్ హార్దిక్ పాండ్యాకు ఒక పీడకల లాంటిది. అప్పట్లో గాయాలతో సతమతమవుతున్న ఆయన బౌలింగ్ చేయలేకపోయారు. బ్యాటింగ్‌లోనూ 5 మ్యాచ్‌లలో కేవలం 69 పరుగులు మాత్రమే చేశారు. అయితే, ఆ తర్వాత తన ఫిట్‌నెస్‌ను నిరూపించుకుని టీమిండియాకు అత్యంత కీలకమైన ఆల్‌రౌండర్‌గా ఎదిగారు. ప్రస్తుతం జట్టులో కీలక సభ్యుడిగా ఉన్న పాండ్యా, తన పవర్ హిట్టింగ్, బౌలింగ్‌తో మ్యాచ్ ఫలితాన్ని మార్చగల సత్తా ఉన్న ఆటగాడు.జస్ప్రీత్ బుమ్రా : 2021 టోర్నీలో భారత్ త్వరగానే నిష్క్రమించినప్పటికీ, బుమ్రా మాత్రం తన ప్రతాపం చూపారు. 5 మ్యాచ్‌లలో 7 వికెట్లు తీసి అత్యుత్తమ బౌలర్‌గా నిలిచారు. 2026లో కూడా భారత బౌలింగ్ విభాగానికి బుమ్రానే వెన్నెముక. యార్కర్ల కింగ్‌గా పేరొందిన ఆయన, డెత్ ఓవర్లలో ప్రత్యర్థి బ్యాటర్లను కట్టడి చేయడంలో కీలక పాత్ర పోషించనున్నారు.వరుణ్ చక్రవర్తి : 2021 వరల్డ్ కప్ తర్వాత వరుణ్ చక్రవర్తి దాదాపు టీమ్ నుంచి కనుమరుగైపోయారు. ఆ టోర్నీలో మూడు మ్యాచ్‌లు ఆడి ఒక్క వికెట్ కూడా తీయలేకపోయారు. కానీ, దేశవాళీ క్రికెట్, ఐపీఎల్‌లో అద్భుత ప్రదర్శనతో మళ్ళీ తన మిస్టరీ బౌలింగ్‌కు పదును పెట్టి జట్టులోకి రీఎంట్రీ ఇచ్చాడు. ప్రస్తుతం ప్రపంచ నంబర్ వన్ టీ20 బౌలర్‌గా ఉన్న వరుణ్, ఈసారి భారత్‌కు ట్రంప్ కార్డ్ కాబోతున్నారు.ఇషాన్ కిషన్ : 2021లో కేవలం ఒకే ఒక మ్యాచ్ ఆడి 4 పరుగులు చేసిన ఇషాన్ కిషన్, ఆ తర్వాత జట్టులో చోటు కోల్పోయారు. కానీ, దేశవాళీ క్రికెట్‌లో (ముఖ్యంగా సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో) పరుగుల సునామీ సృష్టించి మళ్ళీ సెలక్టర్ల దృష్టిలో పడ్డారు. రిషబ్ పంత్ లేని లోటును భర్తీ చేస్తూ, వికెట్ కీపర్ బ్యాటర్‌గా ఇషాన్ ఈసారి ఓపెనింగ్‌లో మెరుపులు మెరిపించేందుకు సిద్ధమయ్యారు.

# ఐపీఎల్ కోసం అదిరిపోయే ప్లాన్



ఇండియన్ ప్రీమియర్ లీగ్ సీజన్-19 ప్రారంభం కావడానికి ఇంకా మూడు నెలల సమయం ఉంది. అయితే, లక్నో సూపర్ జెయింట్స్ ఫ్రాంచైజీ మాత్రం ఇప్పటికే తమ సన్నాహాలను మొదలుపెట్టింది. ఈ సన్నాహకాల కోసం సౌతాఫ్రికా టీ20 లీగ్ (20) వేదికను ఉపయోగించుకోవాలని నిర్ణయించుకుంది. %20 లీగ్‌లో ఫ్రాంచైజీకి చెందిన దర్బన్ సూపర్ జెయింట్స్ జట్టు ఆడుతోంది.లక్నో సూపర్ జెయింట్స్ జట్టులోని భారతీయ బౌలర్లను దర్బన్ సూపర్ జెయింట్స్ జట్టు శిక్షణా కార్యక్రమాలలో ఉపయోగించుకోవాలని ప్లాన్ చేసింది. ఇందుకు సంబంధించి ఇప్పటికే బీసీసీఐ నుంచి ప్రత్యేక అనుమతి పొందినట్లు వార్తలు వచ్చాయి. బీసీసీఐ కూడా భారతీయ బౌలర్లను 20 లీగ్‌కు పంపడానికి అంగీకారం తెలిపింది. జట్టులోని ఫాస్ట్ బౌలర్లు అయిన ఆవేశ్ ఖాన్, నమన్ తివారీ, మొహ్సిన్ ఖాన్ సహా మరికొంతమంది ఆటగాళ్లను సౌతాఫ్రికాకు పంపుతుంది. ఈ ఆటగాళ్లు దర్బన్ సూపర్ జెయింట్స్ జట్టుతో కలిసి ప్రాక్టీస్ చేస్తారు. దర్బన్ సూపర్ జెయింట్స్ జట్టు నెట్స్‌లో వీరు ముఖ్య బౌలర్లుగా తీవ్రంగా శ్రమించి, రాబోయే ఐపీఎల్ సీజన్ కోసం తమను తాము సన్నద్ధం చేసుకుంటారు.ఐపీఎల్ సీజన్-19 మినీ వేలానికి ముందు లక్నో సూపర్ జెయింట్స్ 19 మంది ఆటగాళ్లను నిలుపుకుంది. వేలంలో మరో ఆరుగురు ఆటగాళ్లను కొనుగోలు చేసింది. ఈ ఏడాది జట్టులోకి వచ్చిన కొత్త ఆటగాళ్లలో శ్రీలంకకు చెందిన స్పిన్నర్ వనిందు హసరంగా, సౌతాఫ్రికా పేసర్ అన్రిక్ నోకియా, ఆస్ట్రేలియాకు చెందిన వికెట్ కీపర్ బ్యాట్స్‌మెన్ జోష్ ఇంగ్లిస్ ఉన్నారు. భారత ఆటగాళ్లలో ముకుల్ చౌధరి, అక్షత్ రఘువంశీ, నమన్ తివారీ ఉన్నారు.లక్నో సూపర్ జెయింట్స్ జట్టు : రిషబ్ పంత్ (కెప్టెన్), మిచెల్ మార్ష్, ఐడెన్ మార్క్రామ్, మయాంక్ యాదవ్, అబ్దుల్ సమద్, ఆయుష్ బదోని, నికోలస్ పూరన్, షాబాజ్ అహ్మద్, ఆవేశ్ ఖాన్, మొహ్సిన్ ఖాన్, మొహమ్మద్ షమీ, అర్జున్ టెండూల్కర్, జోష్ ఇంగ్లిస్, ముకుల్ చౌదరి, వనిందు హసరంగా, అన్రిక్ నోకియా, నమన్ తివారీ.

# నాయకా మేల్కో ఇక!



ఒకప్పుడు బరిలోకి దిగాడంటే తనకు మాత్రమే సాధ్యమయ్యే అప్పర్ కట్స్, ర్యాంప్ షాట్స్, ఆఫ్‌సైడ్ స్కూప్స్, హైరిస్క్‌తో కూడిన స్వీప్స్‌తో క్రికెట్ పుస్తకాల్లో ఇప్పటి వరకూ కనివినీ ఎరుగని షాట్లతో అబ్బురపరిచే సూర్యకుమార్ యాదవ్‌కు ఇప్పుడేమైంది? ప్రత్యర్థి జట్టులో ఎంతటి దిగ్గజ బౌలర్ బంతినందుకున్నా.. అతడు ఎంత క్లిష్టమైన డెలివరీని సంధించినా.. తనదైన బ్యాటింగ్ విన్యాసాలతో ఆకట్టుకున్న 'నయా 360'లో దూకుడు తగ్గిందా? ఒకప్పుడు మంచినీళ్లు తాగినంత ఈజీగా బ్యాటింగ్ చేసిన 'స్కై'.. ఇప్పుడు పట్టుమని పది బంతులు కూడా ఆడకుండానే వెనుదిరుగుతుండటం టీమ్‌ఇండియాను ఆందోళనకు గురిచేస్తున్నది. ప్రతిష్టాత్మక టీ20 ప్రపంచకప్ టోర్నీ ముందున్న వేళ కెప్టెన్ ఫామ్ మెన్ ఇన్ బ్లూకు గుబులు పుట్టిస్తున్నది.16 ఇన్నింగ్స్‌ల్లో 717 రన్స్. బ్యాటింగ్ సగటు 65.18తో ఐదు అర్ధ శతకాలు. ఈ ఏడాది ముగిసిన ఐపీఎల్ సీజన్‌లో సూర్య ప్రదర్శన అది. ముంబై ఇండియన్స్‌ను ప్లేఆఫ్స్‌కు చేర్చడంలో సూర్యది కీలకపాత్ర. కానీ అంతర్జాతీయ స్థాయికి వచ్చేసరికి 2025లో భారత టీ20 సారథి ప్రదర్శన దారుణంగా ఉంది. ఈ ఏడాది 21 ఇన్నింగ్స్‌ల్లో అతడు చేసిన రన్స్ 218 మాత్రమే. సగటు 13.62 కాగా ఒక్క ఫిఫ్టీ కూడా లేదు. స్ట్రైక్‌రేట్ సైతం 123.16గా నమోదైంది. మరో రెండు నెలల్లో స్వదేశంలో సొంతగడ్డపై టీ20 ప్రపంచకప్ జరుగనున్న నేపథ్యంలో నాయకుడి ఫామ్ అభిమానులను ఆందోళనకు గురిచేసేదే!అప్పుడు అగ్రస్థానం.. ఇప్పుడు దారుణం2021లో జట్టులోకి అరంగేట్రం చేసిన స్కై.. రెండేండ్ల పాటు సూపర్ డూపర్ ఫామ్‌తో ఆనతికాలంలోనే స్టార్‌గా ఎదిగాడు. ఎంట్రీ నుంచి 2023 దాకా 57 ఇన్నింగ్స్‌ల్లోనే 45.55 సగటుతో ఏకంగా 2,141 రన్స్ చేసి తన కెరీర్‌లోనే పీక్స్ చూశాడు. ఆ రెండేండ్ల కాలంలోనే అతడు 4 శతకాలు బాది ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్‌లో సుమారు ఏడాదిపాటు నంబర్‌వన్‌గా కొనసాగాడు. కానీ 2024 నుంచి ఈ ముంబై బ్యాటర్ ఫామ్ క్రమంగా తగ్గుతూ (అంతర్జాతీయ స్థాయిలో) వస్తున్నది. 2024లో 17 ఇన్నింగ్స్ ఆడిన సూర్య.. 26.81 యావరేజీతో 429 రన్స్ చేశాడు. ఇక ఆ ఏడాది రోహిత్‌శర్మ టీ20ల నుంచి తప్పుకున్నాక సారథ్య పగ్గాలు అందుకున్న తర్వాత సూర్య ప్రదర్శన నానాటికీ తీసికట్టుగా మారుతున్నది. దక్షిణాఫ్రికాతో జరిగిన టీ20 సిరీస్‌లో సూర్య ఘోరంగా విఫలమయ్యాడు.ప్రయోగాలా.. నాయకత్వ భారమా?సారథిగా విజయవంతమవుతున్నప్పటికీ బ్యాటర్‌గా మాత్రం సూర్య దారుణంగా విఫలమవుతున్నాడు. నిరుటి కంటే అధ్వాన్నంగా ఈ ఏడాది సూర్య 21 టీ20 ఇన్నింగ్స్‌ల్లో చేసినవి 218 పరుగులే. అర్ధ శతకం చేసి 22 ఇన్నింగ్స్‌లు దాటింది. చివరిసారిగా అతడు 2024 నవంబర్‌లో బంగ్లాదేశ్‌తో మ్యాచ్‌లో 75 రన్స్ చేయడమే గడిచిన రెండున్నరేండ్లలో అత్యధిక (వ్యక్తిగత) స్కోరు. ఈ ఏడాది ఐపీఎల్‌లో దుమ్మురేపిన సూర్య.. భారత్ తరఫున మాత్రం తేలిపోతున్నాడు. జట్టులో ప్యూర్ బ్యాటర్‌గా 43.40గా ఉన్న అతడి సగటు.. కెప్టెన్‌గా మాత్రం 25.03గా ఉంది. జట్టును సక్సెస్‌ఫుల్‌గా (అతడి నాయకత్వంలో భారత జట్టు 39 మ్యాచుల్లో ఏకంగా 28 గెలిచి ఆరింట్లో మాత్రమే ఓడింది) నడిపిస్తున్నా బ్యాటర్‌గా మాత్రం అతడి ప్రదర్శన దారుణంగా ఉంది. ఈ గణాంకాలతో అతడు జట్టులో కేవలం బ్యాటర్‌గా కొనసాగుంటే ఇన్నాళ్లు టీమ్‌లో చోటు దక్కేది అనుమానమే! కెప్టెన్సీ భారం సూర్య బ్యాటింగ్‌పై పడుతుందన్నది కాదనలేని నిజం. ఇక మరోవైపు 2026 టీ20వరల్డ్ కప్ సన్నాహకాల్లో భాగంగా భారత జట్టు ఏడాది కాలంగా నిరాటంకంగా ప్రయోగాలు చేస్తూనే ఉంది. సాధారణంగా మూడో స్థానంలో వచ్చే సూర్య.. ఈ ప్రయోగాల కారణంగా ఏ మ్యాచ్‌లో ఏ స్థానంలో వస్తున్నాడనే దానిపైనా స్పష్టత లేదు. ఇది అతడి ప్రదర్శనపైనా తీవ్రంగా ప్రభావం చూపుతున్నది. టీ20 ప్రపంచకప్‌నకు ముందు భారత జట్టు ఆడేది ఇంకా 5 మ్యాచ్‌లే. ఈ నేపథ్యంలో ఇకనైనా సూర్య మేల్కోకుంటే అది మొదటికే మోసం వచ్చే ప్రమాదం లేకపోలేదు.స్వదేశం వేదికగా టీ20 ప్రపంచకప్ సమయం ఆసన్నమైన వేళ కెప్టెన్ సూర్యకుమార్ ఫామ్‌పై ఆందోళన నెలకొన్నది. మెగాటోర్నీ నాటికి న్యూజిలాండ్‌తో ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్ మాత్రమే మిగిలి ఉన్న నేపథ్యంలో సూర్య తిరిగి ఫామ్‌లోకి వచ్చేందుకు ప్రయత్నించే అవకాశముంది. ప్రపంచకప్ టోర్నీకి జట్టును ప్రకటించిన తర్వాత మీడియాతో సూర్య మాట్లాడుతూ 'నెట్స్‌లో అద్భుతంగా బ్యాటింగ్ చేస్తున్నాను. కానీ మ్యాచ్‌లోకి వచ్చేసరికి పరిస్థితి పూర్తిగా తలక్రిందులు అవుతున్నది. ఇది ఒక చిన్న అవరోధం మాత్రమే

# కొత్త ఐటీ చట్టం.. అధికారుల చేతికి బ్యాంక్ అకౌంట్, సోషల్ మీడియా అకౌంట్ల యాక్సెస్! వచ్చే ఏడాది ఏప్రిల్ నుంచి




భారతదేశ ఆదాయపు పన్ను శాఖ కొత్త డిజిటల్ దశలోకి ప్రవేశించనుంది. ఏప్రిల్ 1, 2026 నుండి ప్రతిపాదిత ఆదాయపు పన్ను బిల్లు, 2025 ప్రకారం పన్ను అధికారులు మీ బ్యాంక్ ఖాతాలు, ఇమెయిల్‌లు, సోషల్ మీడియా ప్రొఫైల్‌లు, క్లౌడ్ స్టోరేజ్, ఆన్‌లైన్ ట్రేడింగ్ ప్లాట్‌ఫామ్‌లను యాక్సెస్ చేయడానికి చట్టబద్ధంగా అధికారం కలిగి ఉంటారు. వెల్లడించని ఆదాయం లేదా పన్ను ఎగవేతను అనుమానించినట్లయితే కొత్త చట్టం సాంప్రదాయ ఆదాయపు పన్ను శోధనలపై విస్తరిస్తుంది. ఇప్పటి వరకు నగదు, ఆభరణాలు లేదా పత్రాలు వంటి భౌతిక ఆస్తులను మాత్రమే తనిఖీ చేసే అధికారులు ఇక నుంచి పైన పేర్కొన్న అన్ని వివరాలు చెక్ చేసే అధికారం కలిగి ఉంటారు.కొత్త ఆదాయపు పన్ను బిల్లు 2025 డిజిటల్-ఫస్ట్ ఎకానమీ కోసం ఈ ఫ్రేమ్‌వర్క్‌ను తీసుకొచ్చారు. ఈ కొత్త చట్టం ప్రకారం.. బిల్లు "వర్చువల్ డిజిటల్ స్పేస్" అని పిలిచే వాటిని యాక్సెస్ చేయడానికి పన్ను అధికారులకు అనుమతి ఉంటుంది. ఇందులో ఇమెయిల్ ఖాతాలు, సోషల్ మీడియా ప్రొఫైల్స్, క్లౌడ్ స్టోరేజ్, ఆన్‌లైన్ బ్యాంకింగ్, డిజిటల్ వాలెట్లు, ట్రేడింగ్, పెట్టుబడి ప్లాట్‌ఫారమ్‌లు, ఆర్థిక లేదా లావాదేవీల డేటాను నిల్వ చేయగల ఇతర ఆన్‌లైన్ రిపోజిటరీలు ఉన్నాయి.డిజిటల్ సెర్చ్ వెనుక ఉన్న ఉద్దేశం ఏంటంటే.. ప్రభుత్వం ప్రకారం డబ్బు ఎక్కువగా ఆన్‌లైన్‌లోకి తరలిస్తున్నారు. ఇప్పుడు చాలా లావాదేవీలు డిజిటల్ ప్లాట్‌ఫామ్‌ల ద్వారా జరుగుతున్నాయి. ఫలితంగా పన్ను అమలు కూడా ఆ దిశగా మారుతోంది. క్రిప్టో ఆస్తులు, విదేశీ వ్యాపార ఖాతాల నుండి డిజిటల్ వాలెట్లు, ఆన్‌లైన్ వ్యాపారాల వరకు, నేడు ఆర్థిక కార్యకలాపాలు స్పష్టమైన డిజిటల్ పాదముద్రను వదిలివేస్తున్నాయి. ఎన్‌క్రిప్టెడ్ కమ్యూనికేషన్, ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లపై ఆధారపడే అధునాతన పన్ను ఎగవేత పద్ధతులను ట్రాక్ చేయడానికి సాంప్రదాయ శోధన శక్తులు ఇకపై సరిపోవని అధికారులు వాదిస్తున్నారు. డిజిటల్ రంగంలోకి సోదా, స్వాధీన అధికారాలను విస్తరించడం ద్వారా, ప్రభుత్వం వెల్లడించని ఆదాయం, ఆస్తులను దాచి ఉంచడానికి అనుమతించే అంతరాలను పూడ్చాలని లక్ష్యంగా పెట్టుకుంది.

# రూ. 1లక్ష పెట్టుబడి రూ.1.23 కోట్లుగా మారింది



చిన్న పెట్టుబడిదారుడికి కూడా గణనీయమైన లాభాలను సాధించడానికి ఓపిక కీలకం అని స్టాక్ మార్కెట్లో తరచుగా చెబుతారు. తరచుగా మార్కెట్లో కంపెనీలు ఉద్భవిస్తాయి. వాటి పేర్లు విస్తృతంగా తెలియకపోవచ్చు. కానీ వాటి పనితీరు అతిపెద్ద దిగ్గజాలను కూడా అధిగమిస్తుంది. ఇజ్మో లిమిటెడ్ దాని దీర్ఘకాలిక ప్రయాణంలో దీనిని నిరూపించిన అటువంటి పేరు. ఒకప్పుడు కేవలం పెన్నీ స్టాక్‌గా పరిగణించిన ఈ కంపెనీ నేడు దాని పెట్టుబడిదారులకు ఒక వరంలా నిరూపించుకుంది. గత 12 సంవత్సరాలుగా ఈ స్టాక్ సాధించిన వేగం మార్కెట్ విశ్లేషకులను కూడా ఆశ్చర్యపరిచింది. ఇప్పుడు సెమీకండక్టర్ రంగంలో కంపెనీ కొత్త అడుగులు:గత రాబడులు మాత్రమే కాదు, కంపెనీ భవిష్యత్తు కూడా చర్చనీయాంశం. కంపెనీ ఎక్స్ఛేంజ్ ఫైలింగ్ ద్వారా ఒక ముఖ్యమైన సమాచారాన్ని పంచుకుంది. ఇది పెట్టుబడిదారుల ఉత్సాహాన్ని మరింత పెంచింది. ఇజ్మో లిమిటెడ్ ఇప్పుడు దాని సాంప్రదాయ సరిహద్దులను దాటి హైటెక్ రంగంలోకి ప్రవేశిస్తోంది. సెమీకండక్టర్ ప్యాకేజింగ్, ఆప్టో-ఎలక్ట్రానిక్ సొల్యూషన్స్ రంగాలలోకి ప్రవేశించాలని కంపెనీ యోచిస్తోంది.ఈ చెట్ల పెంపకంతో కోట్లల్లో లాభం..సాగు విధానం గురించి మీకు తెలుసా?రాబోయే యుగం టెక్నాలజీ, చిప్ తయారీకి సంబంధించినదని మార్కెట్ నిపుణులు విశ్వసిస్తున్నారు. కంపెనీ ఈ వ్యూహాత్మక మార్పు దాని వృద్ధికి కొత్త దిశను ఇవ్వగలదు. కంపెనీ అంచనాల ప్రకారం, ఆప్టికల్ ట్రాన్స్‌సీవర్ మార్కెట్ 2030 నాటికి 13.5 బిలియన్ల నుండి 28 బిలియన్లకు పెరగవచ్చు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీ విస్తరణ ఈ డిమాండ్‌ను మరింత వేగవంతం చేస్తుందని భావిస్తున్నారు. ఇది కంపెనీకి సుమారు 14% (కాంపౌండ్ వార్షిక వృద్ధి రేటు) వద్ద ప్రయోజనం చేకూరుస్తుంది.సిలికాన్ ఫోటోనిక్స్ కోసం సెమీకండక్టర్ ప్యాకేజింగ్ మార్కెట్ ప్రస్తుతం2 బిలియన్లుగా ఉందని, ఇది 10 బిలియన్లకు పైగా పెరుగుతుందని కంపెనీ తన ప్రెజెంటేషన్‌లో పేర్కొంది. ఈ ప్రత్యేక విభాగంలో కంపెనీ 25% నుండి 27% సమ్మేళనం వార్షిక వృద్ధిని అంచనా వేస్తుంది. సగటు పెట్టుబడిదారుడికి, దీని అర్థం కంపెనీ రాబోయే 5 నుండి 10 సంవత్సరాలలో డిమాండ్ తగ్గే అవకాశం లేని రంగంలో పెట్టుబడి పెడుతోంది. ఈ కొత్త వ్యాపార నమూనా ఇజ్మోకు గేమ్ ఛేంజర్‌గా నిరూపించబవచ్చురూ.1 లక్ష పెట్టుబడిపై భారీ రాబడి:పెట్టుబడి ప్రపంచంలో సమయం, నమ్మకం చాలా ముఖ్యమైనవి. మనం ఇజ్మో లిమిటెడ్ డేటాను పరిశీలిస్తే, ఆగస్టు 2013 నుండి చిత్రం పూర్తిగా మారిపోయింది. ఈ కాలంలో కంపెనీ షేర్లు దాని పెట్టుబడిదారులకు 12,200 శాతానికి పైగా అద్భుతమైన రాబడిని అందించాయి. ఒక సాధారణ పెట్టుబడిదారుడి దృక్కోణం నుండి దీనిని అర్థం చేసుకుంటే 2013లో ఒక వ్యక్తి ఈ కంపెనీలో కేవలం రూ. లక్ష పెట్టుబడి పెట్టి దానిపై నమ్మకం ఉంచి ఓపికగా ఉంటే నేడు ఆ పెట్టుబడి విలువ దాదాపు రూ. 1.23 కోట్లకు పెరిగి ఉండేది.స్టాక్స్‌లో రిస్క్ లేదా అవకాశం?దీర్ఘకాలికంగా అద్భుతమైన రాబడిని అందించినప్పటికీ, ఇజ్మో లిమిటెడ్ ఇటీవలి స్టాక్ మార్కెట్ సంక్షోభానికి అతీతంగా లేదు. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ డేటా ప్రకారం శుక్రవారం నాడు స్టాక్ 0.86% తగ్గి రూ.793.50 వద్ద ముగిసింది. గత ఐదు సంవత్సరాలలో ఈ స్టాక్ 1,520% రాబడిని, గత ఒక సంవత్సరంలో 938% లాభాన్ని పొందినప్పటికీ, స్వల్పకాలంలో ఇది ఒత్తిడిని చూసింది. గత నెలలో స్టాక్ ధర సుమారు 19.15% తగ్గింది. దీని 52 వారాల గరిష్ట స్థాయి రూ.1,374.70 కాగా, దాని అత్యల్ప స్థాయి రూ.229.70. ప్రస్తుతం కంపెనీ మార్కెట్ క్యాప్ దాదాపు రూ.1,186.57 కోట్లు. రాబోయే నెలల్లో ఈ స్టాక్ పెరుగుదలను చూడవచ్చని నిపుణులు అంటున్నారు.

# డిసెంబర్ 31 వచ్చేస్తోంది! ఇంకా ఈ పని చేయకుంటే వెంటనే చేయండి! లేదంటే ఇబ్బంది తప్పదు.




మీరు ఇంకా మీ పాన్ కార్డును ఆధార్‌తో లింక్ చేయకపోతే వెంటనే పూర్తి చేయండి. డిసెంబర్ 31 గడువు అని ప్రభుత్వం స్పష్టం చేసింది. 2026 జనవరి 1 నుండి పాన్ ఇన్‌యాక్టివ్‌గా మారిపోతుంది. గడువు సమీపిస్తున్న కొద్దీ, పన్ను చెల్లింపుదారులలో ఆందోళన పెరుగుతోంది. ఆధార్ ఎన్‌రోల్‌మెంట్ ఐడి ఆధారంగా గతంలో పాన్‌లు జారీ చేయబడిన వారు ఇప్పుడు తమ ఆధార్ నంబర్‌ను ఆదాయపు పన్ను శాఖకు అందించాలని స్పష్టం చేస్తూ ఆర్థిక మంత్రిత్వ శాఖ అధికారిక నోటిఫికేషన్ జారీ చేసింది. పన్ను వ్యవస్థను పారదర్శకంగా మార్చడం, నకిలీ లేదా నకిలీ పాన్‌ల వాడకాన్ని నిరోధించడం ప్రభుత్వ లక్ష్యం.మీ పాన్ ఆధార్‌తో లింక్ చేయకుంటే, పాన్ కార్డ్ ఇన్‌యాక్టివ్‌గా మారితే, మీరు అనేక ముఖ్యమైన పనులను చేయలేరు. ఆదాయపు పన్ను రిటర్న్‌లను దాఖలు చేయడం కష్టమవుతుంది, అనేక బ్యాంకు లావాదేవీలు నిలిచిపోవచ్చు, పెట్టుబడి లేదా ఆస్తి సంబంధిత లావాదేవీలు కూడా అంతరాయం కలిగించవచ్చు. మొత్తంమీద రోజువారీ ఆర్థిక పనులు ప్రభావితం కావచ్చు.మీ పాన్ నిష్క్రియంగా మారితే, భయపడాల్సిన అవసరం లేదు, కానీ అది కచ్చితంగా మీ వాలెట్‌పై ప్రభావం చూపుతుంది. మీ పాన్‌ను తిరిగి యాక్టివేట్ చేయడానికి దానిని ఆధార్‌తో లింక్ చేయాలి, దానితో పాటు రూ.1,000 జరిమానా కూడా విధించాలి. కాబట్టి దాన్ని ముందుగానే లింక్ చేయడం, శుభవార్త ఏమిటంటే మీ పాన్, ఆధార్‌ను లింక్ చేయడం చాలా సులభమైన ప్రక్రియ. మీరు ఎక్కడికీ ప్రయాణించాల్సిన అవసరం లేదు. ఆదాయపు పన్ను శాఖ ఇ-ఫైలింగ్ పోర్టల్‌ను సందర్శించడం ద్వారా దీన్ని కొన్ని నిమిషాల్లో చేయవచ్చు.

బుధవారం,
డిసెంబర్ 24, 2025
TGTEL/25/A3750 ... నిజమే ...
నిజాయితీ
https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక



# నాగ చైతన్యను కలిసిన సమంత




అక్కినేని అందగాడు నాగ చైతన్య ప్రస్తుతం వరుస సినిమాలతో దూసుకుపోతున్నాడు. రెగ్యులర్ కమర్షియల్ మూవీస్ కాకుండా విభిన్నమైన కథలను ఎంచుకుంటూ సినిమాలు చేస్తూ దూసుకుపోతున్నాడు ఈ యంగ్ హీరో. కెరీర్ బిగినింగ్ నుంచి నాగ చైతన్య కథల ఎంపిక చాలా డిఫరెంట్‌గా ఉంటుంది. సినిమా సినిమాకు వేరియేషన్స్ చూపిస్తూ దూసుకుపోతున్నాడు. ఇటీవలే తండేల్ సినిమాతో మంచి విజయాన్ని అందుకున్న నాగ చైతన్య. ప్రస్తుతం వృషకర్మ అనే సినిమా చేస్తున్నాడు. ఈ సినిమాకు కార్తీక్ దండు దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతుంది. నాగ చైతన్య సినిమాల విషయాలతో పాటు వ్యక్తిగత విషయాలు కూడా నిత్యం వార్తల్లో చక్కర్లు కొడుతూ ఉంటాయి.అందులో స్టార్ హీరోయిన్స్ కు ఏమాత్రం తీసిపోదు.. దోచెయ్ సినిమాలో చైతూ చెల్లెలు గుర్తుందా.?నాగ చైతన్య ఇటీవలే శోభితను వివాహం చేసుకున్న విషయం తెలిసిందే. పెళ్లి తర్వాత ఈ జంట చాలా సంతోషంగా గడుపుతున్నారు. ఫ్యామిలీకి టైం ఇస్తూనే.. సినిమాలు కూడా చేస్తూ బిజీగా గడుపుతున్నారు. కాగా తాజాగా నాగ చైతన్య సమంతను కలిశారు. అవును మీరు విన్నది నిజమే.. నాగ చైతన్య తాజాగా సమంతను కలిశారు. అయితే ఆమె మీరు అనుకునే సమంత కాదు. హీరోయిన్ సమంత, నాగ చైతన్య విడిపోయిన విషయం తెలిసిందే. ఇటు చై, అటు సామ్ విడిపోయిన తర్వాత మరొకరిని వివాహం చేసుకున్నారు.మేము పనికిరామా.. డ్రైవర్, పనిమనిషిల పాత్రలే ఇస్తారా.. సీరియల్ నటుడి ఆవేదన తాజాగా నాగ చైతన్య కలిసిన సమంత ఎవరో కాదు.. శోభిత చెల్లి పేరు కూడా సమంతనే.. ఇటీవలే శోభితతో పాటు ఆమె చెల్లి సమంతను కలిశారు నాగ చైతన్య. ఇందుకు సంబంధించిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. శోభిత చెల్లి సినిమా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టలేదు.. ఆమె డాక్టర్. సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది సమంత. ఆమె ఫోటోలు సోషల్ మీడియాలో తెగ చక్కర్లు కొడుతుంటాయి.

# గూస్‌బంప్స్ తెప్పిస్తున్న రౌడీ జనార్దన గ్లింప్స్



విజయ్ దేవరకొండ – రవికిరణ్ కోలా కాంబోలో తెరకెక్కుతున్న 'రౌడీ జనార్దన' సినిమా టైటిల్ గ్లింప్స్ రిలీజ్ అయ్యింది. హైదరాబాద్‌లో సోమవారం ఈవెంట్ నిర్వహించిన మేకర్స్ ఈ వీడియోను విడుదల చేశారు. ఈ ఈవెంట్‌లో డైరెక్టర్ రవి కిరణ్, ప్రొడ్యూసర్ దిల్‌రాజు హాజరయ్యారు.'బండెడు అన్నం తిని కుండెడు రక్తం తాగే రాక్షసుడి కథ ఎప్పుడైనా విన్నావా' అనే డైలాగ్‌తో గ్లింప్స్ మొదలైంది. గ్లింప్స్ చూస్తుంటే విజయ్ ఇప్పటివరకు టచ్ చేయని జానర్లో ఇది తెరకెక్కుతుందని అర్థమవుతోంది. ఇందులో విజయ్ క్యారెక్టర్ ఫుల్ వైలెంట్‌గా ఉండనున్నట్లు ఈ గ్లింప్స్‌తో క్లారిటీ వచ్చేసింది.'కొమ్ములు తిరిగిన రాక్షసులు, రక్తాన్ని మరిగిన రౌడీలు' అనే డైలాగులు గూస్‌బంప్స్ తెప్పిస్తున్నాయి. రాయలసీమలోని కలింగపట్నం అనే విలేజ్ బ్యాక్‌డ్రాప్‌లో సినిమా సాగనుంది.'కలింగపట్నంలో ప్రతీ ఒక్కడు నేను రౌడీ అని చెప్పుకొని తిరుగుతాడు, కానీ ఇంటిపేరునే రౌడీగా మార్చుకున్నోడు ఒక్కడే ఉన్నాడు. జనార్దన, రౌడీ జనార్దన' అనే పవర్‌ఫుల్ డైలాగ్‌తో విజయ్ పూనకాలు తెప్పిస్తున్నారు. ఇన్ని రోజులు విజయ్‌ను లవర్‌బాయ్‌గా చూసిన ఫ్యాన్స్ ఈ సినిమాతో ఆయనలోని మాస్ విశ్వరూపం చూడనున్నారు. క్రిస్టో జేవియర్ అందించిన బ్యాక్?గ్రౌండ్ స్కోర్ అదిరిపోయింది.ఈ ఈవెంట్‌లో నిర్మాత దిల్?రాజు తన వ్యాఖ్యలతో సినిమాపై అంచనాలు పెంచేశారు. ఇందులో విజయ్ ఫుల్ యాక్షన్ రోల్?లో కనిపించనున్నారని దిల్? రాజు అన్నారు. ఆ అంచనాలకు తగ్గట్లే టైటిల్ గ్లింప్స్ ఉన్నాయి. ఈ సినిమా కోసం విజయ్ ట్రాన్స్?ఫార్మేషన్ ఆకట్టుకుంటుంది. రాయలసీమ స్లాంగ్?లో డైలాగులు అదిరిపోయాయి. ఈ సినిమాలో తమ హీరో పక్కా హిట్ అందుకుంటారని విజయ్ అభిమానులు కామెంట్లు చేస్తున్నారు.డైరెక్టర్? రవి కిరణ్? ఈ సినిమాను పాన్‌ఇండియా లెవెల్‌లో తెరకెక్కిస్తున్నారు. ఆయన ఇదివరకు 'రాజావారు రాణివారు', 'అశోక వనంలో అర్జున కల్యాణం' సినిమాలకు దర్శకత్వం వహించారు. ఈ రెండు సినిమాలు మంచి విజయం సాధించాయి. అయితే ఈసారి తన గత సినిమాల కంటే భిన్నమైన జానర్లో 'రౌడీ జనార్ధన్?' ను తెరకెక్కిస్తున్నారు. ఇందులో ఫుల్ వైలెన్స్, యాక్షన్ సీన్స్ ఉండనున్నాయి.ఈ సినిమాలో కీర్తి సురేశ్ హీరోయిన్?గా నటిస్తున్నారు. మిగతా నటీనటుల వివరాలు తెలియాల్సి ఉంది. మ్యూజిక్ డైరెక్టర్ క్రిస్టో జేవియర్ సంగీతం అందిస్తున్నారు. ఇది తెలుగులో ఆయనకు తొలి సినిమా. విలన్ పాత్ర కోసం బాలీవుడ్ స్టార్ నటుడిని రప్పించే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. కానీ దీనిపై క్లారిటీ రావాల్సి ఉంది. అక్టోబర్?లో పూజా కార్యక్రమాలతో లాంఛనంగా ప్రారంభమైన ఈ సినిమా ప్రస్తుతం షూటింగ్ జరుపుకుంటుంది. వచ్చే ఏడాది సమ్మర్?లో రిలీజ్ చేయాలని మేకర్స్ టార్గెట్ పెట్టుకున్నారు. శ్రీ వేంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఎస్?వీసీ బ్యానర్?పై 59వ సినిమాగా ఇది రూపొందుతుంది.కాగా, విజయ్?కు ఈ సినిమా ఫలితం కీలకం కానుంది. గత కొంతకాలంగా ఆయనకు సరైన హిట్ పడలేదు. చివరి సినిమా కింగ్డమ్ పాజిటివ్ టాక్ తెచ్చుకున్నప్పటికీ థియేటర్ రన్‌లో సత్తా చాటలేకపోయింది. అయితే ఈ సినిమాపై విజయ్ ఫుల్ కాన్ఫిడెంట్?గా ఉన్నారు. ఇక ఈ సినిమాతోపాటు రౌడీ బాయ్ రాహుల్ సంకృత్యన్ దర్శకత్వంలో కూడా ఓ సినిమా చేస్తున్నారు. ఈ సినిమా పోస్టర్ కూడా ఇప్పటికే రిలీజైంది.

# వరుస హిట్లతో జోష్ మీదున్న హీరోయిన్

భారతీయ చిత్ర పరిశ్రమలో తాజా సంచలనం ఈ బ్యూటీ. ఆమె తన నటనతోనే కాకుండా తన స్టైలిష్ లుక్ తో కూడా బలమైన ముద్ర వేస్తోంది. సోషల్ మీడియాలో ఎప్పుడూ యాక్టివ్ గా ఉండే ఈ నటి, తన కొత్త ఫోటోషూట్ తో కూడా సంచలనం సృష్టిస్తోంది. ఇంతకీ ఈ అమ్మడు ఎవరో గుర్తుపట్టారా.. ? ఇప్పుడిప్పుడే విపరీతమైన క్రేజ్ సొంతం చేసుకుంటుంది.రుక్మిణి వసంత్ ఫోటోలు అప్‌లోడ్ చేసిన నిమిషాల్లోనే వైరల్ అయ్యాయి. ఈ అందాన్ని చూసిన అభిమానులు రెప్పవేయడం మర్చిపోయారు. ప్రతి ఫోటోలోనూ రుక్మిణి గ్లామరస్ లుక్ స్పష్టంగా కనిపిస్తుంది. ఈ ఫోటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరలవుతున్నాయి. కొత్త లుక్ లుక్ లో ఈ బ్యూటీ ఎలా రుక్మిణి వసంత్ ఫోటోలు అప్‌లోడ్ చేసిన నిమిషాల్లోనే వైరల్ అయ్యాయి. ఈ అందాన్ని చూసిన అభిమానులు రెప్పవేయడం మర్చిపోయారు. ప్రతి ఫోటోలోనూ రుక్మిణి గ్లామరస్ లుక్ స్పష్టంగా కనిపిస్తుంది. ఈ ఫోటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరలవుతున్నాయి. కొత్త లుక్ లుక్ లో ఈ బ్యూటీ ఎలా ఉంది.. ?'సప్త సాగరదాచే ఎల్లో' సినిమా నుండి మనకు గుర్తుకు వచ్చే మొదటి నటి రుక్మిణి వసంత్. ఈ సినిమాలో చాలా సింపుల్ గా కనిపించిన ఆ నటి ఇప్పుడు మోడ్రన్ డ్రెస్ లో మెరిసిపోతోంది. ఈసారి ఆమె అందమైన నలుపు, తెలుపు లాంగ్ గౌను ధరించింది. ఈ ఫోటోషూట్ కోసం ఆమె ఇచ్చిన పోజ్ చాలా క్లాసీగా ఉంది.'సప్త సాగరదాచే ఎల్లో' సినిమా నుండి మనకు గుర్తుకు వచ్చే మొదటి నటి రుక్మిణి వసంత్. ఈ సినిమాలో చాలా సింపుల్ గా కనిపించిన ఆ నటి ఇప్పుడు మోడ్రన్ డ్రెస్ లో మెరిసిపోతోంది. ఈసారి ఆమె అందమైన నలుపు, తెలుపు లాంగ్ గౌను ధరించింది. ఈ ఫోటోషూట్ కోసం ఆమె ఇచ్చిన పోజ్ చాలా క్లాసీగా ఉంది.ఈ దుస్తుల్లో రుక్మిణి చాలా రాయల్ గా కనిపిస్తోంది. సోఫాలో కూర్చుని కెమెరాకు ఇచ్చిన పోజు అభిమానులను నోట మాట రాలేదు. ఈ రోజుల్లో నటీమణులు బోల్డ్ ఫోటోషూట్లు చేయడం సర్వసాధారణం. అయితే, ఈ ఫోటోలలో రుక్మిణి సీరియస్ నెస్, గ్లామర్ రెండూ కలగలిసి ఉంది.ఈ దుస్తుల్లో రుక్మిణి చాలా రాయల్ గా కనిపిస్తోంది. సోఫాలో కూర్చుని కెమెరాకు ఇచ్చిన పోజు అభిమానులను నోట మాట రాలేదు. ఈ రోజుల్లో నటీమణులు బోల్డ్ ఫోటోషూట్లు చేయడం సర్వసాధారణం. అయితే, ఈ ఫోటోలలో రుక్మిణి సీరియస్ నెస్, గ్లామర్ రెండూ కలగలిసి




ఉంది.ఈ స్టైలిష్ లుక్ వెనుక రుక్మిణి వసంత్ కి మంచి ఫాలోయింగ్ వస్తుంది. పూజా కరణం ఫోటోషూట్ ను స్టైల్ చేసింది. నటి లెహ్ స్టూడియోస్ రూపొందించిన దుస్తులలో మెరిసింది. షాప్ లూన్ వారి ఆభరణాలు, పీచ్ ఫ్లోర్స్ , ఔర్ స్టూడియో వారి పాదరక్షలు ఆమె లుక్ కు మరింత మెరుగులు దిద్దాయి.ఈ స్టైలిష్ లుక్ వెనుక రుక్మిణి వసంత్ కి మంచి ఫాలోయింగ్ వస్తుంది. పూజా కరణం ఫోటోషూట్ ను స్టైల్ చేసింది. నటి లెహ్ స్టూడియోస్ రూపొందించిన దుస్తులలో మెరిసింది. షాప్ లూన్ వారి ఆభరణాలు, పీచ్ ఫ్లోర్స్ , ఔర్ స్టూడియో వారి పాదరక్షలు ఆమె లుక్ కు మరింత మెరుగులు దిద్దాయి. రుక్మిణికి మెహ్రా సిల్కీ అందమైన మేకప్ చేయగా, యశ్‌దీప్ ఆమె జుట్టుకు బాధ్యత వహించాడు. కీర్తి మధుసూదన్, రుతుజ స్టైలింగ్ బృందంలో పనిచేశారు. బ్లాక్ ఫ్రేమ్స్ ఈ అందాలన్నింటినీ తమ కెమెరాలో అద్భుతంగా బంధించింది. రుక్మిణి అభిమానులు ఈ కొత్త ఫోటోలను చూసి ఆశ్చర్యపోతున్నారు. అతీతమైన అప్సరస అంటున్నారు. రుక్మిణికి మెహ్రా సిల్కీ అందమైన మేకప్ చేయగా, యశ్‌దీప్ ఆమె జుట్టుకు బాధ్యత వహించాడు. కీర్తి మధుసూదన్, రుతుజ స్టైలింగ్ బృందంలో పనిచేశారు. బ్లాక్ ఫ్రేమ్స్ ఈ అందాలన్నింటినీ తమ కెమెరాలో అద్భుతంగా బంధించింది. రుక్మిణి అభిమానులు ఈ కొత్త ఫోటోలను చూసి ఆశ్చర్యపోతున్నారు. ఒకరు "ఏడు మహాసముద్రాలకు అతీతమైన అప్సరస అంటున్నారు.

# స్టార్ హీరో భార్యతో కలిసి స్టెప్పులేసిన కీర్తి సురేష్!



సాధారణంగా సినిమా షూటింగుల్లో హీరో యిన్లు డ్యాన్స్ చేయడం చూసుంటాం. కానీ, ఒక స్టార్ హీరో భార్య, అగ్ర హీరోయిన్‌తో కలిసి పోటీపడి మరీ స్టెప్పులేస్తే ఆ సందడే వేరుగా ఉంటుంది. తాజాగా నెట్టింట ఒక వీడియో హల్‌చల్ చేస్తోంది. అందులో ఒక స్టార్ హీరో భార్య, తన ఫ్రెండ్ అయిన ఫేమస్ హీరోయిన్‌తో కలిసి అదిరిపోయే లెవల్‌లో డ్యాన్స్ చేసింది. వీరిద్దరి మధ్య ఉన్న బాండింగ్, వారు వేసిన గ్రేస్ ఫుల్ స్టెప్పులు చూస్తుంటే ప్రొఫెషనల్ డ్యాన్సర్లకు ఏమాత్రం తక్కువ కాదనిపిస్తోంది. అసలు ఆ హీరోయిన్ ఎవరు? ఆమెతో కలిసి చిందేసిన ఆ స్టార్ వైఫ్ ఎవరనేది ఇప్పుడు నెటిజన్లలో ఆసక్తిని రేకెత్తిస్తోంది.ఈ స్టార్ వైఫ్, ఆ హీరోయిన్ కేవలం వృత్తిపరంగానే కాకుండా, వ్యక్తిగతంగానూ చాలా మంచి స్నేహితులు. సదరు హీరో నటించిన పలు సినిమాల్లో ఆ హీరోయిన్ నటించడం వల్ల వీరి మధ్య మంచి సాన్నిహిత్యం ఏర్పడింది. తరచుగా ఫ్యామిలీ ఫంక్షన్లలో మరియు వేడుకలలో వీరు కలిసి కనిపిస్తూనే ఉంటారు. అయితే ఈసారి ఏకంగా ఒక పాపులర్ సాంగ్‌కు డ్యాన్స్ వీడియో చేయడంతో అది కాస్తా వైరల్‌గా మారింది. కేవలం సరదా కోసం చేసిన ఈ వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో ఉంది.వీడియోలో సదరు హీరోయిన్ తన ఎనర్జీతో ఆకట్టుకోగా, స్టార్ హీరో భార్య మాత్రం తన ఎక్స్‌ప్రెషన్స్‌తో అందరినీ ఆశ్చర్యపరిచింది. సినిమాల్లో నటించకపోయినప్పటికీ, తన భర్త సినిమాల ప్రమోషన్లలో, సోషల్ మీడియాలో ఆమె ఎప్పుడూ యాక్టివ్‌గా ఉంటారు. వీరిద్దరి డ్యాన్స్ చూసిన నెటిజన్లు "అక్కా.. మీరు హీరోయిన్ అయిపోవచ్చు" అంటూ కామెంట్స్ చేస్తున్నారు. ఇంతకీ ఆ డ్యాన్స్ వీడియోలో ఉన్నది మరెవరో కాదు.. నేచురల్ స్టార్ నాని భార్య అంజన యలవర్తి, నేషనల్ అవార్డ్ విన్నర్ కీర్తి సురేష్! వీరిద్దరూ కలిసి దసరా సినిమాలోని 'చంకీల అంగీలేసి..' పాటకు ఎంతో ఉత్సాహంగా స్టెప్పులేశారు.నాని, కీర్తి సురేష్ కలిసి 'నేను లోకల్', 'దసరా' వంటి హిట్ సినిమాల్లో నటించిన విషయం తెలిసిందే. ఆ చనువుతోనే అంజన, కీర్తి సురేష్ మంచి స్నేహితులయ్యారు. ఇప్పుడు వీరిద్దరి డ్యాన్స్ వీడియో చూసి నాని అభిమానులు కూడా ఫుల్ ఖుషీ అవుతున్నారు. సినిమా తారలు, వారి కుటుంబ సభ్యుల మధ్య ఉండే ఇలాంటి సరదా క్షణాలు అభిమానులకు ఎంతో సంతోషాన్ని ఇస్తాయి. కీర్తి సురేష్ ఎనర్జీకి తోడు అంజన గ్రేస్ తోడవ్వడంతో ఈ వీడియో ప్రస్తుతానికి ఇంటర్నెట్‌ను ఊపేస్తోంది. నాని భార్యలోని ఈ కొత్త యాంగిల్ చూసి అందరూ షాక్ అవుతున్నారు!

# ఆ ఇద్దరు హీరోయిన్స్ మిస్ అయ్యారు



హీరోలకు సమానంగా హీరోయిన్స్ కూడా నటనకు ప్రాధాన్యత ఉన్న పాత్రలు ఎంచుకుంటూ సినిమాలు చేసి మెప్పిస్తున్నారు. లేడీ ఓరియెంటెడ్ సినిమాల్లోనూ తమ సత్తా చాటుతున్నారు. అలాగే కొంతమంది హీరోలకు సమానంగా రెమ్యునరేషన్ కూడా అందుకుంటూ రాణిస్తున్నారు. ఇక ఒకే సినిమాలో ఇద్దరు హీరోయిన్స్ నటించడం అనేది కూడా చాలా కామన్. కాగా ఓ సినిమాలో హీరోయిన్స్ ఇద్దరూ పోటీపడి నటించారు. సినిమా సంచలన విజయం సాధించింది. తాజాగా ఆ సినిమా గురించి ఓ దర్శకుడు మాట్లాడుతూ.. రమ్యకృష్ణ గురించి ఆసక్తికర కామెంట్స్ చేశారు.దర్శకుడు కేఎస్ రవికుమార్, సూపర్‌స్టార్ రజినీకాంత్ కాంబినేషన్‌లో వచ్చిన ముత్తు, నరసింహ (తమిళంలో పడయప్ప), లింగ వంటి చిత్రాలు తెలుగు ప్రేక్షకులకు సుపరిచితమే. వీటిలో ముత్తు, నరసింహ భారీ విజయాలుగా నిలిచాయి. అయితే, లింగ ఆశించిన స్థాయిలో విజయం సాధించలేదు. ముఖ్యంగా, నరసింహ చిత్రంలోని రమ్యకృష్ణ పోషించిన నీలాంబరి పాత్ర గురించి ఆయన పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. ఓ ఇంటర్వ్యూలో రవికుమార్ మాట్లాడుతూ ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. నరసింహ చిత్రంలో రమ్యకృష్ణ పాత్రకు సంబంధించిన ఆలోచన రజినీకాంత్ నుంచి వచ్చిందని కేఎస్ రవికుమార్ తెలిపారు. రజినీకాంత్ అప్పట్లో పొన్నియిన్ సెల్వన్ నవలను చదివి, దానిలోని ఒక పాత్ర నుండి స్ఫూర్తి పొంది ఒక లేడీ విలన్ క్యారెక్టర్ అవుట్‌లైన్‌ను సూచించారట. నీలాంబరి, వసుంధర వంటి పేర్లు పొన్నియిన్ సెల్వన్ నుండి వచ్చినవే అని రవికుమార్ వివరించారు.

# ఆకట్టుకుంటున్న శర్వా నయా మూవీ టీజర్




యంగ్ హీరో శర్వానంద్ నటిస్తున్న లేటెస్ట్ మూవీ నారి నారి నడుమ మురారి. తాజాగా ఈ సినిమా నుంచి హ్యూమరస్ ప్యాక్డ్ టీజర్ ను రిలీజ్ చేశారు. రామ్ అబ్బరాజు దర్శకత్వం వహించిన ఈ చిత్రం నవ్వులు, భావోద్వేగాలు, ఆకట్టుకునే ఫ్యామిలీ డ్రామా కలయికలో పర్ఫెక్ట్ ఫెస్టివల్ మూవీ. అడ్వెంచర్స్ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్‌తో కలిసి ఎకె ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్‌పై రామబ్రహ్మం సుంకర నిర్మించిన ఈ చిత్రంలో సంయుక్త, సాక్షి వైద్య మహిళా కథానాయికలుగా నటించారు. మేకర్స్ తాజాగా సినిమా టీజర్‌ను లాంచ్ చేశారు.అందంలో స్టార్ హీరోయిన్స్ కు ఏమాత్రం తీసిపోదు.. దోచెయ్ సినిమాలో చైతూ చెల్లెలు గుర్తుందా.కథ శర్వా పాత్ర చుట్టూ తిరుగుతుంది, అతను ప్రేమలో పడతాడు, తన గర్ల్ ఫ్రెండ్ తండ్రిని వారి వివాహానికి ఒప్పిస్తాడు. అంతా సజావుగా జరుగుతున్న సమయంలో, అతని మాజీ ప్రియురాలు అకస్మాత్తుగా ఆఫీస్ లోకి రావడంతో ఊహించని మలుపు తిరుగుతుంది. తరువాత జరిగే హ్యూమరస్ సంఘటనలు ఇద్దరు అమ్మాయిల మధ్య చిక్కుకున్న శర్వా పాత్ర.. వినోదాత్మక కథనం ఆకట్టుకున్నాయి. బ్లాక్ బస్టర్ 'సామజవరగమన'ను అందించిన తర్వాత, దర్శకుడు రామ్ అబ్బరాజు మరోసారి క్లీన్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్ ను నడుమ మురారి టీజర్ ప్రారంభం నుండి ముగింపు వరకు హ్యూమర్ తోనిండి ఉంది, ప్రేక్షకులను ఆద్యంతం అలరిస్తుంది. శర్వా పాస్ట్ %–% ప్రెజెంట్ లవ్ మధ్య ఇరుక్కున్న క్యారెక్టర్ లో అద్భుతమైన కామిక్ టైమింగ్‌తో మెప్పించారు. ఫ్లాష్‌బ్యాక్ సన్నివేశాల్లో ఎనర్జీతో నిండిన లుక్‌లో కనిపిస్తే, ప్రస్తుత కాలంలో క్లాస్, చార్మ్‌ను అద్భుతంగా కనబరిచారు. ప్రజెంట్ లవ్ గా పెద్ద ప్లస్ అయ్యారు. సత్య, సునీల్, సుదర్శన్ లాంటి సహాయ నటులు హాస్యాన్ని మరింత పెంచుతూ వినోదాన్ని అందించారు. విశాల్ చంద్ర శేఖర్ అందించిన లైవ్లీ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ కథనానికి తోడ్పడుతూ ఎంటర్‌టైన్‌మెంట్ స్థాయిని మరింత ఎత్తుకు తీసుకెళ్తుంది. ప్రొడక్షన్ విల్యూస్ కూడా

Publisher, Owner And Editor Boddupally Mallaiah 3-62, Yendabetla, Nagarkurnool, Telangan - 509209,
Printer, Gundur Shyam , Shyam Agencies Telkapally(M), Telangana 509385. Published 2-48/1 Near Hanuman Temple, Telkapally(M) Dist.Nagarkurnool, Telangana 509385.
Ph 9441946907, Email : nijamenijayithi@gmail.com Website : nijamenijayithi.com